05-12Pg1exHMNWJQE 1 VJA_05-12Pg1exHMNWJQE.qxd 05/Dec/25 12:20 AM Page 1

మెయిన్ గత వారంలోని పై విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విజయవాడ

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-12-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 304 పేజీలు: 12 వెల: 6.50



గురువారం సాయంత్రం ఢిల్లీలోని పాలెం విమానాశ్రయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఘనస్వాగతం పలికిన ప్రధాని మోడీ

# ఢిల్లీలో పుతిన్

- రష్యా అధ్యక్షునికి పాలెం విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికిన ప్రధాని మోడీ
- సాదర ఆలింగనంతో తన గౌరవాన్ని ప్రకటించిన ప్రధాని
- ప్రత్యేక వాహనంలో కలిసి ప్రయాణించిన ఇద్దరు అధినేతలు
- రాత్రి పుతిన్‌కు అపూర్వరీతిలో విందు ఇచ్చిన మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** ఏడుదశాబ్దాలుగా రెండుదేశాలమధ్య ఆర్థిక, వాణిజ్య, రక్షణ సంబంధాలు ధృఢంగా ఉన్న క్రమంలో రష్యా అధ్యక్షుడు భారత్‌లో పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. గురువారం సాయంత్రం 6.35 గంటలకు పుతిన్ ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యారు. ప్రధాని నరేంద్రమోడీ ఎదురేగి ఎయిర్‌పోర్టులో పుతిన్‌ను ఆలింగనం చేసుకుని ప్రత్యేక వాహనం వద్దకు తోడ్కొని వచ్చారు. అనంతరం ఇరువురు అగ్రనేతలు ఒకే కారులో అక్కడినుంచి బయలుదేరారు. ప్రధాని సొంతకారులోనే పుతిన్ రావడం ఆశ్చర్యంకలిగించింది. గత ఏడాది జులైలో ప్రధానిమోడీ రష్యా పర్యటన సందర్భంగా పుతిన్ చూపిన గౌరవాభిమానాలకు ధీటుగా భారత్‌లో మోడీ పుతిన్‌కు సాదర స్వాగతం పలికారు. రాత్రి ప్రధానిమోడీ రష్యా అధ్యక్షుడికి ప్రైవేటు విందును ఏర్పాటుచేసారు. శుక్రవారం రాష్ట్రపతి >>2

ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో
## నేడు పుతిన్, మోడీ చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 4:** 2 రోజుల పర్యటన కోసం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. ఢిల్లీలోని పాలం ఎయిర్‌పోర్ట్‌లో ఆయనకు ప్రధాని నరేంద్ర మోడీ ఘన స్వాగతం పలికారు. ఇద్దరు నేతలు శుక్రవారం భారత్ రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర భేటీలో పాల్గొంటారు. ఈ సమావేశానికి హైదరాబాద్ హౌస్ వేదిక కానున్నది. దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ఈ భవనంలో ప్రపంచ నేతలు, రాయబారులు సమావేశవుతుంటారు. ఈ భవనం ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన హైదరాబాద్ చివరినవాబ్ మీర్‌ఉస్మాన్ అలీఖాన్‌కు చెందింది. ఈ భవనాన్ని నిజాం రాజు ఎంతో ఇష్టంగా కట్టించుకున్నారు. చరిత్రలోకి >>2

# 6 కంపెనీలకు ఎస్ఐపిబి ఆమోదం

విశాఖ పరిధిలో రూ. 1.69 లక్షల కోట్లు, అమరావతిలో రూ. 87 వేల కోట్లు, తిరుపతి పరిధిలో రూ. 73వేల కోట్ల పెట్టుబడులకు ప్రక్రియ మొదలు

సిఎం అధ్యక్షతన జరిగిన సమావేశంలో కీలక నిర్ణయాలు


గురువారం సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఎస్ఐపిబి సమావేశం దృశ్యం

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించే దిశలో రాయితీలు ప్రోత్సాహకలు అధికంగా ఇవ్వాలని సిఎం చంద్రబాబు తెలిపారు. జాతీయ,అంతర్జాతీయంగా అత్యంత భారీగా పెట్టుబడుకు అనుకూల రాష్ట్రం ఎపి అన్నారు. పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సిఐఐ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో 50 శాతానికిపైగా ఆమోద ప్రక్రియలోకివచ్చాయని, 45 రోజుల్లోగా వీటికి శంకుస్థాపన జరిగేలా చూడాలని సిఎం చంద్రబాబు అధికారులనుఆదేశించారు. సిఎం అధ్యక్షతన గురువారం సచివాలయంలో >>2

## అమరావతికి త్వరలోనే అధికారిక గుర్తింపు

### చట్ట సవరణకు చకచకా అడుగులు

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఇక అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు అఫీషియల్ రాజధాని కానున్నది. విభజన తర్వాత ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక రాజధాని ఉండాలని అమరావతికి శంఖుస్థాపన చేశారు. ప్రపంచ స్థాయి రాజధానిగా చేయాలని.. అమరావతికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. కానీ అధికారికంగా ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి రాజధాని అని ఎపి పునర్వవస్థీకరణ చట్టంలోలేదు. ఈ నేపథ్యంలో అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ పునర్వవస్థీకరణచట్టంలో సవరణచేయడానికి ఇప్పటికే కేంద్రం న్యాయ శాఖ అమోదం >>2

అఖండ-2 వాయిదా 2లో


గురువారం నెల్లూరులో కురిసిన భారీ వర్షానికి చెరువుల్లా మారిన రోడ్లు, నీటమునిగిన వాహనాలు

## నెల్లూరు జిల్లాలో కుండపోత

### జలదిగ్బంధంలో నగరం


### దిత్వా ప్రభావంతో పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** గురువారం ఉదయం ఒక్కసారిగా వాతావరణంలో మార్పు వచ్చి ఉరుములు మెరుపులతో భారీ నుంచి అతి భారీ వర్షం పడింది. దీంతో ఎటుచూసినా నగరం మొత్తం జలమయం అయిపోయింది. ఇప్పటికే 2 రోజులు నుండి కురుస్తున్న వర్షాలకే లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అవ్వగా గురువారం ఉదయం పడిన వర్షానికి వాగులు మొత్తం పొంగిపోయాయి. ప్రాణనష్టంలేకుండా ఉండేందుకు ప్రజలకు >>2



05-12pg2exHMNWJQER 2_05-12pg2exHMNWJQER.qxd 05/Dec/25 12:24 AM Page 1





గురువారం రాత్రి ప్రధాని మోడీ తన అధికార నివాసంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయిన దృశ్యం

# నేడు పుతిన్, మోడీ చర్చలు

>> వెళ్తే.. బ్రిటీష్ పాలకులు తమ రాజధానిని కోల్‌కతా నుంచి ఢిల్లీకి తరలించారు.ఆ సమయంలో పలువురు రాజులు తమకు కొత్త రాజధానిలో భవనాలు ఉండాలని భావించారు. ఇందు కోసం అలీఖాన్ ప్రస్తుతం రాష్ట్రపతి భవన్ పక్క ఉన్న ప్రిన్సెస్ పార్క్ ప్రాంతంలో స్థలం కావాలని బ్రిటీష్ పాలకులను కోరారు. అయితే, ఈ అభ్యర్థనను అంగీకరించిన బ్రిటీష్ ప్రభుత్వం.. కింగ్స్ వే (రాజ్‌పథ్) చివరలో కింగ్ జార్జ్ వీ విగ్రహం చుట్టూ హైదరాబాద్, బరోడా, పాటియాలా, జైపూర్, బికనీర్ పాలకులకు భూమిని కేటాయించింది.

నిజాం రాజు, బరోడా రాజు తమ ప్యాలెస్‌ల నిర్మాణ బాధ్యతలను అప్పటి ప్రఖ్యాత ఆర్కిటెక్ట్‌గా పేరుపొందిన ఎడ్విన్ లుటియెన్స్‌కు అప్పగించారు. దాంతో ఆయన 8.2 ఎకరాల స్థలంలో హైదరాబాద్ హౌస్‌ను సీతాకోకచిలుక ఆకృతిలో నిర్మించారు. రెక్కలు పక్క రోడ్లతో కలిసిపోయేలా తీర్చిదిద్దారు. ఈ భవనం దేశ రాజధాని నగరంలో అత్యంత గొప్ప కట్టడాల్లో ఒకటిగా నిలిచింది. 1920లోనే సుమారు 2లక్షల పౌండ్ల వ్యయంతో నిర్మించారు. ప్రస్తుతం ఈ భవనం విలువ రూ.170 కోట్లు. ఈ భవనంలో తన వైభవానికి తగ్గకుండా నిజాం నవాబు కట్టించారు.

ఈ భవనంలో 36 గదులు, ఆరు టైల్డ్ బాత్‌రూంలు, ప్రాంగణాలు, తోరణాలు, అద్భుతమైన మెట్ల మార్గాలు, ఫౌంటెన్స్‌తో లుటియెన్స్ నిర్మించారు.ఈ భవనంలో వైస్రాయ్ హౌస్ నుంచి కేవలం మధ్యలో ఒక గోపురం డిజైన్‌ను తీసుకున్నారు. ఈ ప్యాలెస్‌లో మహిళల కోసం ప్రత్యేక గదులతో కూడిన ఒక అంతపురం సైతం ఉండేది. 1947లో భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హైదరాబాద్ సంస్థానం 1948లో భారత్‌లో విలీనమైంది. ఆ తర్వాత హైదరాబాద్ నిజాం నవాబు ఎంతో ఇష్టంగా కట్టించుకున్న ఈ భవనం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.

1974లో విదేశాంగ శాఖ స్వాధీనం చేసుకొని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దింది. అశోక్ రోడ్‌లో ఉన్న ఈ భవనం ఆ తర్వాత ప్రధానమంత్రి అతిథి గృహంగా మారగా.. ఈ భవనం అమెరికా అధ్యక్షులు బిల్ క్లింటన్, జార్జ్ డబ్ల్యూ బుష్, యూకే ప్రధాని గోర్డాన్ బ్రౌన్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వంటి ప్రపంచ నేతలకు ఆతిథ్యం ఇచ్చింది. తాజాగా ఈ హైదరాబాద్ హౌస్ మరోసారి విశేషంగా మారింది. రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య శుక్రవారం చర్చలు జరగనున్నాయి.

# ఢిల్లీలో పుతిన్

>> ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలుసుకున్న తర్వాత సదస్సు ప్రారంభం అవుతుంది. భారత్ నిర్వహించే అత్యున్నతస్థాయి సదస్సులు ద్వైపాక్షిక భేటీలకు వేదికగా ఉన్న హైదరాబాద్ హౌస్‌లోనే పుతిన్, మోడీల భేటీజరుగుతున్నది. ఉదయాన్నే రాజ్‌ఘాట్‌కు వెళ్లి మహాత్మాగాంధీకి నివాళులర్పించిన అనంతరం హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక భేటీ జరుగుతుంది. 27 గంటలపాటు కొనసాగే పుతిన్ పర్యటనకు కనీవినీ ఎరుగని రీతిలో భద్రతా ఏర్పాట్లుచేసిన సంగతి తెలిసిందే. సదస్సు నుంచే రష్యా అధ్యక్షుడు పుతిన్ తమ దేశ ఛానల్ రష్యా ప్రభుత్వ టివి ఆర్‌టీవీ భారత ప్రసారాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. సదస్సు, ఇతర ముఖ్య కార్యక్రమాల తర్వాత పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో పుతిన్ గౌరవార్థం ఏర్పాటుచేసిన విందుకు పుతిన్ హాజరవుతారు. పుతిన్ సుదీర్ఘకాలం తర్వాత రావడంతో ఆయన వెంట అతిపెద్ద బిజినెస్ టైకూన్ల గ్రూప్‌ను కూడా తీసుకొచ్చారు. రష్యాతో జరుగుతున్న వాణిజ్యంలో గత కొంతకాలంగా ఉన్న లోటు భర్తీ అయ్యేందుకు ప్రస్తుత పుతిన్ పర్యటన దోహదంచేస్తుందని ఆర్థిక నిపుణులు చెపుతున్నారు. రక్షణ, ఇంధన, వాణిజ్యరంగాల్లోనే ఉన్న కీలక సమస్యలు, సవాళ్లపై ఈ భేటీలో చర్చిస్తారు. అలాగే లెక్కకు మించిన సంఖ్యలో ఎంఒయులు కూడా జరుగుతాయని అంచనా. షిప్పింగ్ రంగంలోనే ఒప్పందాలు అత్యధికంగా ఉంటాయని తెలుస్తోంది. పుతిన్‌వెంట వచ్చిన రక్షణమంత్రి ఆంద్రీ బెలూసోవ్ భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌యుద్ధం కారణంగా రష్యాతో జరిగిన ఎస్-400 డీల్‌లో సరఫరా జాప్యం కావడంపై చర్చలు జరుపుతారు. ఐదు వందల కోట్ల డాలర్ల డీల్‌ను 2018లోనే సంతకంచేసారు. ఆపరేషన్ సింధూర్‌లో ఈ ఆయుధాలే కీలకపాత్రపోషించాయి. భారత్‌కు తమ దేశం ఎస్‌యు-57 ఐదోతరం యుద్ధవిమానాలు సరఫరాకు ఒప్పందం జరుగుతుందని క్రెమ్లిన్‌ప్రతినిధి డిమిత్రీ పెస్కోవ్ వెల్లడించారు. పాశ్చాత్యదేశాల యుద్ధవిమానాలకు ధీటుగా వీటిని రూపొందించారు. రాఫెల్, ఎఫ్-21, ఎఫ్/1-18, యూరోఫైటర్ టైఫూన్ వంటి వాటికంటే శక్తివంతంగా రూపొందించారు. అలాగే అమెరికా ఆంక్షల కారణంగా రష్యా ముడిచమురు కొనుగోళ్లు తగ్గడంపైనా భేటీలో చర్చకు వస్తుందని అంచనా. అమెరికా తన ఆంక్షలతో రష్యా ముడిచమురు కొనుగోలుచేసినందుకు 50శాతం అదనపు సుంకాలు విధించిన క్రమంలో ఇపుడు పుతిన్ పర్యటన అత్యంత విజయవంతంగా ఈచర్చల ప్రస్తావనకు వస్తుందని విదేశాంగనిపుణులు చెపుతున్నారు. ఢిల్లీపోలీసులు పుతిన్ పర్యటన సందర్భంగా ఐదువేల మందితోబందోబస్తు ఏర్పాటుచేసారు. సెంట్రల్,న్యూఢిల్లీ జిల్లాల్లో మొహరించారు. ఐదు అంచెల భద్రతా వ్యవస్థను స్వాట్ టీమ్స్, యాంటి టెర్రర్ స్క్వాడ్‌త, స్నిఫర్స్, క్విక్ రియాక్షన్ టీమ్‌లు, యాంటీడ్రోన్ మెకానిజమ్, హైడెఫినిషన్ సిసిటివి గ్రిడ్‌లు, టెక్నికల్ సర్వైలెన్స్ వ్యవస్థలతో మొత్తం పుతిన్ పర్యటనలో ఎలాంటి చిన్న సంఘటన కూడా జరగకుండా ఏర్పాట్లుచేసారు.

## ముందే పోలవరం సిద్ధం: మంత్రి నిమ్మల

**ఏలూరు/పోలవరం, డిసెంబరు 4, ప్రభాతవార్త:** ఆంధ్రుల జీవనాడి, రాష్ట్ర ప్రజలకు వరం అయిన పోలవరం ప్రాజెక్టును ముందుగా నిర్ణయించిన గడువు 2027 డిసెంబరు కన్నా ముందుగానే, అదే ఏడాది జరిగే గోదావరి పుష్కరాలు నాటికే పూర్తిచేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు పనులను, పురోగతిని ఆయన గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు పవిత్ర గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేసే విధంగా అధికారులు, ఇంజనీరింగు నిపుణులు, నిర్మాణ ఏజెన్సీలు మరింత చురుగ్గా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశానికి ముందు ప్రాజెక్టు పరిధిలోని గ్యాప్ 1 లో ప్రధాన డ్యామ్ రాక్ ఫిల్లింగ్ పనులు, గ్యాప్ 2 లో డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు, కుడి కాలువ అనుసంధానం పనుల్లో భాగంగా జంట సొరంగాల్లో జరుగుతున్న క్లిష్టమైన లైనింగ్ పనులను మంత్రి స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన సమాధానాలకు, గడువు ఆధారంగా జరుగుతున్న పనులకు పూర్తి సంతృప్తి చెందారు. వారిని మనస్ఫూర్తిగా అభినందించి 2027 డిసెంబరు కంటే ముందుగా పుష్కరాలకు పూర్తి చేస్తే ఒక చరిత్ర సృష్టించిన వాళ్ళమవుతామని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ డయాఫ్రంవాల్ నేటికి 950 మీటర్లు నిర్మాణం జరిగి 75 శాతం పూర్తి చేసినట్లు చెప్పారు. 20142019 హయాంలో తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి చేసిన 72 శాతం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం 17 నెలల కాలంలో పూర్తి చేసిన 12 శాతం పనులు కలుపుకొని నేటికి పోలవరం ప్రాజెక్ట్ పనులు 88 శాతం పూర్తి చేసినట్లు ఆయన వివరించారు.



గురువారం నెల్లూరులో కురిసిన భారీ వర్షానికి నీటమునిగిన కాలనీలు

# నెల్లూరు జిల్లాలో కుండపోత

>> ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్న అధికారులు ఇప్పటికే కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఉన్నారు. గత రెండు రోజులు నుండి ఎడతెరపి లేకుండా నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా ఆత్మకూరు బస్టాండ్, విజయమహల్ గేటు, రామలింగాపురం, మాగుంట లేఔట్ నందు నిలిచిన వర్షపు నీరును ఎప్పటికీ అప్పుడు యుద్ధప్రాతిపదికన మోటార్ల సహాయంతో వర్షపు నీటిని ఎప్పటికప్పుడు తొలగించి వాహన చోదకులకు, ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా వెంటనే అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దిత్వా తుఫాన్ ప్రభావంతో నెల్లూరు, జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరు నగరం, గ్రామీణంలో బుధవారం రాత్రి నుంచి ఎడతెరిపిలేని వర్షం పడుతోంది. దీంతో నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జిల్లాలోని వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. పలు ప్రాంతాల్లో చెరువులు నిండి జాతీయ రహదారిపైకి వరద ప్రవాహం చేరింది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. నెల్లూరులోని పేరారెడ్డిపల్లి, బీసీ కాలనీల్లోని ఇళ్లలోకి వరద చేరింది. దీంతో వాళ్లని సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్నారు. ఇలాగే మరో రెండు రోజులు వర్షం పడితే జిల్లాకు తీవ్ర నష్టం చేకూరే అవకాశం ఉంది. ఇప్పటికే అధికారులు అప్రమతం అవ్వడంతో నెల్లూరులో కమిషనర్ నందన్ ఎప్పటికప్పుడు జిల్లా అధికార బృందంతో పర్యటిస్తూ ఎక్కడ నీళ్ల నిల్వ ఉండకుండా వెంటనే చర్యలు తీసుకుంటున్నారు.

# అధికారిక గుర్తింపు

>> తెలిపింది. ఈ సవరణ బిల్లు కేంద్ర మంత్రివర్గ సమా వేశంలో ఆమోదం పొంది.. ఈ నెల లోనే పార్లమెంటు శీతకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వ వర్గాల సమాచారం. పార్లమెంటు ఆమోదం పొందిన తర్వాత అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అధికారికంగా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది. కాగా దాదాపు ఐదేళ్లుగా స్తంభించిపోయిన అమరావతి రాజధాని చట్టబద్ధత ప్రక్రియను ఓ కొలిక్కి తీసుకురావడానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి అధికారికంగా చట్టబద్ధత కల్పించేందుకు ఏపి పునర్విభజన చట్టం2014లోని సెక్షన్ 5(2)ను సవరించాలి. ఈ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. న్యాయ శాఖ ఆమోదం పొంది.. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి బిల్లు సిద్ధంగా ఉంది. కాగా, 2019-2024 మధ్య వైసీపీ ప్రభుత్వం రాజధానుల బిల్లు తీసుకొచ్చింది. అయితే దీన్ని ఇటీవల కూటమి ప్రభుత్వం రద్దు చేసి.. అమరావతిని ఆంధ్రప్రదేశ్ అధికారిక, ఏకైక రాజధానిగా గుర్తించాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. ఈ విషయమై సిఎం చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోడీతో పలుమార్లు చర్చించారు. దీంతో అమరావతి చట్టబద్ధత ప్రక్రియలో వేగం పుంజుకుంది. కాగా, ఏపిలో ప్రభుత్వం మారితే రాజధాని అమరావతి ఉంటుందా లేదా అమరావతి రైతులను ఇన్ని రోజులు వెంటాడింది. రాష్ట్ర ప్రజల్లో కూడా ఇదే సందేహం ఉంది. ఎట్టకేలకు రాజధాని చట్టబద్ధతకు అడుగులు పడుతున్న వేళ అమరావతి రైతులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు రెండో దశ భూసేకరణ తప్పదని ఇటీవల సిఎం చంద్రబాబు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఎయిర్‌పోర్ట్స్, స్పోర్ట్స్‌సిటీ వంటి వాటికి భూములు అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో రెండో దశ భూసేకరణకు సంబంధించి చర్చించారు. 7 గ్రామాల పరిధిలో మరో 16,666 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది.

## గ్రామ స్వరాజ్య స్థాపనకు కూటమి ప్రభుత్వం అడుగులు
### సంస్కరణలతో 10 వేల మందికి పదోన్నతులు: డిసిఎం పవన్

**చిత్తూరు, డిసెంబరు 4 ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం రాష్ట్రంలోని ఎన్డీఎ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని డిప్యూటీ సిఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ అన్నారు. చిత్తూరులో గురువారం జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పాల్గొని చిత్తూరులో నిర్మించిన డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయంను ప్రారంభించడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసులను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య స్థాపనలో భాగంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు సంబంధించి డివిజన్ స్థాయిలో డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో రాష్ట్రానికి సహాయ సహకారాలు అందుతున్నాయని, సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఎన్డీఎ కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో పలు సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యాలయంలో పంచాయతీ రాజ్ శాఖకు చెందిన డిడిఓ, డిఎల్‌పిఓ, ఏపిడి, డ్వామా ఇతర అధికారులు సేవలు అందించనున్నారన్నారు. జిల్లా పరిషత్, జిల్లా పంచాయతీ విభాగాలను ఏకీకృతం చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లా పంచాయతీ అధికారిని డిప్యుటీ డైరెక్టర్‌గా మార్చడం జరిగిందన్నారు. పంచాయతీరాజ్ సంస్థలను పటిష్టం చేయడానికి ఒక ప్రత్యేక ఐటి వింగ్‌ను ఏర్పాటు చేశామన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ విఆర్ కృష్ణతేజ మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై పాలనాపరమైన సంస్కరణల్లో భాగంగా జిఓఎంఎస్‌నెం.57, 58లను తీసుకురావడం జరిగిందన్నారు. మండల స్థాయిలో అభివృద్ధి శాఖకు ఎంపిడిఓలు, రెవెన్యూ శాఖకు తహసిల్దారు, పోలీసు శాఖకు సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు వుంటారన్నారు. వీరికి సంబంధించి రెవెన్యూ, పోలీసు శాఖలకు మాత్రమే డివిజనల్ కార్యాలయాలు వుంటాయని, ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులతో ఇకపై పంచాయతీరాజ్ శాఖకు సైతం ఒక డివిజనల్ స్థాయి అధికారి వుంటారన్నారు.

# అత్యంత విలక్షణంగా రాజధాని భవన నిర్మాణాలు
## రాజధానిలో గవర్నర్ నివాసం లోక్ భవన్ నిర్మాణానికి అథారిటీ ఆమోదం

**విజయవాడ డిసెంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిని ఓ క్రియేటివ్ సిటీగా తీర్చిదిద్దనున్నట్టు సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మించే ప్రతీ భవనం విలక్షణంగా ఉండాలని ఆయన సూచించారు. నిర్మించే ప్రతీ భవనం ప్రస్ఫుటంగా కన్పించే విధంగా, పచ్చదనంతో అలరారేలా నిర్మించాలని పేర్కొన్నారు. రాజధాని నగరంలో భవనాల డిజైన్ల కోసమే గతంలో విస్తృతంగా అధ్యయనం నిర్వహించామని సిఎం స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ అథారిటీ సమావేశమైంది. సీఆర్డీఏ, ఎడిసి ప్రతిపాదించిన కొన్ని అంశాలకు ఆమోదాన్ని తెలియచేసింది. అమరావతిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో గవర్నర్ నివాస సముదాయం లోక్‌భవన్ నిర్మాణం కోసం చేసిన ప్రతిపాదనలకు అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. రూ.169 కోట్ల వ్యయంతో లోక్ భవన్ నిర్మాణాలు చేపట్టనున్నారు. రూ. 165 కోట్ల వ్యయంతో ఎపి జ్యూడిషియల్ అకాడెమీ నిర్మాణ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. అలాగే 2024-25 వార్షిక గణాంకాల నివేదికలకు ఆమోదంతెలిపింది. అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పనకు నాబార్డునుంచి రూ.7,380 కోట్ల రుణాన్ని తీసుకునేందుకు సిఎం అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ అంగీకారాన్ని తెలిపింది. ఇ3 సీడ్ యాక్సెస్ రహదారిని ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారితో అనుసంధానించేందుకు రూ.532 కోట్లతో టెండర్లను పిలిచేందుకు కూడా అథారిటి ఆమోదాన్ని తెలియచేసింది.

**తెలుగు ప్రజల ప్రాజెక్టుగా ఎన్టీఆర్ విగ్రహం..**

రెండో విడత భూసమీకరణకు సంబంధించిన నోటిఫికేషన్, ఎల్పీఎస్ ప్రణాళికలకు ముఖ్యమంత్రి ఆమోదాన్ని తెలిపారు. ప్రస్తుతం రాజధాని పరిధిలో చేపట్టిన నిర్మాణాల్లో 85 పనులు జరుగుతున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రభుత్వ భవనాలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అఖిల భారత సర్వీసు అధికారులు, జడ్జిలు, ప్రభుత్వ ఉద్యోగుల నివాస భవనాలతో పాటు రహదారులు, విద్యుత్, నీటి సరఫరా, ఎల్పీఎస్ లే అవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన లాంటి వేర్వేరు పనులు వేగంగా జరుగుతున్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యతపై ఎక్కడా రాజీ వద్దని తేల్చిచెప్పారు.

## అఖండ 2 విడుదల వాయిదా: ప్రకటించిన నిర్మాణ సంస్థ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 4:** నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2 వాయిదా పడింది. ఈ సినిమా విడుదలపై కొన్ని గంటలుగా సందిగ్ధత నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం సమస్యల్లో చిక్కుకున్నట్లు సమాచారం. గురువారం రాత్రి ప్లాన్ చేసిన ప్రీమియర్ షోలను చిత్ర బృందం రద్దు చేయడంతో బాలయ్య అభిమానులు భారీ షాక్‌కు గురయ్యారు. ఈ చిత్రం విడుదలను వాయిదా వేస్తున్నట్లు నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ ప్రకటించింది. కాగా, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఈ సినిమా ప్రీమియర్లతోపాటు టికెట్ ధరల పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అఖండ 2 సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు అనుమతి ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సింగిల్ స్క్రీన్‌లో రూ.50 (జిఎస్‌టీతో కలిపి), మల్టీప్లెక్స్‌ల్లో రూ.100 (జిఎస్‌టీతో కలిపి) ధర పెంచుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. డిసెంబరు 4న రాత్రి 8 గంటల షోకు కూడా అనుమతి ఇచ్చింది. ప్రీమియర్ షో టికెట్ ధరను రూ.600గా (జిఎస్‌టీతో కలిపి) నిర్ణయించారు. అయితే, పెంచిన ధరలు కేవలం మూడు రోజులే అమల్లో ఉంటాయి. కాగా, పెంచిన ధరల ద్వారా వచ్చిన ఆదాయంలో 20శాతం మూవీ ఆర్టిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు వెళ్లనుంది. చిత్ర పరిశ్రమలో సినీ కార్మికుల సంక్షేమం కోసం ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. ఫిల్మ్ డెవలమెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డిసి) ఇందుకోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాను తెరిచింది. ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో నిర్వహించే ఖాతాను లేబర్ కమిషనర్

# 6 కంపెనీలకు ఎస్ఐపిబి ఆమోదం

>> 13వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు సమావేశం జరిగింది.ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద 6 కంపెనీలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపిబి) ఆమోదం తెలిపింది. రూ.20,444 కోట్ల విలువైన పెట్టుబడులకు 13వ ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. దీంతో 56,278 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. ఇటీవల విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న 6 కంపెనీలకు కూడా ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. అలాగే విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలపై సిఎం సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడు మాట్లా డుతూ... 'ఎపి ప్రభుత్వం అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని చూసే ప్రముఖసంస్థలు పెద్దఎత్తున ఎపికివస్తున్నాయి. కంపెనీలు స్థాపించడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. ఆయా కంపెనీలకు అవసరమైన నీరు, విద్యుత్, భూమి వంటి సౌకర్యాలను కల్పిస్తున్నాం. వాటి విషయంలో పారదర్శకత పాటిస్తుండడం వల్లనే ప్రాజెక్టులు ఎపికి వస్తున్నాయి. గత పాలకులు సింగపూర్ లాంటి దేశాన్నే ఇబ్బందులు పెట్టారు. ఆ దేశ కంపెనీలను ఇబ్బంది పెట్టారు. అలాంటి పరిస్థితులుంటే రాష్ట్రానికి పెట్టుబడులు రావు. అంతర్జాతీయ స్థాయిలో చెడ్డ పేరువస్తుంది. మనం ఆ బ్యాడ్ ఇమేజ్ ని చెరిపేసి ఎపికి బ్రాండ్‌ఇమేజ్ తీసుకువచ్చాం. అందుకే ఇటీవల మనం నిర్వహించిన పెట్టుబడులసదస్సుకు మంచి స్పందన వచ్చింది" అని సిఎం అభిప్రాయపడ్డారు.

**ప్రభుత్వ యంత్రాంగం కూడా నైపుణ్యాలు పెంచుకోవాలి..**

"ఆమోదం పొందిన యూనిట్లు, పరిశ్రమలు నిర్దేశిత గడువులోగా ఏర్పాటు చేయాల్సిందే. దీనిపై అధికారులు ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలి. వివిధ రంగాల్లో ఏపీని అభివృద్ధి చేయాలని చూస్తున్నాం. అలాగే రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈక్రమంలో ప్రభుత్వ యంత్రాంగం కూడా పూర్తిగా టెక్నాలజీపై గ్రిప్ పెంచుకోవాలి. లేకుంటే మనం వెనుకబడిపోతాం. ఇదే కాకుండా... భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలోని యువతను సిద్ధం చేయాలి. ఈ మేరకు వివిధ రంగాల్లో వారిని నైపుణ్యాలు అందించేలా చూడాలి. లాజిస్టిక్స్ యూనివర్సిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ, గ్రీన్ ఎనర్జీ యూనివర్సిటీ వంటివి ఏర్పాటు చేయాలి. క్వాంటం వ్యాలీకి అడ్వైజరీ బాడీని నియమించండి. మెంటరింగ్, మోనిటరింగ్, వెంచర్ క్యాపిటల్ కోసం ఇది పనిచేయాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనేది స్టార్టప్‌లకు ఓ మెంటార్ గా వ్యవహరిస్తుంది. క్వాంటం వ్యాలీలో నిర్మించే 6 క్వాంటం టవర్లలో రెండు టవర్లను క్వాంటం అల్గారిథం డెవలప్మెంట్ కోసం... మరో రెండు టవర్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డెవలప్మెంట్ కోసం కేటాయించండి. పర్యాటక కేంద్రాలకు ప్రచారం కల్పించండి. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఆతిధ్య రంగంలోనూ, పర్యాటక రంగంలోనూ రావాలి. విశాఖ కాపులుప్పాడలో హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ల కోసం 50 ఎకరాలు కేటాయించండి. దీనికి అవసరమైన మాస్టర్ ప్లాన్ రూపొందించాలి. ప్రాజెక్టు స్థాయిని బట్టే ప్రోత్సాహకాలు అందాలి. లార్జ్, మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులుగా వర్గీకరించాలి. మనం ఇచ్చే ప్రోత్సాహకాలు ఎస్క్రో ఖాతాకు జమ చేసే విధానాన్ని అమల్లోకి తీసుకురావాలి."అని సిఎం సూచించారు.

**సావరిన్ ఫండ్ ఏర్పాటు చేద్దాం..**

"ప్రభుత్వ రంగ సంస్థలే వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేలా చర్యలు తీసుకోవాలి. యూఎఇ, దుబాయ్, సహా మరికొన్ని దేశాల్లో ప్రభుత్వ రంగ సంస్థలు లక్షల కోట్ల రూపాయలతో సావరిన్ ఫండ్ ఏర్పాటు చేసుకున్నాయి. దీంతో ప్రభుత్వ కంపెనీలతోనే వివిధ రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఎపి కూడా ఆ స్థాయికి రావాలి. రూ.500 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం సావరిన్ ఫండ్ ఏర్పాటు చేయాలి. లైవ్ స్టాక్ పరిశ్రమ రూ. 8 లక్షల కోట్లకు చేరాలన్నదే మన లక్ష్యం. ఆ దిశగా మార్గదర్శకాలు రూపొందించండి. హార్టికల్చర్ ఉత్పత్తులను ఎగుమతులు చేసేలా రైల్, రోడ్, ఎయిర్, వాటర్ కనెక్టివిటీ కూడా పెరగాలి."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**పరిశీలన తర్వాతే అనుమతులు: మంత్రి నారా లోకేష్..**

ఎస్ఐపిబి సమావేశంసందర్భంగా మంత్రి నారా లోకేష్‌మాట్లాడుతూ... 'పెట్టుబడులుపెట్టే ప్రతి కంపెనీని పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే అనుమతివ్వాలని మంత్రి చెప్పారు. ఇదే సమయంలో పరిశ్రమ ఏర్పాటులో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని మంత్రి లోకేష్ సూచించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని.. ప్రభుత్వ సమయం, కంపెనీల సమయం వృథా కాకుండా పెట్టుబడులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని లోకేష్ సూచించారు. ఈ సమావేశానికి మంత్రులు టిజి భరత్, పి.నారాయణ, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, అనగానిసత్యప్రసాద్ హాజరయ్యారు. మంత్రులు బిసి జనార్ధన్‌రెడ్డి, పయ్యావుల కేశవ్, అచ్చెన్నా యుడు వర్చువల్‌గా హాజరయ్యారు. సిఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

05-12-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, కృష్ణ పక్షం
కృ.పాడ్యమి రా.12.58
రోహిణి ఉ.11.47, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : సా.4.29-5.53
దు.ఉ.8.27-9.22,
2) మ.12.21-1.06
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** పరిస్థితులు అనుకూలించవు. దుర భ్యాసాల వైపు మనస్సు మళ్ళకుండా జాగ్రత్తలు వహించండి.క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**వృషభం:** స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటమే పరోక్ష లాభంగా పరిణమిస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి.దీర్ఘకాలిక ఋణాలు తీరతాయి.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాల పరంగా ఉపయుక్తం లేని బాధ్యతలు పెరుగుతాయి. ఆరోగ్యం జాగ్రత్త.

**కర్కాటకం :** నిర్మాణాత్మకమైన నిర్ణయాలను అమలు చేయుటకు తగిన వ్యక్తులు కలుస్తారు. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**సింహం:** బరువైన కొన్ని బాధ్యతలను దించుకుంటారు. వెనువెంటనే కాకపోయినా మీ నిజాయితీకి గుర్తింపు వస్తాయి.

**కన్య:** వ్యాపారపరముగా చెప్పుకోదగిన లాభాలు రాకపోయినా నష్టాలు ఉండవు. ఉద్యోగములో స్థానము పదిలము.

**తుల :** ఆర్థిక సర్దుబాటులలో మీ వ్యూహాలు ఫలిస్తాయి. ప్రజా సంబంధాలు మెరుగ్గా ఉంటాయి. శుభవార్తలు వింటారు.

**వృశ్చికం:** మీ శక్తి సామర్థ్యములు ప్రతిభ, ఆకస్మికముగా చాలామందికి గుర్తుకు వస్తాయి. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** మంచి అవకాశమును గురించి గతములో చేసిన ప్రయత్నములు ఇప్పుడు అక్కరకు వస్తాయి. వాహన సౌలభ్యం కలదు.

**మకరం:** కోర్టు వ్యవహారములు రాజకీయ వ్యవహారములకు అనుకూలము. దూర ప్రాంతములలో వారికి సాయం చేస్తారు.

**కుంభం:**గృహ నిర్మాణ సంబంధమైన విషయములు స్వల్పమార్పులకు చోటు చేసుకుంటాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మీనం :** కుటుంబములోని వారి ఆరోగ్య విషయమై ప్రత్యేక శ్రద్ధఖర్చులు సూచించుచున్నది. వస్తువులు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అన్ని వర్గాలను మోసగిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం : జగన్

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధి పేరిట ఏపీ చంద్రబాబు ప్రభుత్వం అన్ని వర్గాలను దారుణంగా మోసగిస్తుందని వైసిపి అధినేత వైఎస్.జగన్ అన్నారు.రాష్ట్రంలో చంద్రబాబు చేసానని చెబుతున్న అభివృద్ధి ఎక్కడా కన్పించదన్నారు.రాష్ట్రంలో అవాస్తవాలు,వాస్తవాలు ఏలా ఉన్నాయో ప్రజలకు వివరించాల్సి అత్యవశ్యకత ఉందన్నారు. నాణేనికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది " అని . గురువారం ఉదయం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో" సేవ్ ఆంధ్రా" పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో జగన్ మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం గురించి చాలా విషయాలు తెలియాల్సి ఉందన్నారు.

నాణేనికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం మొత్తం దేశం వైపు చూడాలని కోరారు. వైసిపి హయాంలో పండుగలా వ్యవసాయం ఉందని చెప్పారు. 62 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. చంద్రబాబు హయాంలో వ్యవసాయం దండుగగా మారిందన్నారు. మొంథా తుపానును చంద్రబాబు, లోకేష్, పవన్‌లే ఆపినట్లు బిల్డప్ ఇచ్చారని విమర్శించారు. తుపాను తర్వాత కూడా రైతులకు న్యాయం చేయలేదు అని చెప్పారు. నష్టపోయిన రైతులకు పైసా సాయం అందించలేదని, పైగా పంట నష్టాన్ని దారుణంగా తగ్గించారని ఆరోపించారు.

# చిలకలూరిపేట వద్ద రోడ్డు ప్రమాదం
## అక్కడికక్కడే నలుగురు మృతి

**చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), డిసెంబరు 4. ప్రభాతవార్త:** గుంటూరు నుంచి ఒంగోలు వెళుతున్న కారు చిలకలూరిపేట బైపాస్ వద్ద ట్రాలీ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో నలుగురు అక్కడికక్కడే చనిపోయారు. కారులో ఆరుగురు ప్రయాణిస్తున్నారు. ఇద్దరికి తీవ్ర గాయాలయి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మరణించిన వారిని భౌతికకాయాలను స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించి నివాళులర్పించారు .రూరల్ సీఐ సుబ్బనాయుడు ఆధ్వర్యంలో మరణించిన వారి వివరాలు తెలుసుకుంటున్నారు .సంఘటన జరిగిన వెంకటనే సంఘటన స్థలానికి రూరల్ సీఐ సుబ్బరాయుడు రూరల్ ఎస్సై అనిల్ కుమార్ నాదెండ్ల ఎస్సై పుల్లారావు వెళ్లి ట్రాలీ నుంచి కారును బయటకు తీశారు. ఇద్దరు అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్నారు. వారిద్దరు చనిపోయిన వారిలో ఉన్నారు.

# కోర్టు అనుమతితో గ్లోబల్ ఆస్పత్రి సీజ్: డిఎస్పీ మహేంద్ర

**మదనపల్లె క్రైమ్ డిసెంబర్ 4 ప్రభాతవార్త** రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన కిడ్నీ రాకెట్ దందా కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. మదనపల్లె కేంద్రంగా గ్లోబల్ ఆస్పత్రిలో నిర్వహించిన కిడ్నీ రాకెట్ కేసులో ఇప్పటికే అన్నమయ్య జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులు, డయాలసిస్ టెక్నీషియన్స్ మెహరాజ్, బాలరంగడు లను, వైజాగ్ కు చెందిన పిల్లి పద్మ, సత్య, సూరిబాబు, కడప కు చెందిన ఓటి అసిస్టంట్లు కొండయ్య, సుమన్ లను పోలీసులు అరెస్ట్ చేశారు.

కిడ్నీ రాకెట్ దందాకు కేంద్రం గా నిలిచిన గ్లోబల్ ఆస్పత్రిని సీజ్ చేసేందుకు పోలీసులు కోర్టు అనుమతి కోరారు. కోర్టు నుంచి అనుమతి రావడంతో గురువారం డిఎస్పీ మహేంద్ర, సీఐ లు మహ్మద్ రఫి, రాజారెడ్డి, ఎస్ఐ రహీమ్, టీబి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ లు వెళ్లి గ్లోబల్ ఆస్పత్రిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గ్లోబల్ ఆస్పత్రిలో చట్ట విరుద్ధంగా కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ జరగడంతో వైజాగ్ కు చెందిన యమున అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందేనన్నారు. ఈ కేసులో ఇప్పటికీ 8 మందిని అరెస్ట్ చేశామని, సర్జరీ చేసిన బెంగుళూరు కు చెందిన డాక్టర్ అనంద్ పార్థసారథి పరారీలో ఉండడంతో గాలింపు చేపట్టామన్నారు.

# పెద్ద ఎత్తున ముందుకు వస్తున్న ఇన్వెస్టర్లు

**ఎస్ఐపిబి సమావేశంలో రూ.20,444 కోట్ల పెట్టుబడులకు ఆమోదం**

**13 సమావేశాల్లో రూ.8.20 లక్షల కోట్ల పెట్టుబడులు**

**ప్రత్యక్షంగా 7,62,148 మందికి ఉద్యోగాలు**



మంత్రులు కందుల దుర్గేష్, టిజి భరత్

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాత వార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సీబీఎన్ బ్రాండ్ తో పెద్ద ఎత్తున ఇన్వెస్టర్లు ముందుకు రాగా 18 నెలల్లోనే 20 లక్షల కోట్ల వరకూ పెట్టుబడులు సాధించగలిగామని మంత్రులు కందుల దుర్గేష్, భరత్ వెల్ల డించారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని పబ్లిసిటీ సెల్ విభాగంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఐపీబీలో ఆమోదం పొందిన పెట్టుబడులను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇవాళ జరిగిన 13వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో రూ.20,444 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించిందన్నారు. మొత్తం 26 సంస్థలకు రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపామన్నారు. తద్వారా 56,278 మందికి ఉద్యోగాలు దక్కుతాయని స్పష్టం చేశారు. ఇవే కాకుండా ఎర్లీబర్డ్ ప్రోత్సాహకాల కింద మరో ఆరు కంపెనీలకు కూడా ఆమోదం తెలిపామని వెల్లడించారు. ఇటీవల విశాఖ సీఐఐ సదస్సు లో ఒప్పందాలు కుదుర్చుకున్న 6 కంపెనీలకు కూడా ఇవాళ ఆమోదం తెలిపామన్నారు. అదే విధంగా విశాఖ పెట్టుబడుల సదస్సు లో కుదుర్చుకున్న ఎంఓయూల పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రివ్యూ చేశారని దీని కోసం ఓ పోర్టల్ ను కూడా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఎంఓయూలు సాకారమై ప్రాజెక్టులు గ్రౌండింగ్ చేసేందుకు నేరుగా ముఖ్యమంత్రి, సీఎస్, మంత్రివర్గ ఉపసంఘం, ఆయా శాఖలకు చెందిన మంత్రులు కూడా నిరంతరం పర్యవేక్షి స్తారని పేర్కొన్నారు. దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లో పాల్గొనేందుకు వెళ్ళేలోగా వీలైనన్ని ఎంఓయూలు గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని సీఎం నిర్దేశించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. మొత్తం కుదుర్చుకున్న ఎంఓయూల్లో 50 శాతం మేర పెట్టుబడులకు ప్రాసెస్ ప్రారంభమైపోయిందని అన్నారు. ఇప్పటి వరకూ పెట్టుబడుల సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో రూ.7.69 లక్షల కోట్ల మేర పెట్టుబడులు, ఆయా కంపెనీలకు సంబంధించిన ప్రాసెస్ కూడా ప్రారంభమైందని తెలిపారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిలో రూ.1.69 లక్షల కోట్లు, అమరావతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో సుమారు రూ.87 వేల కోట్లు, తిరుపతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో సుమారు.73 వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు.

ఇప్పటి వరకూ 13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామన్నారు. తద్వారా 7,62,148 మందికి ఉద్యోగాలు ప్రత్యక్షంగా లభించనున్నాయన్నారు.

20 లక్షల ఉద్యోగాల కల్పిస్తామనే హామీని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఘంటాపథంగా తెలిపారు. ఇప్పటి వరకూ వచ్చిన కంపెనీల్లో ప్రపంచ ఐటీ దిగ్గజం గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, ఆర్సెలార్ మిట్టల్, రేమాండ్స్, రిలయన్స్ లాంటి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు సంబంధించి విద్యుత్ ఉత్పత్తి, టూరిజం, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, హెల్త్, ఆటోమొబైల్, ఏరో స్పేస్, డిఫెన్స్ తదితర రంగాల్లో పెట్టుబడులు తాము ఆకర్షిస్తున్నామన్నారు.

# పరకామణి చోరీ, కల్తీనెయ్యి కేసులపై మాజీ సిఎం వ్యాఖ్యల దుమారం!

- న్యాయస్థానాల్లో విచారణలో ఉండగా వివాదం

**తిరుపతి,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీ కాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు సమర్పించిన కానుకలను పరకామణి భవనం నుండి చోరీ చేసిన రవికుమార్ కేసు విషయంలో, గత వైసిపి ప్రభుత్వ హయాంలో లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా జరిగిన కేసులు న్యాయస్థానాల్లో విచారణలో ఉండగా మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. బాధ్యత గల ఓ రాజకీయపార్టీ అధినేతగా ఉంటూ ఆయన విమర్శలు గుప్పించడం వివాదాస్పదమతోంది. మాజీ సిఎం జగన్ ఏడాదిన్నర తరువాత నోరుమెదపడం వెనుక ఆంతర్యమేమిటనేది కొందరు మేధావులు,నిపుణులు ప్రశ్నిస్తున్నారు. సంచలనంగా మారిన ఆ రెండు కేసుల్లో ప్రస్తుతం దర్యాప్తు,విచారణ వివరాలు మొత్తం అటు సుప్రీంకోర్టులో ఇటు హైకోర్టులో ఉండగా ఆయన గురువారం విమర్శలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో ఇప్పటికే మాజీ ఛైర్మన్‌లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, మాజీ ఇఓ ఏవి ధర్మారెడ్డితోబాటు కొందరు మాజీ అధికారులను కీలకంగా ప్రశ్నించింది. 2023వ సంవత్సరం ఏప్రిల్‌లో తిరుమల పరకామణి భవనంలో గుమస్తా సివి రవికుమార్ 920 అమెరికన్ డాలర్లు చోరీ చేశాడని,దానివిలువ 72వేల రూపాయలు విలువమాత్రమేనని అప్పటి టిటిడి పెద్దలు వెల్లడించారు. దొంగతనం జరిగిన రోజే విధుల్లో ఉన్న అప్పటి ఏవిఎస్ఓ వై.సతీశ్‌కుమార్ సిసికెమెరాలద్వారా గుర్తించి అతనిని పట్టుకున్నాడు. పై అధికారుల ఆదేశాలతో తిరుమల వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తదనంతరం తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు తిరుపతిలోని రెండవ అదనపు న్యాయస్థానంకు చేరింది. ఆ తరువాత అదే సంవత్సరం సెప్టెంబర్ 9వతేదీ మెగా లోక్‌అదాలత్‌లో కేసు రాజీచేసుకునే స్థాయికి ఏవిఎస్ఓ సతీశ్‌కుమార్‌పై ఒత్తిడి చేశారనేది ప్రధాన ఆరోపణ. దీనిపై శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించడంతో న్యాయస్థానం సమగ్ర విచారణకు సిఐడి డిజిని ఆదేశించింది. సిఐడి డిజి రవిశంకర్‌అయ్యన్నార్ తమ సిబ్బందితో తిరుమల,తిరుపతికి చేరుకుని చోరీ జరిగిన ఘటనకు సంబంధించి ఆధారాలు, సాక్ష్యాలను, రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. గతనెల 6వతేదీ నుండి డిసెంబర్ 1వతేదీ వరకు నిందితుడు సివిరవికుమార్ తో బాటు ఆయన భార్యను మరో 35మందిని క్షేత్రస్థాయిలో విచారణ చేసి అనేక వివరాలు రాబట్టారు. అతని ఆస్తులు , కేసురాజీ వెనుక ఉన్న పెద్దల వివరాలు రాబట్టి సీల్డుకవర్‌లో హైకోర్టుకు సమర్పించారు. ఈ కేసుపై నేడు(శుక్రవారం)న్యాయమూర్తి విచారణ చేసి తదుపరి సిఐడికి ఆదేశాలివ్వనున్న సమయంలో గురువారం మాజీ సిఎం జగన్ వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. పరకామణి వివాదం ఆశ్చర్యం కలిగించే కేసు అని, ఈ కేసులో దొరికింది 9డాలర్లుమాత్రమేనని , ప్రాయశ్చిత్తంగా 14కోట్ల రూపాయలు ఆస్తులను టిటిడికి ఇచ్చారని ఆయన చెప్పడం ఎక్కడకు దారితీస్తుందనేది ఇప్పుడు ఆసక్తికర పరిణామం. ఇక కల్తీనెయ్యి వ్యవహారంలో సిబిఐ సిట్ అధికారులు లోతుగా దర్యాప్తుచేపట్టి కీలకమైన పాత్రధారులను డెయిరీ నిపుణులను, టిటిడి మాజీ మార్కెటింగ్‌జిఎం సుబ్రమణ్యంను, మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిఎ చిన్నఅప్పన్నను,రసాయనాలు సరఫరా చేసిన కాంట్రాక్టర్ అజయ్‌కుమార్‌ను అరెస్ట్‌చేసి జైల్లో పెట్టింది.

# పాఠశాల రికార్డుల సవరణకు మార్చి 31 వరకు అవకాశం

**విజయవాడ,డిసెంబరు 4,పభాతవార్త ప్రతినిధి:** పాఠశాలల్లోని రికార్డులను సవరించే అధికారాన్ని మండల,డిప్యూటీ విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, గ్రేడ్ 2లకు కల్పిస్తూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. వచ్చే ఏడాది మార్చి 31 వరకు ఈ అవకాశం కల్పించింది. అపార్ ఐడీల కోసం విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రికార్డుల్లో మార్పులకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొంది. ఇంటి పేరు,విద్యార్థులు,తల్లిదండ్రుల పేర్లు,ఇతర వివరాలు ఆధార్‌తో సరిపోలకపోవడంతో అపార్ ఐడీ కేటాయింపులో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించేందుకు పాఠశాల రికార్డులను సవరించేందుకు ఎంఈఓ,డిప్యూటీ ఈఓ,హెచ్ఎంలకు పాఠశాల విద్యాశాఖ అధికారం కల్పించింది. ప్రభుత్వ ఎయిడెడ్,ప్రైవేటు ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలకు ఎంఈఓ,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు, ఎయిడెడ్, ప్రైవేటు ఉన్నత పాఠశాలలకు డిప్యూటీ విద్యాధికారికి ఈ అధికారాలు కల్పించింది.

# సుప్రీం కోర్టు ఉత్తర్వులు బేఖాతర్, 42 ఇళ్లు కూల్చివేత!

**న్యాయం చేయాలంటూ సిఎం చంద్రబాబు నివాసం వద్ద బాధితుల ఆందోళన**

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:**విజయవాడలోని భవానీపురం జోజినగర్ కరెంట్ ఆఫీసు రోడ్డులోని 42 ఇళ్లను అధికారులు కూల్చివేసిన తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది.ఈ ఘటనపై బాధితులు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసం వద్ద బాధిత ప్రజలు ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులు,వెనుక ఉన్న ప్రజాప్రతినిధులపై చర్యలను తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు.తక్షణం తమకు పునారావాసం కల్పించడంతో పాటుగా అదే స్థలాల్లో ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కోరారు.సుప్రీంకోర్టు స్టే విధించినప్పటికీ..ఆ ఉత్తర్వులు వచ్చేలోగానే ఆఘమేఘాల మీద అధికార యంత్రాంగం ఇళ్లను కూల్చివేసింది.ఎ. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..విజయవాడలోని భవానీపురం జోజినగర్ కరెంట్ ఆఫీసు రోడ్డులోని 42 ఇళ్లను అధికారులు కూల్చివేశారు. శ్రీ లక్ష్మీ ్మ రామ కోఆపరేటివ్ సొసైటీ బిల్డింగ్ సొసైటీ స్థలదారులకు అనుకూలంగా కోర్టు తీర్పు రావడంతో బుధవారం ఉదయం సుమారు 200 మంది పోలీసుల బలగాల నడుమ భవనాలను నేలమట్టం చేశారు. 2001లో అబ్దుల్ మజీద్ అనే వ్యక్తి 2.17 ఎకరాల స్థలాన్ని విక్రయించారు. పలువురు ఆ స్థలాన్ని కొనుగోలు చేసి అందులో నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇంటిపన్ను, నీటి పన్ను, కరెంట్ బిల్లులు సైతం చెల్లిస్తూ వచ్చారు. మరికొందరు ఆ స్థలం ద్వారా బ్యాంకులో రుణాన్ని సైతం పొందారు. 2017లో శ్రీ లక్ష్మీ ్మ రామ కో - ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ పేరిట 42 ఇళ్ల యజమానులకు విజయవాడ కోర్టు నుంచి నోటీసులు అందాయి. స్థలం ఖాళీ చేయాలని నోటీసులో పేర్కొనడంతో బాధితులందరూ కోర్టును ఆశ్రయించారు. వాదనల అనంతరం శ్రీ లక్ష్మీ ్మ రామ కోఆపరేటివ్ బిల్డింగ్స్ సొసైటీకి అనుకూలంగా తీర్పు వచ్చింది. దీంతో బాధితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నిన్న ఉదయం సుప్రీంకోర్టు స్టే విధించినా బలవంతంగా ఇళ్లను కూల్చివేశారు. దీంతో బాధితులకు పోలీసులకు మధ్య తోపులాట, ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ ఘటనలో ఇద్దరు అస్వస్థతకు గురికాగా, వారి పరిస్థితి విషమించడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆ ఇద్దరి ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఇళ్ల కూల్చివేతతో ప్లాట్ల యజమానుల్లో కూడా భయం ఏర్పడింది.

## మూలపేట పోర్టు నిర్మాణ పనులకు గడువు పెంపు

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లా మూలపేట దగ్గర నిర్మాణంలో ఉన్న పోర్టును పూర్తి చేసేందుకు 2026 నవంబరు వరకు గడువు పొడిగించేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన కాలానికి ఎలాంటి అదనపు ఖర్చును క్లెయిమ్ చేసేందుకు గుత్తేదారు సంస్థకు అవకాశం లేదని పేర్కొంది. రూ.2,949.70 కోట్ల అంచనాలతో పోర్టు నిర్మాణ పనులు చేపట్టందాఉకు ప్రభుత్వంతో విశ్వ సముద్ర పోర్ట్స్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. నిర్మాణాన్ని ప్రారంబించినప్పటి నుండి 30 నెలల్లో పనులు పూర్తి చేయాలి.

# 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ

**మంత్రి నారాయణ**

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించక రాజధాని నిర్మాణం ఆలస్యమైందని ఏపీ నగర,పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి.నారాయణ తెలిపారు. కాంట్రాక్టర్లుకు బకాయిలు చెల్లించి పనులు ప్రారంభించేనాటికి వర్షాలు ముంచెత్తాయి. అంతర్జాతీయ రాజధాని నిర్మాణంలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీలు, అంతర్జాతీయ విమానాశ్రయం, స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు సీఎం నిర్ణయించారని వివరించారు.పల్నాడు జిల్లాలో రైతులు ఇచ్చిన భూమిలో 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేస్తాం. గతంలో భూ సమీకరణ సమయంలో విధానాలే ఇక్కడా అమలు చేస్తాం. ట్రంకురోడ్లు, ప్రధాన రహదారులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. నాలుగు, ఆరు లైన్ల రహదారి నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాం. ఇక్కడ కూడా ఏడాదిలోనే స్పోర్ట్స్ సిటీ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసు కుంటున్నాం ?అమరావతి మండలం యండ్రాయిలో రెండో విడత భూసమీకరణలో తీసుకుంటున్న 7 వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రెండో భూసమీకరణ చేపడుతున్న ప్రాంత రైతులతో పల్నాడు జిల్లా యండ్రాయిలో మంత్రి నారాయణ సమావేశం అయ్యారు. యండ్రాయి, వైకుంఠపురం, పెద్దమద్దూరు, కర్లపూడి రైతులతో పాటు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమావేశంలో పాల్గొన్నారు. భూసమీకరణపై రైతుల అభిప్రాయాలను మంత్రి నారాయణ అడిగి తెలుసుకున్నారు. భూసమీకరణపై రాజధాని రైతుల విషయంలో అనుసరించిన విధానాన్నే ఇక్కడ కూడా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ట్రంకు రోడ్లు, ప్రధాన రహదారులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఏడాదిలోపు స్పోర్ట్స్ సిటీ నిర్మాణం.

# ఎయిడ్స్ నియంత్రణ సంస్థల ర్యాంకింగులో రాష్ట్రానికి తొలి స్థానం!

వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:**హెచ్ఐవీ నియంత్రణ, బాధితులకు వైద్య సేవలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, దేశంలోనే తొలిసారి ప్రథమ ర్యాంకు సాధించిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు మిగిలిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరుతో పోలిస్తే రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ న్యాకో నిర్దేశించిన ఇండికేటర్లలో అద్భుతమైన పనితీరు కనబరిచి, మొదటి స్థానాన్ని కైవసం చేసుకుందని ప్రకటించారు. 33 ఇండికేటర్ల (పనితీరు సూచికలు)కు కేటాయించిన 138కి 105 మార్కులను ఏపీ సాధించిందని చెప్పారు. న్యాక్ (నేషనల్ కంట్రోల్ ఆర్గనైజేషన్) విడుదల చేసిన అర్థ సంవత్సర వార్షిక నివేదికలో పేర్కొన్న ర్యాంకింగ్ జాబితాలో ఆంధ్రప్రదేశ్ పేరు ముందుందని వెల్లడించారు. ఇదే ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు పనితీరు ప్రతిపాదికన న్యాక్ విడుదల చేసిన త్రైమాసిక నివేదికలో ఏపీ రెండో స్థానంలో ఉందని పేర్కొన్నారు. దీనిని అధిగమిస్తూ తొలి స్థానంలో నిలిచేలా పనితీరు కనబరిచిన ఎయిడ్స్ నియంత్రణ సంస అధికారులు, ఉద్యోగులను మంత్రి సత్యకుమార్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో అభినందించారు.

# తెలుగు చదువుకుంటేనే ఉద్యోగాలు ఇస్తామనాలి : మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**విజయవాడ,డిసెంబరు 4,పభాతవార్త ప్రతినిధి:** తెలుగు చదువుకుంటేనే ఏపీ,తెలంగాణాలో ఉద్యోగం ఇవ్వాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. మచిలీపట్నం లోని కృష్ణా యూనివర్సిటీలో నిర్వహిస్తున్న కృష్ణా తరంగ్ 2025' ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. 'ఇటీవల రామోజీరావు జయంతి సందర్భంగా తెలుగు భాషలోనే ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు చేయాలని ఈ రెండు రాష్ట్రాల ముఖ్య మంత్రులను కోరాను. దీనికి వారు చేస్తామని హామీ ఇచ్చారు. ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో ఉంటే...అదే రామోజీరావుకు ఘన నివాళి. భారతీయ భాషలను కాపాడాలని ప్రధాని మోదీ ఆలోచన చేస్తున్నారు. ఆంగ్లేయులు వారి భాషను అధికార భాషగా చేసుకొని పాలన చేశారు. మనం తెలుగు వాళ్ళం కాబట్టి తెలుగును పరిపాలన భాషగా చేయాలి. మెడికల్,ఇంజనీరింగ్ భోధన మాతృభాషలో జరిగేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మన వాళ్ళు ఇంగ్లీష్ మాట్లాడటం రాకపోయినా పేపర్ మీద రాసుకుని మాట్లాడతారు. ఆంగ్లంలో మాట్లాడితేనే గొప్ప అని భావిస్తున్నారు. ముందాఉ మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి. తర్వాత సోదర భాషలు నేర్చుకోవాలి'అని వెంకయ్యనాయుడు అన్నారు.

# నకిలీ మద్యం వ్యవహారంపై 6న కోర్టులో చార్జీషీట్ దాఖలు

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:**నకిలీ మద్యం వ్యవహారంపై సిట్, ఎక్సైజ్ అధికారులు ఈ వారంలో ప్రాథమిక ఛార్జిషీట్ దాఖలుకు సన్నద్ధమవుతుంది,ఈ వారంలోనే చార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేసేందుకు అవసరమైన ముందస్తు రంగాన్ని సిద్ధం చేసుకుంటుంది. చట్ట ప్రకారం పదేళ్లలోపు శిక్ష పడే కేసులకు 60 రోజుల్లోగా దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్‌ను కోర్టులో ఫైల్ చేయాల్సి ఉంది. దీంతో డిసెంబరు 6వ తేదీలోగా అభియోగపత్రం దాఖలు చేయాలన్న ఆలోచనలో ఎక్సైజ్ అధికారులు ఉన్నారు. ములకలచెరువు కేసులో ఉన్న పలువురు నిందితులను కస్టడీకి తీసుకుని విచారించాల్సి ఉంది. ఇంకా కొందరు అరెస్టు కావాల్సి ఉంది. తొలుత ప్రాథమిక ఛార్జిషీట్ వేసి, ఆ తర్వాత అనుబంధ పత్రాలు దాఖలు చేయాలని తలపోస్తున్నారు. అక్టోబరు 6న భవానీపురం ఎక్సైజ్ స్టేషన్‌లో నమోదైన కేసులో ఇప్పటివరకు సాగిన దర్యాప్తు ఆధారంగా ఎక్సైజ్ కోర్టులో అభియోగపత్రం వేయనున్నారు. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 25 మందిని నిందితులుగా చేర్చారు. మూతలు సరఫరా చేసిన మనోజ్‌కుమార్, ధారబోయిన ప్రసాద్, సీసాలు సమకూర్చిన సెంథిల్ తదితరులు అరెస్టు కావాల్సి ఉంది.ములకలచెరువులో నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులు తమ ఫోన్లలో చెరిపేసిన ఆధారాలను ఫోరెన్సిక్ నిపుణులు తిరిగి రాబట్టారు. నిందితుల మధ్య సాగిన యూపీఐ చెల్లింపులు, వాటి తాలూకా స్క్రీన్‌షాట్లు, పలు ఫోటోలు బయటపడ్డాయి.

# తిరుమల సమాచారం

## విద్యతోబాటు సనాతనధర్మం నైతికవిలువలపై బోధన చేయాలి :టిటిడి ఇఒ సింఘాల్



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానాల ఆధ్వర్యంలోని విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు విద్యతోబాటు హిందూ సనాతనధర్మం, నైతికవిలువలు, భక్తిభావం, వ్యక్తిత్వవికాసం, నైపుణ్యాభివృద్ధి అంశాలపై బోధన చేయాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ కోరారు. దీనివల్ల ఆదర్శవంతమైన పౌరులుగా తయారవుతారన్నారు. విద్యాబోధనతోబాటు విద్యార్థులను తరచుగా క్షేత్రస్థాయి పరిశీలనకు తీసుకెళ్తే వారిలో మరింత విజ్ఞానం పెరుగుతుందన్నారు. శ్రీవేంకటేశ్వర సర్వశ్రేయస్‌ట్రస్ట్, విద్యాదానం ట్రస్ట్, ప్రాణదానట్రస్ట్‌లపై టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒవీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్, బర్డ్ డైరెక్టర్ డాక్టర్ గూడూరు జగదీశ్, సిఎంఒ డాక్టర్ కుసుమకుమారి, పద్మావతిచిన్నపిల్లల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి, డిఇఒ వెంకటసునీల్,సిపిఆర్ఒ డాక్టర్‌తలారి రవితో కలసి గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో ఇఒ సింఘాల్ సమీక్షించారు.

టిటిడి విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సృజనాత్మక ఆలోచనల్లో లోపాలను సరిచేసేలా ప్రయోగశాలల ఏర్పాటు, నైపుణ్యాభివృద్ధికి నిపుణులతో శిక్షణ,అవసరమౌన మౌళిక సదుపాయాలు సమకూర్చాలని ఆదేశించారు. టిటిడి ఆస్పత్రుల్లో రోగులకు ఆస్పత్రుల వారీగా మందుల కొరత ఉన్న విషయాలను ,అవసరమైన మందులు సరఫరాచేసుకుని అందుబాటులో వుంచాలన్నారు. తిరుమలలోని వేంకటాద్రి వసతిసముదాయం(పిఎసి-5)లోఅవసరమైన వైద్యసేవలందించేందుకు సిబ్బందిని నియమించాలన్నారు.

## హిందూ ధర్మప్రచారాన్ని మరింత విస్తృతంగా జనాల్లోకి తీసుకెళ్లాలి

**- శ్రీవారిసేవా గ్రూప్‌ట్రైనర్లశిక్షణలో టిటిడి ఇఒ సింఘాల్**



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మప్రచారాన్ని మరింత విస్తృతంగా శ్రీవారిసేవకులు జనాల్లోకి తీసుకెళ్ళాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ సూచించారు. 2000వసంవత్సరంలో 200మంది సేవకులతో ప్రారంభమైన శ్రీవారి సేవ ప్రస్తుతం 17లక్షలుమందికి చేరుకోవడం గొప్ప విషయమన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా శ్రీవారి సేవను మరింత బలోపేతం చేయడంలో భాగంగా గ్రూప్ సూపర్‌వైజర్లకు ట్రైన్ ది ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు చెప్పారు. తిరుమలలోని శ్రీవారిసేవాసదన్ 2లో గ్రూప్ సూపర్‌వైజర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ,ఐఐఎం అహమ్మదాబాద్, ఏపి ప్రణాళిక విభాగం నిపుణులతో కలసి ఇఒ ఎకె సింఘాల్ పాల్గొని కీలకమైన విషయాలు తెలిపారు.ఈ శిక్షణలో తరగతి శిక్షణ ,క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా అధ్యయనం చేసిన అంశాలను గ్రూప్ సూపర్‌వైజర్లు తమ ప్రాంతాల్లోని శ్రీవారిసేవకులకు నేర్పించి వారిని ఉత్తమ సేవకులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఇఒ తెలిపారు.

## పేదప్రజలు ఆర్థికంగా ఎదగాలని సిఎం కృషి :మంత్రి బాలవీరాంజనేయస్వామి



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పేదప్రజలు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో సిఎం చంద్ర బాబు నాయుడు పి4 ప్రాజెక్ట్ అమలు చేస్తున్నారని రాష్ట్రమంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. ఇప్పటికే పరిశ్రమలు తీసుకువచ్చేందుకు విశాఖపట్నంలో చేపట్టిన కార్యక్రమం విజయవంతమైందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళేందుకు చంద్రబాబునాయుడు కృషికి తోడు దేవునిశక్తినివ్వాలని కోరినట్లు ఆయన తెలిపారు. స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన కుటుంబసభ్యులతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిటిడి ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత!


**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానంలో అంకితభావంతో, సేవానిరతితో కోట్లాదిమంది భక్తులకు ఇతోధిక సేవలందిస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం ప్రాధాన్యతచూపింది. ఇందులో భాగంగా టిటిడిలో పనిచేస్తున్న శాశ్వత ఉద్యోగులకు పెద్ద మొత్తంలో బీమా సదుపాయం కల్పించేందుకు కసరత్తుచేపట్టింది. ఈ బీమా కోసం ప్రధాన బ్యాంక్ భారతీయ స్టేట్ బ్యాంక్ ముందుకు వచ్చింది. టిటిడిలో దాదాపు 6,300మంది వరకు వివిధ హోదాల్లో శాశ్వత ఉద్యోగులు తిరుమల శ్రీవారి ఆలయం, వసతి కల్పన విభాగం, పరకామణి, అన్నప్రసాదం, ఉద్యానవనవిభాగం,ఆర్థికవిభాగం, దర్శన టిక్కెట్లు ,ఆర్జితం కార్యాలయం వంటి అనేక కీలక విభాగాలతోబాటు తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం, తిరుచానూరు, తిరుపతి, శ్రీనివాసమంగాపురం, అప్పలాయగుంటతోబాటు స్థానిక ఆలయాల్లోనూ, దేశంలోని అనేక ప్రాంతాల్లో టిటిడి కల్యాణమండపాలు, సమాచార కేంద్రాలు, శ్రీవారి ఆలయాల్లో వివిధ చోట్ల క్రిందిస్థాయి ఆఫీస్ సబార్డినేట్ నుండి డిప్యూటీ ఇఒ స్థాయి వరకు అధికారులు పనిచేస్తున్నారు. వీరందరికీ ఎస్‌బిఐతో టిటిడి బోర్డు, ఉన్నతాధికారులు కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఉద్యోగులకు కోటిరూపాయలు ఉచిత ప్రమాద బీమా, 50లక్షలు రూపాయల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ టాఫ్ అప్ సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఇప్పటికే ఇహెచ్ఎస్ పథకం క్రింద ఐదులక్షలు రూపాయల వరకు ఉచిత వైద్యసదుపాయాలు కల్పించాలనేది ఉద్యోగుల సంఘాల నేతల డిమాండ్. ఇప్పుడు టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆధ్వర్యంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం తీసుకున్న ఈ నిర్ణయాలతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం వారిలో మరింతగా అంకితభావ సేవలందించేందుకు దోహదపడుతుందని టిటిడి వర్గాల అభిప్రాయం.

## భగవంతుని ఆశీస్సులందుకున్నాం :శ్రీవారి సేవలో హైకోర్టు జడ్జి



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ వి.శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శన సమయంలో టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి ,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథంఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు : ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టీస్ సంజయ్‌కిషాకౌల్, మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా, రాష్ట్రవిద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్త, సినీసంగీత దర్శకుడు తమన్, నటుడు యశ్వీన్, యాంకర్ ఓంకార్ తదితరులు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకునిస్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు.

వార్త

మనకుగల శక్తిని బట్టి మనలను మనం అంచనా వేసుకుంటాం. మనం చేసిన పనులను బట్టి ఇతరులు మనలను అంచనా వేస్తారు.

-జేన్ పోర్టర్

# ఉచిత 'తంత్రం'పై ఆలోచించాలి..

అధికారంలో లేనప్పుడు ఉచితాల గురించి విమర్శించినవారే, తీరా అధికారంలోకివస్తే అదే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచితతంత్రాన్ని మొదలెట్టడం చూస్తూనే ఉన్నాం. ఎవరికి వారే ఆపద్ధర్మ మంత్రం పాటిస్తుంటారు. ఆపద్ధర్మానికి అయినా ఓటర్లకు ఆశ పెట్టి తాత్కాలిక లబ్ధిని సమకూర్చడం అంత మర్యాద కాదు. ఉచితాల పంపిణీ వలన జనంలో పేదరికం తగ్గిపోయిందని, అలాంటి తంత్రాలు వారిలో సోమరితనాన్ని పెంచుతుందని విమర్శలు చాలానే వచ్చాయి. అయినా ఎవరూ లక్ష్య పెట్టిన దాఖలాలు లేవు. రాజకీయాల్లో వాగ్దానాలు చేయడం పరిపాటి. అది ఆయా పార్టీల ఆలోచనా విధానాన్ని ప్రజలకు తెలియ చేసే ఉద్దేశ్యమే కనుక దానిని ఎవరూ తప్పు పట్టరు. ఎన్నికల సమయంలో ఉచితానుచితాలు మరచి ఎప్పటి కప్పుడు ఆకర్షణీయ పథకాలను గుప్పిస్తున్నారు. తాజాగా బీహార్‌లో ఏం జరిగిందో ఓటర్లకందరికీ ఎరుకే. తక్షణ ప్రయోజనం వచ్చే వ్యూహాన్ని వెలుగులోకి తెచ్చారు. అధికార పార్టీ లబ్ది పొందిన విషయం విదితమే.అప్పటికప్పుడు ఖర్చయ్యే తాత్కాలిక లబ్ది పేదవారికి ఎంతకాలం అక్కరకు వస్తాయో తెలియనిది కాదు. అంచనా వేసుకోవచ్చు. ముందు గుప్పించిన ధర్మ పన్నాలను పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడానికన్నట్లు ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కదు సరికదా, అత్యవసరంగా లాభపడేది పార్టీలు. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా కొడుతున్నాయి. మళ్ళీ అప్పులకు దేబిరించడంమామూలే. ఎప్పటికెయ్యది ప్రస్తుతమో అప్పటికది చాలునన్నట్లు వ్యవహరించడం ఏమాత్రం శ్రేయస్కరం కాదు. ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికనుఎవరూ పట్టించుకున్నట్లు లేదు. అత్యున్నత ధర్మాసనం వ్యాఖ్యానించారని కాదు కానీ ప్రజల బతుకులు బాగుపడే శాశ్వత ఆలోచన చేయడమే ప్రభుత్వ కర్తవ్యం కావాలి. ప్రస్తుత పరిస్థితులలో ఓటు కొనుక్కోకూడదు. ఓటు అమ్ముకోకూడదు అని చెబితే వినే వారెవరూ లేరు.ఉచితాల పంపిణీలపై రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి.ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలకి ఖజానా ఖాళీ అయిపోతోంది. దానిని నింపడానికి మళ్ళీ అప్పులు. ఈ పద్ధతి ఏ ప్రభుత్వానికీ మర్యాద కాదు.లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలు తున్నాయి. జీతాలు కూడా చెల్లించలేనప్పుడు మళ్లీ జనం నుంచే వసూలు చేయాలి. అంటే ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తూ, తీరా అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం, లేదా అప్పుడు వాటి చర్చల్లోకి దిగడం ఏ మాత్రం పద్ధతిగా లేదు. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించింది. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్, ఉచితంగా రాజ్యాంగ పరంగా ఇలాంటి వాటిపైనా ఆంక్షలు ఉండాలి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం మంచి పద్ధతి. ఆధునిక భారత దేశం అంధకార యుగంలోకి జారిపోతోందని ప్రధాని నరేంద్ర మోడీ ఒకానొక సందర్భంలో ఆందోళన వ్యక్తం చేసారు. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్‌ప్రెస్ వేలు, విమా నాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేమని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 2022జూలైలో యూపీలో బుందేల్ అండ్ ఎక్స్‌ప్రెస్ వేను ప్రారంభిస్తూ హెచ్చరించారు. ఆనాడు దీనిని అనేక రాజకీయపార్టీలు కూడావ్యతిరేకించాయి. మోడీకిసంక్షేమం పట్ల సానుకూల వైఖరి లేదని విమర్శించారు. కానీఎంతో విచిత్రంగా ఆ తర్వాత ఏడాది మధ్యప్రదేశ్‌లో లాక్షీ మోహనా పథకం క్రింద మహిళలకు నెలకు రూ.1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ.3వేల వరకు పెంచుతామని భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. మొన్న మహారాష్ట్రలో కూడా ఇదేవిధంగా ఇలాంటి పథకాన్నే ప్రకటించారు. గెలిచి బయటపడ్డారు.నిన్న మొన్నటి బీహారు ఎన్నికల్లో కూడా ఇదే జరిగింది. ఎన్నికల ముందే పంచి పెట్టేశారు. పైగాప్రభుత్వపరంగా ముందే తాయిలాలు విసిరేశారు. అంతకు ముందు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూడా అంతే చేసింది.దీన్నిబట్టి ఉచితాలను వ్యతిరేకించినవారే సమయానుకూలంగా వాటిని అనుమతించగలరని అర్థం చేసుకోవచ్చు. దాని మహత్యం అలాంటిది. నగదు బదిలీల వల్ల ప్రజల విని యోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది.అయితే ఉచిత మంత్రం అన్నిసార్లూ అందరికీ ఉపయోగపడదన్నది నిన్న మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జగన్ వంటి వారి ఓటమిని ఆపలేకపోయాయి.అందుకే అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ఉచితాల విషయమై రాజ్యాంగపరంగా నిషేధాలు విధించడం అవసరమేమో ఆలోచించాలి. రెండు రోజులక్రితం రాజకీయాల్లో ఉచితాల సంస్కృతిని మాజీ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తప్పు పట్టారు. అవి భారతదేశ ఆర్థిక పరిస్థితిని ఆందోళనకర స్థాయికి తీసుకెళ్తాయని అన్నారు. తక్షణం వాటిని నివారించాలని ఈ బాధ్యతను కేంద్రప్రభుత్వమే తీసుకోవాలని కోరారు. ఒకసారి ఉచిత పథకాలు ప్రవేశ పెట్టాక వాటిని సమీక్షించుకునేందుకు ఏ ప్రభుత్వానికి ధైర్యం ఉండదు. ఇలాంటి పరిస్థితులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించుకుని నిర్దిష్ట ప్రయోజనాలు మేరకే వాటిని కొనసాగిస్తే దేశానికి మేలు జరుగుతుంది.

మహామేధస్సు అనేదేదీ లేదు. మహా మేధస్సు అంటే శ్రమ, నైపుణ్యాల సమాహారమే.



లియో టాల్‌స్టాయ్

మిడిమిడి జ్ఞానం ఉన్నవారు ప్రతి విషయాన్ని వివరిస్తారు. వాళ్లదేన్నీ చూసీ ఆశ్చర్యపోరు.



బైరన్

## ప్రజావాక్కు



### గిడ్డంగులు ఏర్పాటు చేయాలి

దేశంలో రైతుపండించిన ధాన్యానికిఉత్పత్తులకు మార్కెట్ లోకి వెళ్లేవరకు సంశయంగా ఉంటున్నది. అకాల వర్షాలు మన దేశ రైతుకు ఒకశాపంగా మారుతున్నవి. పండించిన ధాన్యాన్ని సురక్షితంగా భద్రంగా నిలువ చేయుటకు సరియైన గిడ్డంగులు ఏర్పాటు చేయడంలేదు.ఫలితంగా రైతు బ్రతుకు గాలిలో దీపంగా మారుతున్నది.లక్షలు పెట్టి పండించిన పంటలఫలితం అందకపోవడంవలన రైతు బ్రతుకు చిద్రంగా మారుతున్నది. దేశానికి అన్నం పెడుతున్న రైతుకు సరైన వసతులు కల్పించకపోవడం వలన ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. అన్నిరాజకీయ పార్టీ నాయకులు అధికారులురైతుల గురించిఎన్నెన్నో కట్టుకథలు చెబుతుంటారు. కానీ ఆచరణలో శూన్యం. క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వవలసిందే అత్యంత ఆధునిక స్టేడియాలు ఇతరత్రా వసతులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.

- దండంరాజ రాంచందర్ రావు, హైదరాబాద్

### ఓవర్ బ్రిడ్జి తిప్పలు

గత నెలలో గుంటూరు మార్కెట్ సెంటర్, శంకర్ విలాస్ సెంటర్‌ను కలిపే ఓవర్‌బ్రిడ్జిని శిథిలావస్థకి చేరిందని కూల్చేశారు.అధికారులు ఏవో కొన్నిప్రత్యామ్నాయ మార్గాలు చూపినా విద్యా, వైద్యం వంటి అత్యవసర పనులపై వెళ్ళే వారికి చాలా సమయంపడుతుంది. ఇది గుంటూరులో ముఖ్య కూడలి. మరో వైపు కొత్త బ్రిడ్జి నిర్మాణానికి సంవత్సరం పడుతుందో రెండు సంవత్సరాలు పడతాయోతెలియదు.ఈమధ్య ఆధునికటెక్నాలజీ సాయంతో వారం, తేలికపాటి ఇళ్లని నిర్మిస్తున్నట్లు తెలిసింది. అదే టెక్నాలజీతో ద్విచక్రవాహనాలు,ఆటోల వంటి తేలికపాటి వాహనాలు వెళ్ళే విధంగా ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి.

- తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

### ఉచిత న్యాయ సేవలు అందించాలి

వికలాంగులకు ఉచిత న్యాయ సేవలు అందించవలసిన అవసరం ఉంది. వికలాంగులకు సంబంధించిన భూమి సమస్యలు. అప్పుకాగితాల సమస్యలు. ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న వికలాంగుల పెండింగ్‌దరఖాస్తులు. వికలాంగులకు సంబంధించిన కుటుంబసమస్యల పరిష్కారం కోసంఉచిత న్యాయసహాయం అవసరం. తెలంగాణా రాష్ట్రంలో40లక్షలకు పైగావికలాంగులున్నారు.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### సంచార్ సాథీ తోడు గానా? నీడ గానా?

కేంద్రప్రభుత్వం సంచార్ సాథీయాప్‌ని అన్నిఫోన్లలో తప్పనిసరిగా ఇన్‌స్టాల్ అయి ఉండేలా తయారీదారులకు ఆదేశాలు జారీ చేసింది. ఆ యాప్‌తో ఫోన్ ద్వారా జరిగే సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించడంతోబాటు, సకాలంలో అడ్డుకొనే అవకాశం ఉంటుందని చెప్తోంది.కొన్న ఫోన్ అసలా,నకిలీయా తెలుసుకోవడం,పోతే బ్లాక్‌చెయ్యడం సులువని,అందుకొనే ఫోన్ కాల్స్ మోసపూరితం అని గుర్తించి హెచ్చరించే వీలుంటుందని చెప్తోంది. ఆ యాప్ ద్వారాఏడు లక్షలఫోన్ల ఉనికి తెలిసిందని, లక్షలాది తప్పుడు కనెక్షన్లను రద్దు చేయడం జరిగిందని, కనుక ఆ యాప్‌ని రానున్న కాలంలో అన్ని ఫోన్లలో తప్పనిసరి చేస్తే మేలు జరుగుతుందని చెప్తోంది. ఈ ప్రకటన వినగానే ప్రతి పక్షాలు,కొన్నిసాంకేతిక పరిజ్ఞానం ఉన్నసంస్థలు ఆందోళన వెలిబుచ్చాయి. ఇలా ఒక యాప్‌ని ఫోన్‌లో తప్పనిసరి చేయడంలో ప్రభుత్వానికి వేరే ఉద్దేశాలున్నాయని అంటున్నాయి.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### స్టడీ అవర్స్ పెట్టాలి

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ విద్యాశాఖలో పని చేస్తున్న మంచి ఉపాధ్యాయులను అభినందించడం వారి సంస్కారాన్ని తెలియజేస్తున్నది.వారిని ప్రోత్సహిస్తూ ఉన్నారు. పదవ తరగతి విద్యార్థుల పరీక్షలనుదృష్టిలో పెట్టుకొని సెలవు దినాలలో ముఖ్యంగా ఆదివారాలలో స్టడీ అవర్స్ పేరుతో రోజుకు రెండు సబ్జెక్టులు చొప్పున విద్యార్థిని విద్యార్థులను చక్కటి పర్యవేక్షణలో చదివించాలని చూడటం చాలా మంచి నిర్ణయమే కానీ పదవ తరగతి వంద రోజుల ప్రణాళికలో ఉదయం ఎనిమిది నుండి సాయంత్రం ఐదు వరకువిద్యార్థులకు స్టడీ అవర్స్‌తో రోజుకు నాలుగు సబ్జెక్టులు నిర్వహించమంటూ విద్యాశాఖ ఉన్నతాధికారులు నిర్ణయం చేసే ఉన్నారు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### అతివలకు ఆర్థిక చేయూత

సమాజంలో మహిళల స్థానం మరింత బలపడాలంటే ఆర్థిక రంగంలోవారికి దృఢమైన చేయూత అవసరం.ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు పథకాలు మహిళల జీవన ప్రమాణాలను మెరుగు పరచడమే కాదు,వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయి.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలుఉపాధి,స్వయంఉపాధి అవకాశాలు పొందుతున్న తీరు పరిశీలిస్తే ఆర్థిక ఆత్మనిర్భరతకు ఇది ముఖ్యమైన అడుగు.

-తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

మనవి: ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# నైపుణ్య యువతే దేశానికి భవిత!

*ఏటా దాదాపు 1.1 కోట్ల దేశీయ యువత కొత్తగా ఉద్యోగాల వెతుకులాట మొదలుపెడుతుండగా, వారిలోసగం మంది తగిన నైపుణ్యాలు లేనేలేవు. మరోవైపు తమ సంస్థలలో పని చేయటానికి మెరుగైన మానవ వనరులు దొరకటం లేదంటూ ప్రముఖ సంస్థలు వాపోతున్నాయి. ఈ అగాధాన్ని పూడ్చడమే ఇప్పుడు దేశం ముందున్న అతిపెద్ద సవాలు! మన కార్మిక శక్తిలో 92 శాతానికిపైగా అసంఘటిత రంగంలో ఉండగా, 8 శాతం మంది మాత్రమే సంఘటిత రంగంలో సేవలందిస్తున్నారు. ఈ రెండు వ్యవస్థల అవసరాలు పూర్తిగా భిన్నమైనవే అయినా, యువతకు నైపుణ్యాలను అందించి, వారిని నిలకడగల ఉపాధిబాట పట్టించటం అవసరం. మనదేశంలో బెంగాల్, కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఏపీలలో యువ జనాభా తగ్గుతుండగా, రాజస్థాన్, బీహార్, యూపీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో యువ జనాభా ఎక్కువగాఉంది. అయితే ఉత్తరాది యువత సాంకేతిక విద్యలేక సంప్రదాయ వృత్తుల్లో ఉండిపోతుండగా, దక్షిణాది వారు టెక్ నైపుణ్యాలను అందిపుచ్చుకుని విదేశీ అవకాశాలను పొందే దిశగా అడుగులువేస్తున్నారు. ఈ లోపాన్ని సరిదిద్దితే కాస్త ఆలస్యంగానైనా ఈ తేడాను సరిచేయవచ్చు.*

కోడూరు సాల్మన్ రాజు

ఏ దేశానికైనా నైపుణ్యాలతో కూడిన యువత ప్రధాన బలం. ప్రపంచంలో అత్యధిక యువజనాభా గల దేశం మనదే. ప్రపంచ యువ జనాభా 180 కోట్లుగా ఉంటే 28 శాతం వాటా మనదే. మరి మన యువతలో ఉండాల్సినంత ఉత్తేజం. ఉత్సాహం ఉన్నాయా? అంటే డౌటే. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పమున్న యువత ఈ దేశానికి అవసరం. నా నమ్మకం, ఆశ అంతా నా యువతపైనే అని స్వామి వివేకానంద చెప్పిన మాటలు ముమ్మాటికీ అక్షర సత్యాలు. ప్రశ్న ఆయుధం కావాలి. ఏ ఉద్యమం విజయవంతం కావాలన్నా, ఏ ప్రాజెక్టు పట్టాలెక్కాలన్నా యువత క్రియాశీల భాగస్వామ్యం అవసరం. ఇటీవల ప్రపంచవ్యాప్తంగా యువతలో పెరుగుతోన్న అసంతృప్తి అంశం మీద సర్వే చేసిన ఒక అంతర్జాతీయమీడియా సంస్థ తన నివేదికను వెల్లడించింది. రాబోయే రోజుల్లో వచ్చే తిరుగుబాట్లలో చురుగ్గా పాల్గొంటారా..? అనే ప్రశ్నను 35 దేశాల్లోని 18-34 ఏళ్ల మధ్య వయసున్న 5.8 లక్షలమందిని అడగగా వారిలో సగానికి పైగా అవుననటం ప్రపంచ యువత అసంతృప్తికి నిదర్శనం. అందరికీ మెరుగైన విద్య, ఉపాధి, సమాజంలో సమాన అవకాశాలు లేకపోవటమే ఈ దుస్థితికి కారణమని ఆ నివేదిక వాపోయింది. మన చుట్టూ జరుగుతోన్న వాస్తవ పరిస్థితులను గుర్తించడంలో ఏమాత్రం ఏమరుపాటు వహించినా ఒక తరంఅభివృద్ధి ప్రమాదంలో పడుతుంది. యువశక్తి దేశాభ్యుదయానికి జీవనాడి. ఆ తరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనఅందరిపై ఉంది.ఇక మనదేశంలో 15-29 ఏళ్ల మధ్య వయస్కులను యువతగా పరిగణిస్తున్నాం. స్థూల దేశీ యోత్పత్తిలో వీరి వాటా 34శాతంగా ఉంది. యువ జనాభాపరంగా భారత్‌ను మరే దేశమూ అందుకోలేదనే మాటలు.. ఒకవైపు సంతోషాన్ని, మరోవైపు బాధనీ కలగజేస్తున్నాయి. పనిచేయగల వయసులో ఉన్న యువత ఉండటం సంతోషానికి కారణమైతే మనదేశంలోని యువతకు తగిన నైపుణ్యాలు లేవనే వాస్తవం బాధ పెడుతోంది. దేశంలో డిగ్రీ చదివిన వారిలో 35.2శాతం, పీజీ పట్టా పుచ్చుకున్నవారిలో 36.2శాతం, సంప్రదాయ వృత్తి విద్యా కోర్సులను అభ్యసించినవారిలో 33 శాతం మంది నిరుద్యోగులుగా మిగిలిపోవటం లేదా తమ చదువుకు తగని చిన్నాచితకా కొలువులతో జీవితాలను నెట్టుకొస్తున్నారు. ఇక పురుషులతో పోల్చితే యువతుల్లో చాలా ఎక్కువగా ఉంది. దేశ జనాభాలో 48శాతం వాటా మహిళలదే అయినా కార్మిక శక్తిలో వారి భాగస్వామ్యం 20 శాతమే! మహిళలకు అనువైన ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వాల వైఫల్యం, పురుషాధిక్య భావజాలం, మెరుగైనరవాణా సదుపాయాలు లేకపోవటం, పిల్లల బాధ్యత తల్లిదేననే ధోరణి దేశంలో మహిళాశక్తికి సమానావకాశాలను దూరంచేస్తున్నాయి. ఏటా దాదాపు 1.1 కోట్ల దేశీయ యువత కొత్తగా ఉద్యోగాల వెతుకులాట మొదలుపెడుతుండగా, వారిలోసగం మంది తగిన నైపుణ్యాలు లేనేలేవు. మరోవైపు తమ సంస్థలలో పనిచేయటానికి మెరుగైన మానవ వనరులు దొరకటం లేదంటూ ప్రముఖ సంస్థలు వాపోతున్నాయి. ఈ అగాధాన్ని పూడ్చడమే ఇప్పుడు దేశం ముందున్న అతిపెద్ద



సవాలు! మన కార్మిక శక్తిలో 92శాతానికిపైగా అసంఘటిత రంగంలో ఉండగా, 8 శాతం మంది మాత్రమే సంఘటిత రంగంలో సేవలందిస్తున్నారు. ఈ రెండు వ్యవస్థల అవసరాలు పూర్తిగా భిన్నమైనవే అయినా, యువతకు నైపుణ్యాలను అందించి, వారిని నిలకడగల ఉపాధి బాట పట్టించటం అవసరం. మనదేశంలో బెంగాల్, కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఏపీలలో యువ జనాభా తగ్గుతుండగా, రాజస్థాన్, బీహార్, యూపీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో యువ జనాభా ఎక్కువగాఉంది. అయితే ఉత్తరాది యువత సాంకేతిక విద్యలేక సంప్రదాయ వృత్తుల్లో ఉండిపోతుండగా, దక్షిణాది వారు టెక్ నైపుణ్యాలను అందిపుచ్చుకుని విదేశీ అవకాశాలను పొందే దిశగా అడుగులువేస్తున్నారు.ఈ లోపాన్ని సరిదిద్దితే కాస్త ఆలస్యంగానైనా ఈ తేడాను సరిచేయవచ్చు. దేశంలో 2022 నాటికి 40కోట్ల యువతకునైపుణ్య శిక్షణనిచ్చి, భిన్న రంగాల్లో వారిని తిరుగులేని మానవ వనరులుగా మలచే లక్ష్యంతో 2015లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 'నైపుణ్య భారత్' ప్రోగ్రాం ఆశించిన ప్రయోజనాలను సాధించలేకపోయింది. 2016లో ప్రారంభమైన 'స్టార్టప్ ఇండియా' అత్యధిక సంఖ్యలో అంకుర సంస్థలున్న మూడో దేశంగా భారత్‌ను మార్చినా స్టార్టప్లకు కావలసిన సదుపాయాలను, అనువైన వాతావరణాన్ని కల్పించలేకపోయింది. 94 శాతానికి పైగా స్టార్టప్ల నిధుల కొరతతో ఆరంభమైన ఏడాదిలోపే మూతబడుతున్నాయి. మరోవైపు ప్రతిభావంతులైన సాఫ్ట్వేర్లు విదేశీ ఉద్యోగాలకు పోవటం వల్ల ఏటా దేశానికి భారీగా నష్టం కలుగుతోంది. ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని, నిరుద్యోగ యువత ఆకాంక్షలను నెరవేర్చేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి నడుం బిగించారు. రాష్ట్రంలోని యువత సాంకేతిక నైపుణ్యాలు పెంచుకుని ప్రపంచంతో పోటీ పడాలని, ఉన్నత స్థానాల్లో స్థిరపడాలనే లక్ష్యంతోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేశారు. గాంధీ స్ఫూర్తితో ఈ వర్సిటీ ఏర్పాటు చేశామని లక్షల మంది యువతకు నైపుణ్యాలను అందించి వారికి కొలువులు కల్పించటమే దీని లక్ష్యమని ప్రకటించారు. ఈ వర్సిటీలో 17 కోర్సులుంటా యని, ఈ ఏడాది అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా(ఆస్కి)లో ఆరు కోర్సులలో 2 వేల మందికి నైపుణ్య శిక్షణనిచ్చేందుకు ఏర్పాటు జరుగుతున్నాయి. అవసరమైతే ఎస్సీ, ఎస్టీ,ఓబీసీ పిల్లలకు బోధన రుసుం రీయింబర్స్ చేయటం, ట్రైనింగ్ పూర్తయిన వారికి కొలువులిచ్చేందుకు కొన్ని కంపెనీలున్నాయన్నారు. దేశంలో డిగ్రీ చదివిన వారిలో 35.2శాతం, పీజీ పట్టా పుచ్చుకున్న వారిలో 36.2శాతం, సంప్రదాయ కోర్సులను అభ్యసించినవారిలో 33 శాతం మంది నిరుద్యోగులుగా మిగిలిపోవటం లేదా తమ చదువుకు తగని కొలువులతో జీవితాలను నెట్టుకొస్తున్నారు. ఇక పురుషులతో పోల్చితే యువతుల్లో చాలా ఎక్కువగా ఉంది. దేశ జనాభాలో 48శాతం వాటా మహిళలదే అయినా కార్మిక శక్తిలో వారి భాగస్వామ్యం 20 శాతమే! తెలంగాణ యానిమేషన్ అసోసియేషన్ ముందుకు రావటం విశేషం. ముచ్చర్ల సమీపంలో వర్సిటీ మెయిన్ క్యాంపస్ ఉన్నప్పటికీ, రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని 6 ప్రాంతాల్లో దీనికి అను బంధంగా క్యాంపస్‌ల ఏర్పాటుకు సర్కారు రెడీ అవుతోంది. ఇంత పెద్ద దేశంలో కేవలం ఢిల్లీ, హర్యానా, తెలంగాణ తప్ప మరో రాష్ట్రంలో స్కిల్ వర్సిటీలు లేకపోవటందురదృష్టకరం. ఏది ఏమైనా తెలంగాణ ప్రభుత్వ చొరవను ప్రశంసించాలి. ప్రభుత్వం చేపట్టిన ఈ స్కిల్ యూనివర్సిటీ రాబోయే రోజులలో నైపుణ్యాల శిక్షణలో దేశానికే దిశానిర్దేశం చేయాలని అందరం ఆకాంక్షిద్దాం. ●

# సంస్కృతి, సంప్రదాయాలే భారతీయ హృదయం

డా. చిటికెన కిరణ్ కుమార్

భారతదేశం అనేది ఒక గాన సమూహంలా ఉంటుంది ప్రతి రాష్ట్రం, ప్రతి సంస్కృతి తన స్వరం జోడిస్తుంది. తమిళనాడులో భరతనాట్యం, పంజాబ్‌లో భాంగ్రా, ఒడిశాలో ఒడిసి, ఆంధ్రలో కూచిపూడి ఇవన్నీ భారత హృదయంలో మిళితమైన నాట్య నాదాలు. మన సంస్కృతులు భిన్నమైనా, ఆత్మ మాత్రం ఒక్కటే.మనసుకు ఆనందం పంచే భారతీయత. భారతదేశం పేరు వినగానే మనసులో ఒక చిలిపి వెలుగు జ్వలిస్తుంది. ఈ నేలపై అడుగు పెట్టిన ప్రతి వాడికి ఏదో ఒక కోణంలో మనసు ముడుచుకునే శాంతి తాకిడి కలుగుతుంది. ఎందుకంటే ఇక్కడి మట్టిలో సాంస్కృతిక సుగంధం నిండి ఉంది. ప్రతి గాలి తాకిడిలోనూ, ప్రతి జాతరలోనూ, ప్రతి పండుగలోనూ మనిషి మనసు అద్దంలా ప్రతిబింబించే జీవన రంగులు దాగిఉన్నాయి.భారతదేశం ఒక దేశం మాత్రమే కాదు, అది జీవన విధానాల కలయిక. ఉత్తరంలో హిమాలయాల మేడల నుంచి దక్షిణంలో సముద్రపు అలల వరకు ప్రతిప్రాంతం తనదైన సంస్కృతి,భాష, ఆచారాలను మోస్తూ సాగుతుంది. ఇక్కడి ప్రతి భాష ఒక సంగీతం లాంటిది, ప్రతి ఆచారం ఒక కవిత్వం లాంటిది. ఇక్కడ మనిషి ప్రకృతితో మమేకమై జీవిస్తాడు. పండగలలో పూలు, పళ్ళు, ఆకులు ఉపయోగించడం కూడా ప్రకృతిని గౌరవించే మనసుకే సంకేతం. సూర్యుడిని ప్రార్థించడం, గంగానది వద్ద దీపాలు వెలిగించడం, చిగురుటాకులా పచ్చని జీవన విలువలు ఇవన్నీ మన మట్టిలోనే పుట్టినవే.ప్రతి రాష్ట్రం ఒక రంగురంగుల చిత్రపటం లాంటిది. తమిళనాడులోని భరతనాట్యం, కేరళలో కతకళి, పంజాబ్‌లో భాంగ్రా, అస్సాంలో బిహు ఇవన్నీ మన భారతాత్మకు రూపాలు. తెలుగు నేలలో ఉగాది పచ్చడి తినే ఆనందం ఎంత, అదే ఆనందం ఉత్తరంలో హోలీ రంగులు చల్లే ఉత్సాహంలో కనిపిస్తుంది. ప్రతి సంప్రదాయమూ, ప్రతి ఆచారమూ మనిషి ఒకటే, రూపాలు మారినా భావం ఒక్కటే అని చెబుతుంది. ఈదేశం సాంస్కృతికంగా విభిన్నమైనా, మనసులుగా ఏకమైనది. పండగలు వేరు అయినా ఆనందం మాత్రం ఒకటే. దుస్తులు వేరు అయినా మనసు మాత్రం మనదే. ఈ అందమే భారతదేశాన్ని ప్రపంచంలో ప్రత్యేకంగా నిలబెడుతోంది. కాలం మారినా భారత సంస్కృతి మారలేదు. మారినది రూపం మాత్రమే. ఆధునికత రాగంలోనూ సంప్రదాయం తాళాన్ని కోల్పోలేదు. ఈ రెండు కలిసిపోయి నేటి భారత జీవన గీతాన్ని పాడుతున్నాయి.యువత కొత్త మార్గాలు వెతుకుతున్నా, తమ మూలాలను మరవడం లేదు. ఇదే ఈ దేశ బలం మార్పును ఆహ్వానిస్తూ, మూలాలను మర్చిపోని సంస్కారం. ఈ నేల మనకు చెప్పే పాఠం ఒక్కటే విభిన్నత్వంలో ఏకత్వమే నిజమైన భారతీయత. మనం భిన్నంగా కనిపించినా, మన హృదయ స్పందన ఒకటే. ఈ బంధమే మనల్ని ఒకటిగా ఉంచుతుంది. ఈ స్నేహమేమన సంస్కృతికి స్ఫూర్తి. భారతదేశం అనేది కేవలం భూభాగం కాదు, అది అనుభూతుల అల్లిక. ప్రతి రాష్ట్రం ఒక రాగం, ప్రతి పద్ధతి ఒక తాళం. ఈ దేశం మొత్తం ఒక సంగీత సమ్మేళనం లాంటిది. విభిన్న భాషలు, వర్ణాలు, దుస్తులు, వంటకాలు ఉన్నప్పటికీ వాటన్నింటి వెనుక ఒకే తాత్పర్యం ఉంది. మానవత్వం, సఖ్యత, పరస్పర గౌరవం. తూర్పున సూర్యుడు మొదట ఉదయిస్తే,పశ్చిమం సాయంత్రపు రంగులతో చిగురుస్తుంది. ఈ భిన్నతలు మన దేశానికే అందం. తెలంగాణలోని బతుకమ్మ పూలవేడుకలలో కనిపించేమహిళా సౌందర్యం, కేరళలోని ఓనం పండుగలో కనిపించే కుటుంబ సఖ్యత, గుజరాత్‌లో గర్బా నృత్యాలలో కనిపించే ఉత్సాహం ఇవన్నీ ఒకదానితో ఒకటి మమేకమై భారతీయతను నింపుతున్నాయి. ఒక రాష్ట్రపు ఆచారం మరొక రాష్ట్రంలో కొత్త రూపంలో పుట్టి సజీవమవుతుంది. భారతదేశం అనేది కేవలం భూభాగం కాదు, అది మనసుల తంతి. ఈ నేలపై పుట్టిన ప్రతి ఆచారం మనిషి హృదయంలోని మంచితనానికి ప్రతిరూపం. ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి సాంప్రదాయం చేరినప్పుడు అది రూపం మార్చుకున్నా, భావం మాత్రం అదే ఉంటుంది.పరస్పర గౌరవం, పరస్పర ప్రేమ.అదే ఈ నేలగొప్పతనం. ప్రతి రాష్ట్రం ఒక పాఠశాల, ప్రతి పద్ధతి ఒక గురువు. పసిడి మట్టిలో పండే పంటలోనూ, పండగ వెలుగుల్లోనూ మనిషి శ్రమకు గౌరవం కనిపిస్తుంది. మన దేశ సంస్కృతి నేను అనే భావాన్ని కాకుండా మనం అనే జీవన పంథాను నేర్పింది. ఈ మనస్తత్వమే భారతీయతకు మూలాధారం. కాలం మారినప్పటికీ మన ఆచారాలు నిలకడగా నిలిచాయి. అవి బంధాలను కాపాడే తాడు లాంటివి. ప్రతి పండుగ వెనుక ఉన్నది ఒక కరుణ భావం. ప్రతి నృత్యం వెనుక ఉన్నది ఒక భక్తి నిబద్ధత. ఇవన్నీ కలసి మన దేశాన్ని జీవించించే హృదయమై ఉన్నాయి. భారత సాంస్కృతిక సంపదలో కొత్త తరం అడుగులు వేస్తోంది. సాంకేతికత వచ్చి దానిని దూరం చేయలేదు, మరింత దగ్గర చేసింది. పాత పద్ధతులలో కొత్త ప్రాణం నింపిన యువత, ఈ సంస్కృతిని కాలాతీతంగా మార్చింది. మన సంస్కృతి ఇప్పుడు కేవలం జ్ఞాపకం కాదు. అది ప్రతీ రోజు మన ఊపిరిలోనూ, మన కర్మల్లోనూ జీవిస్తోంది. మనసు కలవడానికి మతం అవసరం లేదు, మమకారం చాలు. ఒకరి పండుగలో మరొకరు పాలు పంచుకోవడం, ఒకరి భాషను మరొకరు గౌరవించడం, ఒకరి ఆనందంలో మరొకరు పాల్గొనడం ఇవే మన భారతం అసలైన రూపం. భారతీయత అనేది మాటల్లో చెప్పే గర్వం కాదు, మనలో నాటుకుపోయిన జీవన విలువ. ●

# నాణ్యమైన నేలలే ఆర్థిక వ్యవస్థకు మూలాధారం

డి జయరాం

ప్రపంచ ఆహార భద్రతపై ప్రతి సంవత్సరం అంతర్జాతీయ నివేదికలు హెచ్చరిస్తున్నా, మన వ్యవసాయ నేల ఆరోగ్యంపై మనం తీసుకుంటున్న చర్యలు సరిపోవడం లేదు. 2050 నాటికి ఆహార ఉత్పత్తిని 60 శాతం పెంచాల్సిన అనివార్యత మన ముందు ఉంది. అయితే, నేటికీ మనం తినే ఆహారంలో 95 శాతానికి మూలమైన భూమిని కేవలం ఒక వనరుగా చూడటంలో విఫలమవుతున్నాం. సుస్థిర భూసార నిర్వహణ ద్వారా మనం ఇంతకంటే ఎక్కువ ఆహారాన్ని ఉత్పత్తి చేయగలం అన్నది కేవలం ఒక గణాంకం కాదు, మనందరిపై ఉన్న సామాజిక బాధ్యత. నేల అంటే కేవలం మట్టి కాదు, ఒక జీవ వ్యవస్థ. వ్యవసాయ నేలను కేవలం పంటలు పండించే పైపొర మట్టిగా మనం భావించడం ఆపాలి. ఇది మొక్కలకు ఆధారాన్ని ఇచ్చే ఒక గట్టి పునాది మాత్రమే కాదు. వానపాములు, కోట్లాది సూక్ష్మజీవులు నివసించే ఒక సజీవ పర్యావరణ వ్యవస్థ. ఈ జీవరాశులే చనిపోయిన సేంద్రియ పదార్థాలను కుళ్లబెట్టి, నేలకు సారవంతాన్ని పెంచుతాయి. మనమందరం తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే, ఒక ఆరోగ్యకరమైన నేల లేకపోతే మంచి పంట దిగుబడి అసాధ్యం. మొక్కలకు అవసరమైన 15 రకాల పోషకాలను అందించే ఈ తల్లి లాంటి భూమిని మనం నిస్సత్తువగా మారనివ్వడం నిజంగా మన దురదృష్టం. ఆరోగ్యకరమైన నేలలు లేకపోతే, సుస్థిర ఆహార వ్యవస్థల నిర్మాణం కేవలం కలగానే మిగిలిపోతుంది. ప్రపంచ బ్యాంకు నివేదికలు ఏం చెబుతున్నా, మన దేశంలో సాగుకు అనువైన భూమి 51.8 శాతం అనేది ఎక్కువగా ఉన్నప్పటికీ, పెరుగుతున్న జనాభా కారణంగా తలసరి సాగు భూమి విస్తీర్ణం తగ్గుతుండటం ఆందోళన కలిగిస్తుంది. అత్యంత సారవంతమైన ఒండ్రు నేలలు మన వ్యవసాయానికి పట్టుకొమ్మలు. కానీ, నేడు మన దేశ నేలల్లో నత్రజని, భాస్వరం, జింక్ వంటి ముఖ్యమైన పోషకాల లోపం తాండవిస్తోంది. దీనికి ప్రధాన కారణం ఏంటంటే, రైతులు అసమతుల్య ఎరువుల వాడకం, కేవలం దిగుబడిపై దృష్టి సారించడం. ఈ అశ్రద్ధ నేల ఆరోగ్యాన్ని మరింత దెబ్బతీస్తుంది. 1990లలో పొటాషియం లోపం, 2000లో సల్ఫర్ లోపం వంటి సమస్యలు ఒక్కొక్కటిగా తెరపైకి వస్తున్నాయంటే, నేల ఆరోగ్యంపై విధాన నిర్ణేతలు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించారో అర్థమవుతోంది. నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ చెప్పినట్లుగా, హెక్టారుకు 15.35 టన్నుల పోషకాలు కోల్పోతున్నామంటే, మనం ప్రతి సంవత్సరం మన భవిష్యత్తును కోల్పోతున్నట్లే. అడవుల నరికివేత, అస్తవ్యస్తమైన సేద్యపు



పద్ధతుల కారణంగా సారవంతమైన పైపొర గాలికి, నీటికి కొట్టుకుపోతోంది. అతిగా పశువులను మేపడం, వాతావరణ మార్పుల వలన సారవంతమైన నేల ఉత్పాదకత కోల్పోయి ఎడారీకరణ జరుగుతోంది. దీనిని కేవలం ప్రకృతి వైపరీత్యంగా భావించడం సరికాదు, ఇది మన మానవ తప్పిదం. నేలకు బలం ఇచ్చే సేంద్రియ కార్బన్ ప్రమాదకర స్థాయిలో తగ్గడం మన నేలల గుండె బలాన్ని కోల్పోవడమే. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులను ఇష్టం వచ్చినట్లుగా వాడటం వలన నేలలు కలుషితమై పోషకాల సమతుల్యత దెబ్బతింటోంది. అతిగా నీటిపారుదల చేయడం వలన నేలలు ఉప్పగా, క్షారంగా మారి పంటలు పండించడానికి కష్టంగా మారుతున్నాయి. నీటి పారుదల సరిగా లేనిచోట నీరు నిలిచిపోయి, మొక్కల వేర్లు చనిపోవడం చూస్తుంటే, మన నీటి యాజమాన్యం ఎంత నాసిరకంగా ఉందో అర్థమవుతోంది. చిన్న కమతాల రైతులు సాంకేతికతను అందుకోలేకపోవడం, నేల పరీక్షలు చేయించుకోకపోవడం,పంట అవశేషాలను తగులబెట్టడం వంటి పద్ధతులపై అవగాహన లేకపోవడం సామాజిక వైఫల్యం. కేవలం రెండు లేదా మూడు సెంటీమీటర్ల మట్టిని ఉత్పత్తిచేయడానికి వేల సంవత్సరాలు పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.ఈ వాస్తవం మనందరినీ ఆత్మపరిశీలన చేసుకునేలా చేయాలి. ఈ సవాళ్లను అధిగమించడానికి, మనం కేవలం సాంకేతికతపై ఆధారపడకుండా, మనసు పెట్టి సుస్థిర వ్యవసాయ పద్ధతులను అనుసరించాలి. నేల కోత సమస్యను తగ్గించడానికి అడవులను పెంచడం, గట్ల నిర్మాణం వంటి పద్ధతులను మనం జాతీయ ఉద్యమంలా చేపట్టాలి. సేంద్రియ కార్బన్ కొరతను తీర్చడానికి పంట అవశేషాలను తగులబెట్టకుండా నేలలోనే కలిపేయాలి. పశువుల ఎరువు, జీవామృతంవంటి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి. ప్రభుత్వం ఇచ్చే నేల ఆరోగ్య కార్డులను తప్పనిసరి చేసి, దాని ఆధారంగానే రైతులు ఎరువులు వాడేలా కఠిన నిబంధనలు పెట్టాలి. అప్పుడే పోషకాల అసమతుల్యత తగ్గుతుంది. నీటి యాజమాన్య సమస్యల పరిష్కారానికి బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి నీటిని ఆదా చేసే పద్ధతులను యుద్ధప్రాతిపదికన అమలు చేయాలి. చిన్న రైతులను సంఘాలుగా ఏకం చేసి, వారికి నిరంతరంగా శిక్షణ ఇవ్వడం ద్వారానే మార్పు సాధ్యమవుతుంది. మన వ్యవసాయ రంగ సుదీర్ఘ విజయం, దేశ ఆహార భద్రత పూర్తిగా నేల ఆరోగ్యంపైనే ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, రైతులు, ముఖ్యంగా ప్రతి పౌరుడు సమష్టిగా ఈ సాంకేతిక, విధానపరమైన పరిష్కారాలను అమలు చేసినప్పుడే మన వ్యవసాయ నేల దీర్ఘకాలికంగా సారవంతంగా ఉంటుంది.నాణ్యమైన నేలనే ఆరోగ్యకరమైన పంటలకు, పౌష్టికాహారానికి, సుస్థిర ఆర్థిక వ్యవస్థకు మూలాధారం. నేల సంరక్షణ అనేది కేవలం రైతు బాధ్యత మాత్రమే కాదు. ఇది మనందరి భవిష్యత్తు కోసం మనం చేపట్టాల్సిన జాతీయ కర్తవ్యం!. ●

## 20 సూత్రాల ఆర్థిక పథకం చైర్మన్ లంకా దినకర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్ శ్రీనివాసులు



గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 4 ( ప్రభాతవార్త ) : ప్రభుత్వ 20 సూత్రాల ఆర్థిక పథకాల సమీక్షా సమావేశానికి గుంటూరుకు వచ్చిన చైర్మన్ లంకా దినకర్ ను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించారు. గురువారం ఆయన పథకాల అమలు తీరును సమీక్షించేందుకు గుంటూరు నగరానికి చేరుకున్నారు. ఐబి లో ఉన్న చైర్మన్ లంక జనాకర్ ను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కలిసి చర్చించారు.

## నూతనంగా నిర్మించే రోడ్ల కంటే ముందే డ్రైన్లు ఏర్పాటు చేయాలి : కమిషనర్ శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 4 ( ప్రభాతవార్త ) : నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా నిర్మించే రోడ్ల కంటే ముందే డ్రైన్లను ఏర్పాటు చేయాలని నగర కమిషనర్ పల్లి శ్రీనివాసులు ఆదేశించారు. ఎట్టి పరిస్థితిలో డ్రై నులను నిర్మించకుండా నూతనంగా రోడ్లు నిర్మాణం చేపట్టవద్దని ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. నగర పర్యటనలో భాగంగా గురువారం స్తంభాల గరువు, బ్రాడీపేట, అరండల్ పేట తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి వాళ్ల




అభివృద్ధి పనులు పారిశుధ్య పనులను పరిశీలించి ఆయా విభాగాల అధికారులు సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశారు. నగరంలో డ్రైన్లు ఏర్పాటు చేయకుండా రోడ్లు నిర్మాణం వల్ల వర్షాలు పడినప్పుడు రోడ్లపై నీరు నిల్వ ఉండి పాడైపోతున్నాయని తెలిపారు. డ్రైనులు నిర్మాణం చేపట్టాక మాత్రమే రోడ్లు ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నగరంలో డ్రైన్లపై ఆక్రమణలను తొలగించడంలో పట్టణ ప్రణాళిక అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. తమ పర్యటనలో భాగంగా ఎక్కడైనా ఆక్రమణ గుర్తిస్తే సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉండాల పేట ఒకటో లైన్ లో డ్రైనేజీ వాటర్ ఫ్లోర్ ప్రజారోగ్య విభాగ అధికారులు తక్షణమే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. స్తంభాలగరువులోని మహాప్రస్థానాన్ని కార్పొరేషన్ పరంగా తీసుకోవాల్సి న చర్యలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ పర్యటనలో ఈ ఈ వేణుగోపాల్, ఏసీపీ రహమాన్, ఇంజనీరింగ్ భాగం అధికారులు, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాలకు చెందిన అధికారులు,సిబ్బంది, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## బీపీఎస్ తో అనధికారిక నిర్మాణాలను క్రమబద్ధీకరించుకునే అవకాశం

### పట్టణ ప్రణాళిక రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పి.మధుకుమార్

గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 4 ( ప్రభాతవార్త ) : నిర్దేశిత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అనుమతి పొందిన, అనుమతి లేకుండా అనధికారికంగా నిర్మించిన కట్టడాలను ప్రమతికరించుకునేందుకు ప్రభుత్వం బిపిఎస్ విధానంతో అవకాశం కల్పించిందని పట్టణ ప్రణాళిక రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ( ఆర్ డి ) పి. మధు కుమార్ తెలిపారు. గుంటూరు నగరంలోని కాకా




రోడ్డులో ఉన్న ఏఎస్ కన్వెన్షన్ హాల్లో గురువారం బిల్డింగ్ ప్లీనలైజేషన్ స్కీం ( బి పి ఎస్ ) అమలు విధానంపై పట్టణ ప్రణాళిక అధికారులు, ఎల్టిపీలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీ మధు కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీ లోపు నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం బిపిఎస్ విధానం అమలు చేస్తూ జీవో నెంబర్ 225 జారీ చేసింది అని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించి ఈ బిపిఎస్ విధానంలో అమలు



చేసుకుని అనధికారికంగా నిర్మాణం చేపట్టిన భవనాలను క్రమబద్ధీకరించుకునేలా లైసెన్స్ ఇంజనీర్లు, ప్లానింగ్ కార్యదర్శులు చొరవ చూపాలని సూచించారు. బిపిఎస్ కు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నాటి నుంచి 120 రోజులు మాత్రమే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్విని చేసుకోవాలని కోరారు. అదేవిధంగా అనుమతి లేని లేఅవుట్లలో నిర్మాణం చేసిన భవనాలను కూడా ఎల్ ఆర్ ఎస్ కింద నిబంధనలకు లోబడి రెగ్యులర్ చేసుకునే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. మున్సిపాలిటీలలో కార్పొరేషన్లలో లైసెన్స్ ఇంజనీర్ల ద్వారా సంబంధిత డాక్యుమెంట్లన్నీ సమర్పించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందుగా పదివేల రూపాయలు పీనల్ చార్జీలు చెల్లించాలని, ఆ తర్వాత డాక్యుమెంట్లు సబ్మిట్ చేయాలని వెల్లడించారు.

## రెండో విడత ల్యాండ్ పూలింగ్ కు రైతుల సన్నద్ధం

అమరావతి, డిసెంబర్4 ప్రభాతవార్త: రాజధాని రెండో విడత ల్యాండ్ పూలింగ్ కు రైతులను ప్రభుత్వం సన్నద్ధం చేస్తుంది ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు.అమరావతి మండలం ఎంద్రాయి గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రవీణ్ నిర్వహించారు.



ఎంద్రాయి గ్రామంలో రైతు ధర్మారావు తో కలిసి ఆయన నివాసంలో బ మంత్రి నారాయణ,పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ బ్రేక్ ఫాస్ట్ చేశారు.అమరావతి మండలం లో ల్యాండ్ పూలింగ్ లో ఉన్న 4 రెవెన్యూ గ్రామాల రైతులతో మంత్రి, ఎమ్మెల్యే సమావేశ నిర్వహించారు.ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ కు ముందే మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రవీణ్ సమక్షంలో ఆర్డీవో కు 4 ఎకరాల భూమికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ ను రైతు నంబూరి బలరాం అందించారు. ల్యాండ్ పూలింగ్ లో ఏ సమస్య ఉన్నా తన వద్దకు రావాలని మంత్రి భరోసా ఇచ్చారు.ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం కోసం రైతులు ల్యాండ్ పూలింగ్ కు సహకరించాలని మంత్రి నారాయణ, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కోరారు.రాజధానిలో రైతుల భూముల ధరలు పెరగాలంటే స్మార్ట్ ఇండస్ట్రీలు,ఎయిర్ పోర్ట్ రావాలి అన్నారు.దీని ద్వారా ఉద్యోగాలు వచ్చి ఎకనమిక్ గ్రోత్ పెరుగుతుంది అన్నారు.స్పోర్ట్స్ సిటీ నిర్మాణ పనులు ఏడాదిలోగా ప్రారంభించాలని సీఎం చెప్పారు అని వివరించారు

## ట్యాబ్ ఏ11 విడుదల

విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాతవార్త : అన్ని వయసుల వినియోగదారులకు అవసరమైన రీతిలో లీనమయ్యే వినోదం, సున్నితమైన పనితీరు, వైవిధ్యతను మిళితం చేసుకున్న తమ ట్యాబ్ ఏ11ను భారతమార్కెట్లో విడుదల చేశామని శాంసంగ్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. గెలాక్సీ 8.7" డిస్ప్లే, 90 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్, డాల్బీఇంజనీర్డ్ డ్యూయల్ స్పీకర్లతో అందిస్తున్నామన్నారు

## నకిలీ గ్రూపులపై పెట్టుబడిదారులను అప్రమత్తం

విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాతవార్త : తమ పేరును, లోగోను, అలాగే సంస్థ ఉన్నతాధికారుల పేర్లు, చిత్రాలను అనుమతి లేకుండా ఉపయోగిస్తూన్న నకిలీ గ్రూపులపై పెట్టుబడిదారులను అప్రమత్తంగా వుండాలని, ఏంజెల్ వన్ లిమిటెడ్ ప్రతినిధులు తెలిపారు. ఈ గ్రూపులు ఎలాంటి అనుమతి లేకుండా పెట్టుబడులపై సూచనలు, సలహాలు ఇవ్వడం, అలాగే రాబడులు లేదా పనితీరుకు సంబంధించిన తప్పుడు హామీలు ఇవ్వడం వంటి అక్రమ చర్యల్లో నిమగ్నమై ఉన్నట్లు సంస్థ గుర్తించామన్నారు.

# అమరావతి వార్త



## ఇసుక లారీల సమస్యపై సిపిఎం పోరాటం

అమరావతి డిసెంబర్ 4 ప్రభాతవార్త: పవిత్ర పుణ్యక్షేత్రమైన అమరావతిలో కాలుష్యం రోజు రోజుకు పెరిగిపోతుందని ఇసుక లారీల వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని సిపిఎం మండల కార్యదర్శి సూరిబాబు ధ్వజమెత్తారు. ప్రధాన రోడ్లపై భారీ వాహనాలు వెళ్లడంతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయని ఆ లారీలను ఔటర్ రింగ్ రోడ్డు ద్వారా తరలించే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని వినతులు అందించామన్నారు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యేకి వినతి అందించామని అన్నారు. 30 రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారని సూరిబాబు అన్నారు. ఇసుక లారీల సమస్యపై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.



# కల్తీ కారం అడ్డాగా గుంటూరు

## ఆరోగ్యంతో చెలగాటం ..... అధికారుల కనుసన్నల్లోనే వ్యవహారమంతా... నెలవారీ మామూళ్లతో ప్రేక్షక పాత్ర ... ఇప్పటికైనా మేలుకోకపోతే ప్రజల ఆరోగ్యం హరి చోద్యం చూస్తున్న నిఘా విభాగాలు

**గుంటూరు మిర్చి యార్డు, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** కల్తీ కేటుగాళ్లు గుంటూరు కారం పేరుకు మచ్చ తెస్తున్నారు. కారం లేనిదే ప్రతి ఇంట్లో కూర లేదు... ఈ అవసరాన్ని ఆసరా చేసుకుని గుంటూరు మిర్చి యార్డ్ పరిసరాల్లో విచ్చలవిడిగా కల్తీకారానికి తెర లేపుతున్నారు. యార్డుకు తరలివస్తున్న నాణ్యమైన మిర్చి ఎగుమతులకు పోగా.. మిగిలిపోయిన తాలు, తొడిమెలు మూల పదార్థంగా రంగులు పులిమి వినియోగదారులు ఆకర్షించే విధంగా కల్తీకారాన్ని మిర మెట్లు గొలిపే ప్యాకింగ్ తో మార్కెట్లోకి వదులుతున్నారు. నాసిరకం కారణం నాణ్యత అని నమ్మించి



వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా అధికార కనుసన్నల్లోనే జరుగుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కల్తీని పసిగట్టి నియంత్రించాల్సి న నిఘా విభాగం మామూళ్ల మత్తులో జోగుతుంది. మిర్చి యార్డ్ పరిధిలో 100కు పైగా కారం మిల్లులలో యథేచ్ఛగా కల్తీకారం తయారవుతున్న అటువైపుగా అధికారులు కన్నెత్తి చూడకపోవడం వెనుక నెలవారి మామూళ్ల బాగోతం నడుస్తుందన్నది బహిరంగ రహస్యమే. గుంటూరు అడ్డాగా కల్తీ కారం పై జరుగుతున్న అక్రమ వ్యాపారంపై వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం.....

డ్యామేజీ మిరపకాయలు, తొలక, మిరపకాయ తొడిమలు తో కాలం



తయారు చేస్తూ ఒక్కొక్క కారం మిల్లుల నుంచి ప్రతిరోజు రెండు నుంచి మూడు లారీల కల్తీకారం రవాణా చేస్తున్నారు. కానీ ఫుడ్ సేఫ్టీ కంట్రోల్ ఆఫీసర్లు, విజిలెన్స్ విభాగం అధికారులు ఈ యొక్క కల్తీకారాన్ని అణిచివేయలేకపోతున్నారు, మరియు కన్నెత్తి చూడకపోవడం ప్రశ్నార్థకారంగా మారింది ఇది కాదా అధికారుల నిర్లక్ష్యం అంటూ ప్రజలు వాపోతున్నారు. ఒక మిల్లు యజమాని ప్రశ్నించగా ఒక వ్యక్తిని నాకు బిజెపి నాయకులు నా ఫ్రెండ్స్ సర్కిల్ అని ఒకసారి మీడియా బాగా తెలుసు అని ఒకసారి పక్క దావ పట్టిస్తున్నాడు ఇదిగో అతని కారం మిల్లులో జరిగిన కల్తీకారంలోడు. కారం మిల్లు లైసెన్స్ లేకుండా కొందరు అక్రముగా కల్తీకారం నియంత్రణ కేంద్రాలుగా ఏర్పరచుకున్నారు, మరికొందరు కారం మిల్లులను లీజుగా (అద్దె ) గా తీసుకొని కల్తీ కారం చేస్తున్నారు. సెనగ నూనె పామ్ ఆయిల్ వంటి వాటిని కలర్ షైనింగ్ కోసం అలాగే కెమికల్స్ రంగు పొడి రంప పొట్టు మర్రిపొట్టు మిక్సింగ్ చేసి ఈ కల్తీ కాలానికి అడ్డాగా కొంతమంది ఏజెంట్లు అదే పనిగా అధికారులకు లంచం ఇస్తూ చేస్తున్నట్టు సమాచారం ఇది మిల్లు యజమానులే స్వయంగా చెప్పారు గట్టిగా అడగక గుంటూరు యార్డ్ పరిసర ప్రాంతాల్లో 150 నుంచి 200 పైగా ఉన్న ప్రతి కారం మిల్లు ఇదే తంతు జరిగింది అని బదిలిస్తున్నారు. కారం మిల్లు గేట్లకి తాళాలు వేసి కల్తీకారాన్ని ప్యాకింగ్ మరియు లోడింగ్ చేస్తున్నారు. కొంతమంది ఏజెంట్లు చిన్నపిల్లలు తినే తినుబండార కంపెనీలకి ఈ కల్తీకారం సప్లై చేస్తున్నట్లు ఊహాగానాలు వెళ్లి వస్తున్నాయి, కొంతమంది గవర్నమెంట్ ఆఫీసర్లు కి కూడా ఈ కారం మిల్లులు పైన కన్ను పడి వారు కూడా మిల్లులు లీజుకు తీసుకోవడం మిల్లు లైసెన్సులు అప్లై చేసుకుని మిల్లు కట్టించుకొని ఈ తప్పుదారికి వస్తున్నారు ఇందులో కొంతమంది వైద్యరంగ సంబంధించిన వారు కూడా ఉన్నారని సమాచారం దీనిని అధికారి యంత్రాంగం మరియు ఎన్ డి ఏ గవర్నమెంట్ గుర్తించాలని



ప్రజలు మార్పు రావాలని కోరుకుంటున్నారు. తీసివేసిన తొడియాలలో కారం మిల్లు వారు లేబర్ చేత తన గూడాలకు తెప్పించి నైట్ వర్క్ రాత్రి సమయంలో తొడియాలతో కారం తయారు చేసి వాటిలో రంగు ఇతర కెమికల్స్ కలిపి ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారు . ఈ కారం తిన్నవారికి క్యాన్సర్, పేగు పూత మరికొన్ని రోగాలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని కొంతమంది వైద్య నిపుణులు చెబుతున్నారు. విజిలెన్స్ అధికారులు ఫుడ్ సేఫ్టీ అధికార విభాగం పెడచెవిన పెడుతున్నట్టు ప్రజలు వాపోతున్నారు.

## పేకాట స్థావరాలపై దాడి

గుంటూరు క్రైమ్, డిసెంబరు 4,ప్రభాతవార్త: గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న వారి స్థావర్నాపై పోలీస్ సిబ్బంది దాడులు నిర్వహించారు.9 సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం 54 వేల140 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ



వివరాలు వెల్లడించారు. నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని పలకలూరు రోడ్, రత్నగిరి కాలనీలో ఒక ఇంటిలో పేకాట ఆడుతున్నారని సమాచారం అందింది. బుధవారం టాస్క్ ఫోర్స్ సిబ్బంది శ్రీ డి। కి తెలియపరిచి టాస్క్ఫోర్స్ డి। ఆదేశాల మేరకు నల్లపాడు శ్రీ సిబ్బంది, నల్లపాడు శ్రీ। సుభానీ పోలీస్ సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న వారిపై దాడులు నిర్వహించారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా టాస్క్ ఫోర్స్ బృందం నిరంతరం దాడులు నిర్వహిస్తూ ఉంటుందని ఎస్పీ తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు.

## ఎస్పీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



గుంటూరు క్రైమ్, డిసెంబరు 4,ప్రభాతవార్త: అమరవీరుల వేడుకల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు గురువారం నిర్వహించారు ఈ పోటీల్లో పోలీస్ సిబ్బంది వారి పిల్లలు పాల్గొన్నారు. గెలుపొం దిన 18 మందికి ఎస్పీ బహుమతులు అందజేశారు.

## వివిఐటియులో శంబాల...చిత్ర బృందం సందడి



గుంటూరు విద్య డిసెంబర్ 4 ప్రభాతవార్త: యువ నటుడు ఆది సాయికుమార్, అర్చన అయ్యర్, స్వశిక ప్రధాన పాత్రలలో యుగంధర్ ముని దర్శకత్వం లో రూపొం దించబడిన థ్రిల్లర్ " శంబాల ". ఈ చిత్రం డిసెంబర్ 25వ తారీఖున విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రచార కార్యక్రమం లో భాగంగా వివిధ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. ఈ కార్యక్రమంలో వివిఐటియు రిజిస్ట్రార్ డా++ వై మల్లికార్జున రెడ్డి, హీరో ఆది, హీరోయిన్ అర్చన అయ్యర్, దర్శకుడు యుగంధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో ఆది మాట్లాడుతూ ఈ చిత్రం ఆధ్యాంతం వినూత్నంగా ఉంటుందని అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని తెలిపారు. మంచి కథ కోసం చాలా సంవత్సరాలు ఎదురు చూశానని ఈ చిత్రం కచ్చితంగా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి నృత్యాలు, సెల్ఫీలతో సందడి చేశారు.

## 2026లో విజయవాడకు నూతన మాస్టర్ ప్లాన్

**విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 4,ప్రభాతవార్త:** ప్రస్తుతం విజయవాడకు 2006లో సిద్ధం చేసిన మాస్టర్ ప్లాన్ ఉందని 20 సంవత్సరాలకు మాస్టర్ ప్లాన్ మారుతుందని,అందులో భాగంగా 2026లో విజయవాడ నగరపాలక సంస్థకు నూతనంగా మాస్టర్ ప్లాన్ ప్రణాళికను సిద ం చేయబోతున్నామని అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్‌బాబు పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల



మేరకు ప్రధాన కార్యాలయం లోని నూతన భవనంలోని పట్టణ ప్రణాళికా విభాగంలో చీఫ్ సిటీ ప్లానర్ నంజయ్ంరత్నకుమార్ సూచనల మేరకు అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్‌బాబు, అసిస్టెంట్ కలెక్టర్ పర్వీన్ జాహిద్‌కి పట్టణ ప్రణాళికా శాఖ కార్యకలాపాలపై సమగ్ర వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్ తయారీ, జోనింగ్ నియామకాలు,డిపిఎంఎస్ ద్వారా భవన అనుమతుల ఆన్‌లైన్ ప్రక్రియ ఎల్ఆర్ఎస్,బిపిఎస్ పథకాల అమలు విధానాల అధికారులు డిస్‌ప్లే డివైసెస్ పాలసీ అమలు,ఆక్రమణల తొలగింపు,మాస్టర్ ప్లాన్ రోడ్ల హక్కు మార్గం పరిరక్షణ,అనధికార నిర్మాణాలపై తీసుకుంటున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను వివరించారు. ఇందులో అదనంగా జంక్షన్ డెవలప్‌మెంట్లు,మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్ట్ ఇంటిగ్రేషన్,కంటోన్మెంట్ ప్రాంతాల ప్రత్యేక పట్టణ ప్రణాళిక అంశాలపై కూడా వివరణ ఇచ్చి,అమరావతి జోనింగ్ రెగ్యులేషన్ బుక్కును బహూకరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ డాక్టర్ రజియా షబీనా,టిపిఓ మతీన్,సిబ్బంది పాల్గొన్నారు.

## 'పింఛనుదారులకు లైఫ్ సర్టిఫికెట్ తప్పనిసరి'

పెనమలూరు, ఉయ్యూరు డిసెంబరు 4,ప్రభాతవార్త : పింఛనుదారులు వార్షికధృవీకరణ పత్రములు నిర్ణీతగడువులోపు మాత్రమే సమర్పించాలని ఉయ్యూరు ఉపఖజానా అధికారి ఆకూరిశ్రీనివాసరావు



గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పింఛనుదారులు లైఫ్ సర్టిఫికెట్‌ను జనవరి1నుండి ఫిబ్రవరి28లోపు మాత్రమే సమర్పించాలని తెలిపారు.అనంతరం ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో పెనమలూరు నియోజకవర్గ శాశనసభ్యులు బోడేప్రసాద్ చేతులమీదుగా డివిజినల్ డెవలప్‌మెంట్ కార్యాలయాన్ని ప్రారంభించారు.

## చిన్న వ్యాపారాలకు ఏఐ ప్రయోజనాలు

విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాతవార్త :లభ్యత, ఉత్పాదకత, డిజిటల్ సమ్మిళితను పెంపుకోసం విభిన్న వ్యాపారాల ద్వారా 15 మిలియన్లకు పైగా చిన్న వ్యాపారాలకు ఏఐ ప్రయోజనాలనందిచడం ద్వారా భారత ప్రభుత్వ ఏఐ మిషన్‌కు మద్దతిస్తూ, 2030 నాటికి లక్షలాది మంది భారతీయులతో పాటు నాలుగు మిలియన్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏఐ అక్షరాస్యత, కెరీర్ అవగాహన అందిస్తామని అమెజాన్ ఇండియా కంట్రీ మేనేజర్ సమీర్ కుమార్‌వెల్లడించారు. స్థానిక క్లౌడ్, ఏఐ సదుపాయాలలో 12.7 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడతామన్నారు.

## పండగలకు హాలిడే టాయ్ లిస్ట్ 2025 ఎడిషన్

విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాతవార్త : చిన్న పిల్లలు, వయోజనులు, యుక్త వయస్సుల వారికి ఉపయోగపడే బిల్డింగ్ సెట్స్, బోర్డ్ గేమ్స్, ఎడుకేషనల్ టాయ్స్, రిమోట్ కంట్రోల్ వాహనాలు, బొమ్మలు, పజిల్స్ తదితరాలను హాలిడే టాయ్ లిస్ట్ 2025 ఎడిషన్ ద్వారాఅందిస్తామని అమెజాన్ ప్రతినిధులు ప్రకటించారు. లెగో, బార్బీ, హాట్ వీల్స్, నెర్ఫ్, ఫన్ స్కూల్, మా యాటెల్ గేమ్స్ సహా ప్రముఖ బ్రాండ్స్ లో 10 లక్షల పైగా బొమ్మల కలక్షన్స్ వుంటాయన్నారు.

## చంద్రబాబు పంచసూత్రాలు సాగుకు పంచ ప్రాణాలు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త: వ్యవసాయ రంగంపై జగన్ విమర్శలు అర్ధసత్యాలు.. అసత్యాలమయం. నోరు విప్పిన ప్రతిసారి అబద్ధాలు, తాను అపూర్వ సహోదరులమని జగన్ నిరూపిస్తున్నారు. మీడియా సమావేశాల్లో కాకుండా అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే.. ఐదేళ్ళలో తాను రైతులకు చేసిన మోసం, ద్రోహం జగన్ కు బోధపడుతుంది. 201924 మధ్యకాలంలో రాష్ట్రంలో సాగు సతికిలపడేలా చేసి. రైతుమెడకు ఉరి వేయడమే వైసీపీ ప్రభుత్వం సాధించిన రైతు సంక్షేమం. రైతాంగాన్ని.. వ్యవసాయాన్ని తానే ఆదుకున్నానన్న జగన్ వ్యాఖ్యలు.... దుక్కిదున్నకుండా... విత్తనం వేయకుండానే పంటలు పండు తాయి అన్నంత విడ్డూరంగా ఉన్నాయి. రైతులు గురించి మాట్లాడిన ప్రతిసారి తన హాయాంలో రాష్ట్రం జాతీయస్థాయిలో రైతు ఆత్మహత్యల్లో ఎందుకు అగ్రస్థానంలో నిలిచిందన్న దానిపై ఎందుకు మాట్లాడటం లేదో జగనే చెప్పాలి. జగన్ వంచనతో నీరుగారిపోయి.. కష్ట కాలంలో ఉన్న రైతులకు కూటమిప్రభుత్వం అండగా నిలిచింది. అన్నదాతాసుఖీభవ సాయంతో సాగుకు చేయూతనిచ్చింది. 201924 మధ్య 10.22 శాతంగా ఉన్న వ్యవసాయ వృద్ధిరేటును .. చంద్రబాబు తన రైతు సంక్షేమ విధానాలతో 15.40 శాతానికి చేర్చారు. చంద్రబాబు పంచసూత్రాలు.... సాగుకు పంచ ప్రాణాలు. తక్కువ శ్రమ, పెట్టుబడితో ఎక్కువ ప్రయోజనాలు పొందటమే సరికొత్త సేద్యమనే నిజాన్ని రైతులు గ్రహించాలి, ఆ దిశగా వారి ఆలోచనలు కూడా మారాలి. రైతుల్ని రాజులను చేయాలన్న చంద్రబాబు ఆలోచన నిజం కావాలంటే ప్రతిరైతు పంచసూత్రాలపై అవగాహన పెంచుకొని ఆచరణలో పెట్టాలి. అన్ని రంగాలకు ధీటుగా వ్యవసాయం నిలవాలి అన్న గొప్ప ఆకాంక్షతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఐదు నూతన విధానాలను రైతులకు పరిచయం చేశారు. వ్యవసాయాధారిత రాష్ట్రం అస్తిత్వాన్ని కోల్పోకూడదన్న లక్ష్యంతోనే ప్రభుత్వం సాగుపద్ధతుల మార్పుదిశగా రైతాంగాన్ని సమాయత్తం చేస్తోంది. పండించిన పంటను వినూత్న విధానాలతో మార్కెటింగ్ చేసుకోవడంపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. దళారులు, వ్యాపారుల ప్రమేయం లేని వినియోగదారుల అనుసంధానంతోనే రైతుకు నిజమైన మనుగడ. ప్రభుత్వ ఆలోచనలు, ఆర్థిక ఆసరా, సాంకేతికతతో అద్భుతాలు చేయగలమని ఆంధ్రప్రదేశ్ రైతులు నిరూపించాలి. 2047 నాటికి రాష్ట్ర జీడీపీలో వ్యవసాయరంగమే ప్రధాన వాటాదారు కావాలి. " అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.



## నేడు డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పర్యటన



చిలకలూరిపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త: చిలకలూరిపేట శారద జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరగనున్న మెగా పేరెంట్స్ మేళాలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొంటున్నారు. ఈ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఆర్డిఓ మధులత డీఈఓ చంద్రకళ మున్సిపల్ చైర్మన్ షేక్ రసా, జనసేన నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## పతి మహిళకు 16 రకాల ఉచిత టెస్టులు: సఖి సురక్ష ప్రారంభం



చిలకలూరిపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని డ్వాక్రా గ్రూపుల్లోని 35 ఏళ్ల నిండిన మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అండగా నిలిచింది.ఇందులో భాగంగా, ప్రతి మహిళకు 16 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ రఫానీ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఖసఖి సురక్షఖి పేరుతో గురువారం చిలకలూరిపేటలో ప్రారంభించారు. పరీక్షలు చేయించుకున్న మహిళలకు ఆయుష్మాన్ భారత్ కార్డులు మరియు వైద్య రిపోర్టులు వాట్సప్ ద్వారా అందజేస్తామని సిబ్బంది పేర్కొన్నారు.

## మానుకొండవారిపాలెంలో పేకాట దందా: 8 మంది అరెస్ట్

చిలకలూరిపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త: చిలకలూరిపేట రూరల్ పరిధిలోని మానుకొండవారిపాలెం గ్రామంలో పేకాట ఆడుతున్న వారి మీదపోలీసులు దాడి చేశారు. రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ తన సిబ్బందితో కలిసి నిర్వహించిన దాడిలో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి రూ.9,250 నగదు, ఐదు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## క్విజ్ పోటీల్లో ద్వితీయ స్థానం



చిలకలూరిపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త: శ్రీ మద్ది కామయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ పసుమర్రుకు చెందిన 8వ తరగతి విద్యార్థి షేక్ మహమ్మద్ ముస్తాక్ పల్నాడు జిల్లా స్థాయిలో జరిగిన కౌషల్ సైన్స్ క్విజ్ పోటీల్లో ద్వితీయ స్థానాన్ని సాధించి స్టేట్ లెవెల్ లో జరిగే కౌశల్ సైన్స్ క్విజ్ పరీక్షకు అర్హతను సాధించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వై హనుమంతరావు గారు తెలియజేశారు. ఈ విద్యార్థికి 3500 రూపాయల క్యాష్ ప్రైజ్,ఒక మెమెంటో మరియు సర్టిఫికేట్ జిల్లా విద్యాశాఖ అధికారి గారి చేతుల మీదుగా అందించబడుతుంది. అలాగే ఈ విద్యార్థి డిసెంబర్ 27వ తారీకున రాష్ట్రస్థాయిలో తిరుపతిలోని సంస్కృత విశ్వవిద్యాలయంలో జరిగే కౌశల్ సైన్స్ క్విజ్ పోటీలలో పాల్గొనబోతున్నాడు.

## పేట పట్టణంలో నేడు మెగా పేరెంట్స్ డే

చిలకలూరిపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త: పేట పట్టణంలోని మెగా పేరెంట్స్ డే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతంవిజయవంతం చేద్దాం మండేనని చరణ్ తేచిలకలూరిపేట:జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ శుక్రవారం చిలకలూరిపేట పట్టణంలో పర్యటించనున్నారు. మెగా పేరెంట్స్ మీటింగ్ మెగా 3.0 కార్యక్రమంలో భాగంగా, స్థానిక శ్రీ శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న ఖిమెగా పేరెంట్స్ దేఖి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరవుతారు.ఈ సందర్భంగా, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం పలికేందుకు జనసేన, కూటమి శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కూటమి నాయకులతో కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం మండేనని చరణ్ తేఈ కార్యక్రమం గురించి జనసేన పార్టీ నియోజకవర్గ యువ నాయకులు, మండలనేని చరణ్ తేజ మాట్లాడుతూ"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కళ్యాణ్ రావడం మాకు చాలా సంతోషకరం. విద్యారంగంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో చెప్పే ఈ ఖిమెగా పేరెంట్స్ దేఖి కార్యక్రమాన్ని జనసేన, తెలుగుదేశం, బీజేపీ కూటమి నాయకులందరం కలిసికట్టుగా, విజయవంతం చేద్దాం. యువత, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత మనపై ఉంది," అని ఆయన పేర్కొన్నారు.మండలనేని చరణ్ తేజ నేతృత్వంలో ఈ కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జనసేన, కూటమి నాయకులు, కార్యకర్తలు పవన్ కళ్యాణ్ పర్యటన విజయవంతంపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు.



## పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా పవన్ రావడం ప్రజల అదృష్టం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త: విద్యార్థుల భవిష్యత్ ను మెరుగుపరిచి, వారి జీవితాల్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోనే విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విద్యారంగంలో పలు విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని, వాటిలో పేరెంట్స్.. టీచర్స్ మెగా మీట్ (పీటీఎం) కార్యక్రమం ఒకటని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన పట్టణంలోని శారదా హైస్కూల్ ప్రాంగణంలో శుక్రవారం జరగనున్న పీటీఎం కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించి, మీడియాతో మాట్లాడారు. విద్యార్థుల విద్యాప్రగతి.. ప్రవర్తన.. ప్రతిభా పాటవాల గురించి తల్లిదండ్రులు తెలుసుకోవడం.. తమ పిల్లలపై వారు ప్రత్యేక శ్రద్ధ పెట్టేలా చేయాలన్న సదుద్దేశంతోనే మంత్రి లోకేశ్ పీటీఎం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి చెప్పారు.పవన్ రాక ప్రజల అదృష్టం.. చిలకలూరిపేట పట్టణంలోని శారదా జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగే పీటీఎం కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేక అతిథిగా రానుండటం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో పవన్ కల్యాణ్ ను ప్రచారానికి రప్పించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశామని, అప్పటి ఆయన బిజీ షెడ్యూల్ వల్ల అది సాధ్యపడలేదన్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో రేపు ఆయన విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పీటీఎం కార్యక్రమంలో పాల్గొని, వారితోనే కలిసి భోజనం చేస్తారని ప్రత్తిపాటి చెప్పారు. పీటీఎం కార్యక్రమానికి విద్యార్థులు... తల్లిదండ్రులను మాత్రమే అనుమతిస్తామని, పవన్ కల్యాణ్ అభిమానులు. జనసేన శ్రేణులు, టీడీపీ, బీజేపీ శ్రేణులకు పవన్ కల్యాణ్ తర్వాత సమయం కేటాయిస్తారని, దాదాపు రెండుగంటల వరకు ఆయన పట్టణంలోనే ఉంటారని ప్రత్తిపాటి తెలిపారు. పవన్ కల్యాణ్ అభిమానులు.. కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సంయమనంతో వ్యవహరించి, విద్యార్థులు..తల్లిదండ్రులతో పవన్ సమావేశానికి ఇబ్బందులు కలిగించకుండా ఉండాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. పీటీఎం కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలించిన ప్రత్తిపాటి వెంట ఈ కార్యక్రమంలో డిఆర్వో మురళి, ఆర్డీవో మధులత, డీఎస్పీ హనుమంతరావు, డీఈవో చంద్రకళ, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బిజెపి నేతలు మల్లెల శివనాగేశ్వరరావు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, ఎమ్మార్వో షేక్ మహమ్మద్ హుస్సేన్, వివిధ హోదాలలో ఉన్న అధికారులు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.





# పల్నాడు జిల్లా వార్త



## ఎస్ ఎస్ అండ్ ఎన్ కళాశాలలో నాగసరపు రామారావు 13వ సంస్మరణ

నరసరావుపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త : స్థానిక శ్రీ సుబ్బరాయ నారాయణ కళాశాల మాజీ సెక్రటరీ కరస్పాండెంట్ నాగసరపు రామారావు 13వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భముగా గురువారం కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్, నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా ఆధ్వర్యంలో ఆడిటోరియంలో సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొని మాట్లాడారు. నాగసరపు రామారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. తాను ఈ కళాశాల పూర్వ విద్యార్థినే అని తెలిపారు. నాగసరపు రామారావు జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. వారు ఇందిరా ప్రియదర్శినీ అవార్డు గ్రహీత అని, వారి విశిష్ట సేవలను గుర్తించి ఆచార్య నాగార్జున యునివర్సిటీ వారు ప్రతిభ పురస్కారమును అందజేసిందని గుర్తు చేశారు. తన తండ్రి కళాశాలను 55 సంవత్సరాల పాటు సెక్రటరీ కరస్పాండెంట్ గా బాధ్యతలు నిర్వహించి, అనేక సేవకార్యక్రమాలు నిర్వహించారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు వివరించారు. కార్యక్రమంలో రామారావు మనుమలు రూపేష్ గుప్తా, రాందేవ్ గుప్తా, కళాశాల కమిటీ సభ్యులు బొలిశెట్టి రామమోహన రావు, కూనిశెట్టి లక్ష్మయ్య, వక్కలగడ్డ కోటేశ్వర రావు, బత్తుల వెంకట మురళీధర రావు, తాడేపల్లి వెంకట భావన్నారాయణ, ఊటుకూరి రంజిత్ కుమార్, పెనుగొండ ప్రభాకర్, వైస్ ప్రిన్సిపల్ డా. పి. శ్రీనివాస సాయి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ సీఎం రోశయ్య ఆదర్శ నాయకుడు:: డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త : దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య రాజకీయాలలో ఆదర్శ నాయకుడిని వైయస్సార్సీపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రోశయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక శివుని బొమ్మ సెంటర్లోని వారి కాంస్య విగ్రహానికి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆర్యవైశ్య నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి కొనిజేటి రోశయ్య అందించిన సేవలు ఎంతో అమూల్యమైనవని పేర్కొన్నారు. 17సార్లు రాష్ట్రబడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రిగా ఘనతను సొంతం చేసుకున్నారని అన్నారు. రోశయ్య వంటి మహనీయులు చూపిన మార్గంలో ముందుకు వెళతామని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులతోపాటు వైసీపీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నిడమానూరి సురేంద్ర, పల్నాడు జిల్లా వైసీపీ నాయకులు అన్నా చంద్రమోహన్, కొత్తూరి కిషోర్ బాబు, కొత్త మాసు మల్లారావు, దివ్వెల రామకృష్ణ,మిట్టపల్లి శేఖర్, బత్తుల విష్ణువర్ధన్ రావు, పాదర్తి మల్లికార్జునరావు, పట్టణ ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయండి: ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మధుస్వామి

నరసరావుపేట క్రైమ్, డిసెంబర్ 4 ప్రభాతవార్త ::హైకోర్ట్ ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మధుస్వామి ఆధ్వర్యంలో గురువారం నరసరావుపేట జిల్లా కోర్ట్ లో క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మధుస్వామి మాట్లాడుతూ ఈనెల 13 జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు మరియు అనేక ఇతర వివాదాలు పరిష్కరించబడనున్నట్లు పేర్కొన్నారు. వివాదాలు వేగవంతంగా, పరిష్కారం కావడానికి లోక్ అదాలత్ గొప్ప అవకాశమని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకొని తమ పెండింగ్ కేసులను పరిష్కరించుకునేలా అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్జిలు ఆర్. ఆశీర్వాదం పాల్, ఏ. సలోమి, ఎం. గాయత్రి, పోలీసులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ పర్యటన

నరసరావుపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త :: ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గురువారం నియోజకవర్గంలో పర్యటించారు.ప్రకాష్ నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద దీర్ఘకాలంగా కుంటలలో నిలిచిపోయిన నీరు, దోమల కేంద్రంగా మారింది. దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో అటుగా వెళుతున్న పాదచారులు, వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తుంది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. మురుగుతో ఉన్న నీటి నిల్వలను చూసిన ఎమ్మెల్యే అరవింద బాబు, వెంటనే మున్సిపల్ అధికారులు, రైల్వే అధికారులకు ఫోన్ చేసి తక్షణమే శుభ్రం చేయాలని ఆదేశించారు. మురికి నీరు పూర్తిగా నిలిచిపోవటంతో ఆ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతుందన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలన్నారు.....వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే..నరసరావుపేట మండలం లింగంగుంట్ల గ్రామంలో బాలవికాస్ సంస్థ ఏర్పాటు చేసిన అత్యాధునిక వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్‌ను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛమైన తాగునీరు ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి ఎంతో అవసరమన్నారు.ఈ ప్లాంట్ ద్వారా లింగంగుంట్ల సహా పరిసర గ్రామాల ప్రజలకు కలుషిత రహిత నీరు అందుతుందని తెలిపారు. బాలవికాస్ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కొనియాడారు. కార్యక్రమంలో లింగంగుంట్ల గ్రామ పెద్దలు గంగుల పెద్దిరెడ్డి, కూటమి నాయకులు, బాలవికాస్ సంస్థ ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా ఘంటసాల 103వ జయంతి

రొంపిచర్ల డిసెంబర్ 4 ప్రభాతవార్త : ప్రముఖ గాయకులు, సంగీత దర్శకులు దివంగత ఘంటసాల వెంకటేశ్వరరావు 103 వ జయంతి సందర్భంగా గురువారం నరసరావుపేట పట్టణ కళాకారులు, గాయకుల ఆధ్వర్యంలో స్థానిక ప్రకాష్ నగర్ లోని భువనచంద్ర టౌన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నరసరావుపేట కళావేదిక నిర్వాహకులు పొన్నపాటి ఈశ్వర్ రెడ్డి, బీవీ. చంద్రశేఖర రావు, ఒగూరి నాగేశ్వరరావు, స్వర్ణ చిన్న రామిరెడ్డి ఘంటసాల సేవలను గుర్తు చేశారు. అమరేంద్ర, ఎన్జీవో సత్యనారాయణ, విశ్రాంత ఏఎస్ఐ షేక్ సలామ్, టౌన్ హాల్ అధ్యక్షులు జవ్వాజి వెంకట్రావు, గుబ్బ సురేష్, రత్నాకరం రాము, చేగు వెంకటేశ్వరరావు, బత్తుల మురళి, రంగస్థల దర్శకులు ఎస్ఎం. భాష, చంద్రపాల్, ఖలీల్ భాష, ఈదర సాంబశివరావు, రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

## నేడు పాఠశాలల్లో మెగా పీటిఎం

నూజెండ్ల,డిసెంబర్4,ప్రభాతవార్త: మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో మెగా పీటిఎం 3.0 కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి నలబోలు రవి ఒద్ర గురువారం తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు,అధికారులు,విద్యార్థుల తల్లిదండ్రులు,దాతలు,పూర్వ విద్యార్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. పాఠశాలల అభివృద్ధి,విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు సంజీవిని

### వినుకొండ వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మురళీకృష్ణయాదవ్



నూజెండ్ల,డిసెంబర్4,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు సంజీవినిగా పని చేస్తుందని తెదేపా సీనియర్ నాయకులు, వినుకొండ వ్యవసాయమార్కెట్‌యార్డు ఛైర్మన్ మీసాల మురళీకృష్ణయాదవ్ అన్నారు. మండలంలోని దాట్లవారిపాలెం గ్రామానికి చెందిన మోటకట్ల రమణకు సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా మంజూరైన 30వేల రూపాయల చెక్కును చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆదేశాల మేరకు లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణయాదవ్ మాట్లాడుతూ పేదలకు సహాయం చేయాలనే సంకల్పంతో సీఎం చంద్రబాబునాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. గత వైకాపా పాలనలో సీఎంఆర్ఎఫ్ పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. పేదలకు మంచి చేసే ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారాలు చేయడం తగదన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెదేపా బీసీ సెల్ నాయకులు యోగేశ్వరరావు,గ్రామ టిడిపి నాయకులు గురువారెడ్డి, మద్దిరెడ్డికేశవరెడ్డి,పెద్ద వెంకటరావు,భవనం నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట వద్ద రోడ్డు ప్రమాదం

# నలుగురు అక్కడికక్కడే మృతి



చిలకలూరిపేట, డిసెంబర్ 4. ప్రభాతవార్త: గుంటూరు నుంచి ఒంగోలు వెళుతున్న కారు చిలకలూరిపేట బైపాస్ వద్ద ట్రాలీ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో నలుగురు అక్కడికక్కడే చనిపోయారు. కారులో ఆరుగురు ప్రయాణి స్తున్నారు. ఇద్దరికి తీవ్ర గాయాలయి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మరణించిన వారిని భౌతికకాయాలను స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించి నివాళు లర్పించారు .రూరల్ సీఐ సుబ్బనాయుడు ఆధ్వర్యంలో మరణించిన వారి వివరాలు తెలుసుకుంటున్నారు .సంఘటన జరిగిన వెంకటనే సంఘటన స్థలానికి రూరల్ సీఐ సుబ్బరాయుడు రూరల్ ఎస్సై అనిల్ కుమార్ నాదెండ్ల ఎస్సై పుల్లారావు వెళ్లి ట్రాలీ నుంచి కారును బయటకు తీశారు. ఇద్దరు అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్నారు. వారిద్దరు చనిపోయిన వారిలో ఉన్నారు.



## జిందాల్‌లో గంజాయిని ధ్వంసం చేసిన పశ్చిమగోదావరి జిల్లా పోలీసులు

యడ్లపాడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండవీడు రెవిన్యూ కొత్తపాలెం పంచాయితీ పరిధిలో ఉన్న జిందాల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంటులో పశ్చిమగోదావరి జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదు కాబడిన 21కేసులలో స్వాధీనం చేసుకున్న 594.844కిలోల గంజాయిని గురువారం ధ్వంసం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయిం అస్మి, చైర్మన్ జిల్లా అదనపు ఎస్పీ వి భీమారావు, నరసాపురం డీఎస్పీ జి శ్రీవేద సభ్యులుగా ఉన్న డ్రగ్ డిస్పోజల్ కమిటీ మరియు మధ్యవర్తుల అధ్వర్యంలో ఈ భారీస్థాయి గంజాయి ధ్వంసం ప్రక్రియ నిర్వహించారు. ధ్వంసం చేయబడిన గంజాయిని ముందుగా బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని రిసెప్షన్ హాలులో మధ్యవర్తుల సమక్షంలో కేసుల వారిగా తూకం వేసి పరిశీలించడం జరిగిందని తెలిపారు. గట్టి పోలీస్ బందోబస్తుతో జిందాల్‌కు తరలించటం జరిగిందన్నారు. జిందాల్ కంపెనీలోని రెండవ బాయిలర్‌లో వేసి ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంను విజయవంతముగా నిర్వహించటుకు సహకరించిన జిందాల్ యాజమాన్యం ఎంవి చారి, అర్బన్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ గుంటూరు లిమిటెడ్ వారికి సిబ్బందికి, ఈగల్, ఎక్సైజ్, రెవెన్యూ, ఫైర్, వైద్య అంబులెన్స్ పోల్యూషన్ బోర్డు అధికారులకు జిల్లా ఎస్పీ ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిసిఆర్బి ఇన్‌స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు, భీమవరం టూ టౌన్ ఇన్స్పెక్టర్ జి కాళీచరణ్, ఈగల్ ఇన్స్పెక్టర్ ఎం రవీంద్ర, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వరాజ్యలక్ష్మీ, డిసిఆర్బి ఎస్సై విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## వినుకొండను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం: చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ,డిసెంబర్4,ప్రభాతవార్త: రైతుల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. గురువారం వినుకొండ నియోజకవర్గంలోని రైతులు ఉద్యాన విజ్ఞాన యాత్రకు తరలివెళ్లారు. యాత్ర వాహనాలను చీఫ్‌విప్ జీ.వీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ ఉద్యాన పంటల ద్వారా రైతులకు అధిక ఆదాయం వస్తుందన్నారు. వినుకొండ నియోజకవర్గాన్ని హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. విజ్ఞానయాత్రల ద్వారా ఆయా అంశాలపై రైతులు పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని చెప్పారు. డిమాండ్ ఆధారిత పంటల వైపు రైతులు మారాలని కోరారు. కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీనివాసరావు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

వినుకొండ,డిసెంబర్4,ప్రభాతవార్త: పట్టణంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను ఎస్టీ కమీషనర్ సభ్యులు పివిపి వెంకటప్ప గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్ ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు,విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనం అందించాలని చెప్పారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి ఉత్తీర్ణతా శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్: చీఫ్‌విప్ జీ.వీ



వినుకొండ,డిసెంబర్4,ప్రభాతవార్త: ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. గురువారం పట్టణంలోని కొత్తపేట నందు చీఫ్‌విప్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జీ.వీ పాల్గొన్నారు. వివిధ సమస్యలపై పట్టణంతోపాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని జీ.వీ పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఏపీ రాజకీయాల్లో రోశయ్యది చెరగని ముద్ర

వినుకొండ,డిసెంబర్4,ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా పట్టణంలో నర్సరావుపేట రోడ్డు నందు గల రోశయ్య కాంస్య విగ్రహానికి ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ రోశయ్య సీఎంగా,ఆర్థికమంత్రిగా గవర్నర్‌గా దేశానికి,రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఎటువంటి వివాదాస్పదం కాని వ్యక్తిగా రోశయ్యకు మంచి పేరు ఉందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుడివాడ చిన్న గురునాధం,సంఘం సీనియర్ నాయకులు రెడ్డి వెంకటరత్నం,మోటమర్రి నరసింహారావు,,పువ్వాడ కృష్ణ,మేడం రమేష్,చిలంకూరి కోటేశ్వరరావు,ఎన్.శ్రీనివాసరావు,పెమ్మసాని నాగేశ్వరరావు, పి.దాసయ్య,రమేష్,అప్పలరాజా తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వంపై జగన్ క్షుద్ర రాజకీయాలు: జీ.వీ



ఈపూరు,డిసెంబర్4,ప్రభాతవార్త: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక మాజీ సీఎం జగన్ తప్పుడు ఆరోపణలు,క్షుద్ర రాజకీయాలు చేస్తున్నారని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు మండిపడ్డారు. గురువారం మండలంలోని అంగలూరు గ్రామంలో జరిగిన విలేరుల సమావేశంలో జీ.వీ మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రజాసంక్షేమం-అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వంపై బురద చల్లడమే జగన్ పనిగా పెట్టుకున్నారన్నారు. వైకాపా పాలనలో ఏపీ అన్ని రంగాల్లో నష్టపోయిందని మరి ముఖ్యంగా రైతు,కౌలు రైతు ఆత్మహత్యల్లో ప్రథమ స్థానంలో ఉందని దీనికి జగన్ సమాధానం చెప్పగలరా అని ప్రశ్నించారు. నాటి జగన్ నిర్ణయాల వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారన్నారు. పంట నష్టం జరిగితే కనీసం పరిహారం కూడా చెల్లించలేదని విమర్శించారు. ప్రజల పక్షాన నిరంతరం పని చేస్తున్న ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్న జగన్ తీరు మార్చుకోవాలని హెచ్చరించారు.

# బాపట్ల జిల్లా వార్త



## ఘనంగా జనసేన నేత జొన్న రాజేష్ పుట్టినరోజు

మంగళగిరి, డిసెంబర్ 4, ప్రభాతవార్త : జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు జొన్న రాజేష్ పుట్టిన రోజు వేడుకలను గురువారం కాపు సంఘ రాష్ట్ర నాయకులు తోట సాంబశివరావు ఆధ్వర్యంలో గౌతమ బుద్ధ రోడ్డు లో బంగ్లా వద్ద ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా



కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ టిడిపి నాయకులు రంగిశెట్టి నరేంద్ర (బాబి) హాజరై రాజేష్ చేత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జొన్న రాజేష్ జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, మరో వైపు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటున్నారని అన్నారు. రాజేష్ మరిన్ని పుట్టిన రోజులు జరుపు కోవాలని, ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు అనుగ్రహించాలని ఆకాంక్షి స్తూ, జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు మిరియాల సత్యనారాయణ, నిమ్మల నాగేశ్వరరావు, కోన మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లి పట్టణంలో కోటి సంతకాల సేకరణ పూర్తి

తాడేపల్లి, డిసెంబర్ 04, ప్రభాతవార్త : వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పిలుపుమేరకు మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి ఆదేశాల మేరకు తాడేపల్లి పట్టణ అధ్యక్షులు, పొన్నూరు నియోజకవర్గం పరిశీలకులు బుర్రముక్కు వేణుగోపాలసోమిరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తిచేసిన సందర్భంగా తాడేపల్లి పట్టణ అధ్యక్షులు



వేణుగోపాలసోమిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దొంతిరెడ్డి వేమారెడ్డి హాజరయ్యారు. వేదికపై తాడేపల్లి పట్టణ ఉపాధ్యక్షులు జీలగ పెదగాలయ్య, వేల్పుల ఏలీషా, ప్రధాన కార్యదర్శులు షేక్ సర్దార్, చిట్టిమల్ల స్నేహ సంధ్య, స్థానిక నాయకులు, గుంటూరు జిల్లా యాక్టివ్ కార్యదర్శి సింక గంగాధర్, పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలు దర్శి విజయశ్రీ పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ వివిధ విభాగాల నాయకులు మరియు వైసీపీ కుటుంబ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ, విద్యార్థుల మానసిక, శారీరక మార్పులపై చర్చ

తాడేపల్లి, డిసెంబర్ 04, ప్రభాతవార్త : గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టులో భాగంగా మండల పరిధిలోని ఉండవల్లి గ్రామంలో ఉన్న గాదె రామయ్య సీతారావమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో బాలల సంరక్షణ, విద్యార్థుల మానసిక, శారీరక మార్పులు మంచి నడవడిక టీచర్స్ యొక్క ముఖ్యపాత్ర గురించి స్కూల్ టీచర్స్ మరియు




సచివాలయ సిబ్బందితో చర్చా కార్యక్రమం ఏర్పాటు చేశారు. చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సిస్టర్ విద్య మాట్లాడుతూ బాలలు చాలా అడ్వాన్స్‌గా ఉంటున్నారని టెక్నాలజీ పెరుగుతున్న కొలది త్వరగా మోసపోతున్నర వారిలో ముఖ్యంగా బాలలు మరిముఖ్యంగా ఆడపిల్లలు ఆ జాబితాలో ఉంటున్నారని, పిల్లలు ఇంట్లో కంటే ఎక్కువగా స్కూల్లోనే ఉంటారు కాబట్టి వారిని స్నేహపూర్వకంగా మసలుకొని మంచి చెడు గురించి తెలియజేయాలని టీచర్స్‌తో జరిగిన సమావేశంలో తెలిపారు. ఉండవల్లి పంచాయితీ కార్యదర్శి ఏ.రామకృష్ణ మాట్లాడుతూ బాలల హక్కులు అంటే కేవలం జీవించే హక్కు, రక్షణ హక్కు పాల్గొనే హక్కు అభివృద్ధి చెందే హక్కు మాత్రమే కాదు వారి భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిల్లలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ ఎలాంటి సమస్య వచ్చినా మేమున్నాం అనే భరోసా కల్పించినట్లయితే రేపటి పౌరులుగా ఎదుగుతారన్నారు. జెడ్పిహెచ్ ప్రధానోపాధ్యాయిని సరోజిని దేవి మాట్లాడుతూ పిల్లల ఆసక్తిని గుర్తించి వారిని ఆదిశగా ప్రోత్సహించాలన్నారు. మహిళా పోలీస్ డి.సౌందర్య మాట్లాడుతూ బాలలపై హింస అనేది ఎక్కడ జరుగుతుంది, ఎలా జరుగుతుంది అంటే ముఖ్యంగా ఇంట్లో, స్కూల్లో కొన్ని పర్యాటక ప్రాంతాల్లో పనిచేసే ప్రదేశాల్లో ఇది ఎక్కువగా జరుగుతుందని, ఇలాంటివి తెలిసిన వెంటనే 1098టోల్‌ఫ్రీ నెంబర్‌కు తెలిపి వారిని రక్షించాలన్నారు. కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ స్టాఫ్ అత్తోట పోతురాజు, కె.అనూష, పి.అనిల్‌కుమార్, జె.ఇశ్రాయేల్, చిరంజీవి, పీఈటి, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శంకర విద్యాలయ 109 వార్షికోత్సవం

బాపట్ల, డిసెంబర్ 4, ప్రభాతవార్త: వేద, స్మార్థ, గురుకుల సంప్రదాయాలను ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తూ బాపట్లలో ధార్మిక, ఆధ్యాత్మిక విద్యకు కేంద్రబిందువుగా నిలిచిన శ్రీ శంకర విద్యాలయం ఆధ్వర్యంలో శ్రీ దత్తాత్రేయ జయంతి మహోత్సవాలు మరియు శంకర్ విద్యాలయ 109వ వార్షికోత్సవం ఉత్సవాలు వైభవోపేతమైన కార్యక్రమాలు గురువారం జరిగాయి. శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి లక్ష బిల్వార్చన శ్రీ దత్తాత్రేయ స్వామి వారిని భక్తిశ్రద్ధలతో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాలయ కమిటీ సభ్యులు, గురువులు,



విద్యార్థులు మంత్రోచ్చారణలతో పాల్గొని కార్యక్రమాన్ని వైభవోపేతంగా చేపట్టారు. సాయంత్రం ప్రముఖ కళాకారిణి అచ్యుతాని నవ్య లక్ష్మీ శిరీష భక్తి సంగీత కార్యక్రమం ఆధ్యాత్మికానందాన్ని పంచింది. భజనలు, కీర్తనలు మరియు దివ్యగానంతో భక్తి ప్రవచనం చేశారు.

## 'కూటమి' పాలనలో గ్రామాలకు మహర్దశ

చెరుకుపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త : గ్రామాలను సైతం పట్టణాల స్థాయిలో అభివృద్ధి చేసే విధంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఎం ఆర్ కె మూర్తి అన్నారు. గురువారం చెరుకుపల్లి గ్రామ శివారు చెన్నకేశవ నగర్ లో విద్యుత్ వీధిలైట్ల ఆధునీకరణను ఆయన ప్రారంభించారు. కాలనీలో 8 అంతర్గత రహదారులు ఏర్పాటు చేసిన వీధిలైట్లను ఆయన స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్



సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతంగా నిర్వహిస్తున్నామని ప్రజలు కూడా ఇందుకు సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సహకారంతో రానున్న కాలంలో కాలనీలో మరింత ఉన్నత స్థాయిలో విద్యుత్ సరఫరా ఆధునీకరణకు ప్రతిపాదనలు ఆమోద స్థాయిలో ఉన్నాయని ప్రతిపాదనలు ఆమోదం అనంతరం ఆధునీకరణ కూడా చేపట్టనున్నట్లు ఎం ఆర్ కే తెలిపారు. కాలనీకి గత సంవత్సరం 20 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణం కొంతమేరకు పూర్తి చేసామని మిగిలిన రోడ్డు నిర్మాణం త్వరలో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ గుమస్తా సంపత్ , ఎలక్ట్రీషన్ నాంచారయ్య, కాలనీవాసులు ఉప్పలపాటి వెంకటసుబ్బయ్య, గద్దె నాగేశ్వరరావు, వంగర హరికృష్ణ, గట్టు చంద్రశేఖర్ , నాగరాజు, అశోక్, రాఘవులు కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.

## రోశయ్య రాజకీయ ప్రస్థానం ఆదర్శనీయం: తూనుగుంట్ల సాయిబాబా

భట్టిప్రోలు(రేపల్లె), డిసెంబరు 4, ప్రభాతవార్త:నేటి సమాజానికి మాజీ గవర్నర్, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య రాజకీయ ప్రస్థానం ఆదర్శప్రాయమని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘాల సమాఖ్య మాజీ అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. గురువారం కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపర రాజకీయ చాణక్యునిగా రోశయ్య ప్రసిద్ధి చెందారని కొనియాడారు. 2009, 2010 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 15వ సిఎంగా పనిచేసిన రోశయ్య ప్రజాసంక్షేమంపైనే ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సత్ఫలితాలు సాధించారని సాయిబాబా గుర్తు చేశారు. 1933 సంవత్సరం జూలై 4వ తేదీ గుంటూరు జిల్లాలోని వేమూరులో జన్మించిన కొణిజేటి రోశయ్య గుంటూరు హిందూ కళాశాలలో



కామర్స్ డిగ్రీ విద్యాభ్యాసం పూర్తి చేశారని ఆయన చెప్పారు. 1968 సంవత్సరంలో తొలిసారిశాసన మండలిలో అడుగుపెట్టిన రోశయ్య రోడ్లు, రవాణాశాఖ మంత్రిగా సిఎం మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వంలో విశేష సేవలు అందించటం ప్రశంసనీయమని సాయిబాబా తెలిపారు. ఏడు పర్యాయాలు ఆర్థిక శాఖ మంత్రిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యకు లభించటం గర్వకారణ మన్నారు. అసెంబ్లీలో ఆర్థిక మంత్రిగా రోశయ్య అవలంబించిన తీరు ప్రతిపక్షాలను సైతం ఆకర్షించింద న్నారు. 2011-2016 కాలంలో తమిళనాడు గవర్నర్‌గా కొణిజేటి రోశయ్య ఆ పదవికి వన్నె తెచ్చారని సాయిబాబా చెప్పారు. కర్నాటక రాష్ట్రానికి గవర్నర్‌గా అదనపు బాధ్యతలను నాలుగేళ్ళపాటు సమర్థవంతంగా నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. 2018 సంవత్సరంలో కొణిజేటి రోశయ్య జీవన సాఫల్య పురస్కారం అందుకోవటం విశేషమన్నారు. 2021 సంవత్సరం డిసెంబరు 4వ తేదీ రోశయ్య భౌతికంగా దూరం కావటం అందరికీ ఆవేదనను మిగిల్చిందని సాయిబాబా వివరించారు. చరిత్రలో నిలిచిపోయిన మహోన్నత వ్యక్తిగా సాయిబాబా అభివర్ణించారు.

## ప్రజా నిర్ణయంతోనే పట్టణ మాస్టర్ ప్లాన్ చేపట్టాలి

బాపట్ల, డిసెంబర్4, ప్రభాతవార్త: ప్రజా వ్యతిరేకతతో కాకుండా, ప్రజా నిర్ణయంతోనే పక్కన నూతన మాస్టర్ ప్లాన్ చేపట్టాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. నూతన మాస్టర్ ప్లాన్ విధానంపై మరో నెలరోజుల పాటు గడువు పెంచడంతోపాటు ప్రజలకు అవగాహన సదస్సులు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్



రెడ్డికి వినతి పత్రంను తన వ్యక్తుల ద్వారా గురువారం అందజేయించారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ పట్టణభివృద్ధి ప్రణాళిక విభాగం ద్వారా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్, నూతన రోడ్ల ఏర్పాటు, రహదారుల విస్తరణ జోన్ల విధానంపై ఆశాస్త్రీయంగా, లోపా భూయిష్టంగా ప్రణాళిక సిద్ధం చేయడం సరైన విధానం కాదన్నారు. భవిష్యత్తులో బాపట్ల ప్రాంత ప్రజలకు నిర్మాణ అనుమతులు పై అసౌకర్యం కలగకుండా ప్రణాళిక బద్ధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి నూతన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ పరిశీలించిన తర్వాత బాపట్ల ప్రాంతంలో చిన్న, మధ్య తరగతికి చెందిన 2,3, లేదా నాలుగు సెంట్లు ఎన్నో తరాలుగా నివాసం ఉంటూ జీవనం సాగించే వారికి, నూతనంగా నిర్మాణాలు చేపట్టుటకు అనుమతులు లభించే విధంగా లేదన్నారు. ప్రస్తుతం ఉన్న రహదారులకు వినియోగం కాకుండా పక్కనే నూతన రహదారులు ప్రతిపదన చేయడం అనాలోచిత చర్య అన్నారు. అవసరానికి మించి ప్రస్తుత రహదారుల విస్తరణ ప్రతిపాదనలు చేయడం సహేతుకంగా లేదన్నారు. పట్టణ అభివృద్ధి ప్రణాళిక జోన్ల ఏర్పాటు తాకరారుగా ఉన్నదని సరైన ప్రతిపదిక కనిపించలేదన్నారు. ప్రస్తుతం ప్రకటించిన డ్రాఫ్ట్ ఆమోదం పొందితే ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోతారన్నారు., ప్రజలకు మరింత అవగాహన కల్పించి ప్రజల నిర్ణయం మేరకే నూతన డ్రాఫ్ట్ తయారు చేయాలన్నారు. ప్రధానంగా మాస్టర్ ప్లాన్ అభ్యంతర సేకరణ గడువు మరో 30 రోజులు పొడిగించి అన్ని వార్డులలో గ్రామ, వార్డు సచివాలయాలలో అవగాహన కల్పించే విధంగా మున్సిపల్ కమిషనర్, పట్టణ ప్రణాళిక అధికారి వారి నేతృత్వంలో గ్రామసభలు నిర్వహించాలన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేందుకు డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయాలం ఏర్పాటు

బాపట్ల, డిసెంబర్ 4, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేందుకు డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. బాపట్లలోని శీలం వారి పాలెంలో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై,



శాస్త్రోక్తరీతిలో వేద పండితుల మంత్రోత్సవాలతో డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయమును మరియు సమావేశ మందిరమును బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిత్తూరు జిల్లా నుండి రాష్ట్ర వ్యాప్తంగా 77 డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ మరియు అటవీ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రారంభించారన్నారు. అనంతరం డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత కార్యక్రమాన్ని ఆయన అధికారులతో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. బాపట్ల డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయమును జిల్లా పరిషత్ సాధారణ నిధులు 10 సెక్టోరియల్ నుండి 15.15 లక్షలతో కార్యాలయం, సమావేశ మందిరం, మరుగుదొడ్లను నవీకరించినందుకు ఖర్చు చేశామన్నారు. కార్యాలయ ఏర్పాటు ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో సంక్షేమ పథకాల అమలుపై నిత్యం పర్యవేక్షణ చేయడానికి ఈ కార్యాలయాలు కీలక కేంద్రాలుగా నిలుస్తాయన్నారు. అభివృద్ధి పనుల పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని, ప్రజలు ఎదుర్కొనే సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి ఇది దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పంచాయతీరాజ్ సహాయ సంచాలకులు పి జనార్దన్ రావు, బాపట్ల డివిజన్ అభివృద్ధి అధికారి సిహెచ్ విజయలక్ష్మి, పిడి డ్వామా విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, ఎమ్మార్వో సలీమా, బాపట్ల ఎంపీడీవో బాబురావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో స్విమ్మింగ్‌లో 15 మెడల్స్ సాధించిన కానిస్టేబుల్ నాగ బ్రహ్మారెడ్డి

బాపట్ల, డిసెంబర్4, ప్రభాతవార్త: పోలీస్ సిబ్బంది క్రీడల్లో కూడా సత్తా చాటాలని, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. స్విమ్మింగ్‌లో జాతీయ స్థాయిలో సత్తా చాటి బ్రాంజ్ మెడల్ సాధించిన కానిస్టేబుల్ పి. నాగ బ్రహ్మారెడ్డిని గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అభినందించి, మెడల్ తో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.



ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లా పిజిఆర్ఎస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న 2013 వ బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ పి.నాగ బ్రహ్మారెడ్డి, స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో నవంబర్ 21 నుండి 23 వరకు నిర్వహించిన 21వ నేషనల్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ లో పాల్గొన్నారన్నారు. 400 మీటర్ల ఫ్రీ స్టైల్ స్విమ్మింగ్ ను 6.44 నిమిషాలలో పూర్తి చేసి బ్రాంజ్ మెడల్‌ను సాధించాడన్నారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పి.నాగ బ్రహ్మారెడ్డి స్విమ్మింగ్ పోటీల్లో జాతీయ స్థాయిలో సత్తా చాటి బ్రాంజ్ మెడల్ గెలుచుకోవడం అభినందనీయమన్నారు. గతంలో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో జరిగిన స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని 15 మెడల్స్ సాధించి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేశాడన్నారు. ఎంతో పట్టుదల, కృషి, సాధన ఉంటేనే ఇది సాధ్యమవుతుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే స్విమ్మింగ్ పోటీల్లో కూడా పాల్గొని సత్తా చాటాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పోలీస్ శాఖ విధులు ఎంతో ఒత్తిడితో కూడుకున్నవని, పోలీస్ విధుల్లో విశ్రాంతి సమయం ప్రత్యేకంగా ఉండదని, శాంతి భద్రతల సమస్యలు తలెత్తినప్పుడు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండవలసి ఉంటుందన్నారు. క్రీడల ద్వారా మానసిక ఒత్తిడిని సులభంగా జయించవచ్చని, క్రీడల వల్ల శరీరం దృఢంగా మారడంతోపాటు ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న వారు బ్రహ్మారెడ్డిని ఆదర్శంగా తీసుకొని క్రీడా పోటీల్లో పాల్గొని సత్తా చాటాలన్నారు. క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచే పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు

బాపట్ల, డిసెంబర్4, ప్రభాతవార్త: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు, ఎరువుల లభ్యత, సీజనల్ వ్యాధుల నియంత్రణ ఇతర ప్రాధాన్యత ఆరోగ్య అంశాలు, పాజిటివ్ పబ్లిక్ పెరస్పన్, డాక్యుమెంట్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో సమావేశం నిర్వహించారు. బాపట్ల నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ స్థానిక కలెక్టరేట్లోని మినీ వీక్షణ సమావేశం మందిరం నుండి విక్షణ సమావేశలో



పాల్గొన్నారు. ఈసంద్భంగా సిఎస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎక్కడా గోనె సంచులు కొరత లేకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి వేగవతంగా ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, రైతుల నుండి ఫిర్యాదులు రాకూడదన్నారు. ఎరువుల కొరత రాకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. స్క్రబ్ టైఫస్ వ్యాధిపై స్టాండర్డ్ గైడ్లైన్స్ జారీ చేశామని ఆయన తెలిపారు. టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. వాటర్ బోర్న్, వెక్టార్ బోర్న్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. రెగ్యులర్ ఫుడ్ టెస్టులు అన్ని వసతి గృహాలు, ఇతర చోట్ల వంటశాలలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి టెస్టులు నిర్వహించాలని ప్రతి శనివారం డ్రై డే నిర్వహించాలన్నారు. పట్టణ ప్రాంతాలలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ భావన విశిష్ట, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, ఇన్చార్జి జిల్లా వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ అనంతరాజు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా పౌర సరఫరాల అధికారి జమీర్ భాష, డి. ఎం సివిల్ సప్లై శ్రీలక్ష్మి, డిఎం మార్క్ ఫెడ్ కరుణ శ్రీ, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఘంటసాల జయంతి

భట్టి ప్రోలు(రేపల్లె), డిసెంబరు 4, ప్రభాతవార్త:గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు సన్నివేశాన్ని పూర్తిగా అవగాహన చేసుకున్న తర్వాత మాత్రమే భావ ప్రకటనతో పాడిన ఆణిముత్యాలు వంటి ఎన్నెన్నో పాటలు ప్రేక్షకులను రంజింపజేశాయని వివేకానంద విగ్రహ సాధన కమిటీ నిర్వాహకుడు బండారు శ్రీనివాసరావు



చెప్పారు. గురువారం భట్టి ప్రోలు బౌద్ధస్థూపం ఎదుట మినీట్యాంక్ బండపై గల ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహానికి వంగర చలమయ్య సిద్ధాంతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఘంటసాల 103వ జయంతి సందర్భంగా పలువురు ప్రముఖులు ఘనంగా నివాళుల ర్పించారు. విదేశాలకు వెళ్ళొచ్చిన జి.బోసు, బి.శ్రీనివాసరావు, మరి కొందరిని దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఘంటసాల అభిమానులు పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో మద్దా లీలా మోహనరావు, బి.శ్రీనివాసరావు, కె.సాంబశివరావు, సిహెచ్.రామకోటేశ్వరరావు, జొన్నాదుల రామాంజనేయులు, కె.పార్థసారధి, తిరువీధుల బుల్లబ్బాయి, వి.నాగేశ్వరరావు, నాగరాజు, పి.శివరామ ప్రసాద్, ఆర్.సత్యనారాయణ మూర్తి, వేల్పూరు శ్రీనివాసరావు, బి.రాంప్రసాద్, కె.చిందబరరావు, ఎ.హనుమంతరావు, చెన్నా వెంకట ఉమామహేశ్వరరావు, చల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 216 కోస్తా జాతీయ రహదారి విస్తరణకు చర్యలు: బాపట్ల ఎంపి కృష్ణప్రసాద్

రేపల్లె, డిసెంబరు 4, ప్రభాతవార్త:జాతీయ రహదారి 216 విస్తరణపై డిపిఆర్ కోసం కన్సల్టెంట్ నియామకానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్



గడ్కరీని కోరినట్లు బాపట్ల పార్లమెంట్ సభ్యుడు, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ గురువారం ఒక ప్రకటన విడుదలచేశారు. జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలని విజ్ఞప్తి చేశామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక రూపొందించడానికి కన్సల్టెంట్‌ను నియమించాలని గడ్కరీకి సూచించినట్లు ఆయన తెలియజేశారు. బాపట్ల పార్లమెంటు పరిధిలోని 216 జాతీయ రహదారి విస్తరణ పనులు వేగవంతమైతే రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని ఆయన చెప్పారు. అదే విధంగా ఆర్థికాభివృద్ధితో పాటు తీరప్రాంత పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని కేంద్ర మంత్రి గడ్కరీకి వివరించగా సానుకూల స్పందన లభించిందని పార్లమెంట్ సభ్యుడు తెన్నేటి కృష్ణప్రసాద్ వివరించారు.

## అంబేద్కర్ వర్ధంతిని జయప్రదం చేయాలి

రేపల్లె, డిసెంబరు 4, ప్రభాతవార్త:రేపల్లె పట్టణంలో ఈ నెల 6వ తేదీ సాయంత్రం 4 గంటలకు నిర్వహించే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కమిటీ నిర్వాహకులు తెలిపారు. గురువారం రేపల్లె అంబేద్కర్ భవన్‌లో ప్రజాస్వామ్యవాదులు, అంబేద్కర్, దళిత, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల ప్రతినిధులు అంబేద్కర్ వర్ధంతి పోస్టర్లను విడుదల చేశారు. అంబేద్కర్ విగ్రహం ఎదుట బౌద్ధపూజ



జరుగుతుందని ప్రజలు తరలిరావాలని వారు కోరారు. ప్రత్యేక ఆహ్వానితులుగా శాస్త్రవేత్తలు డాక్టర్ వీర్రాజు, డాక్టర్ మల్లేపల్లి రఘు హాజరవుతారని చెప్పారు. పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమంలో దోవా రమేష్ రాంజీ, డి.సాంబశివరావు, సిహెచ్.మణిలాల్, ఎ.బిక్షాలు, పి.హనోక్, ఆర్.కోదండరామ్, కిషోర్, కె.రాజీవ్, ఎన్.సురేష్, నాగదేవత, భాస్కర్, మొహిద్దీన్, జె.బుజ్జి, కె.సుధీర్, ఎన్.కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంస్కరణలతో ప్రజాసంక్షేమం: అనగాని శివప్రసాద్


రేపల్లె, డిసెంబరు 4, ప్రభాతవార్త:పరిపాలనా సౌలభ్యం కోసం డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయం ప్రయోజనకరంగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు, రేపల్లె నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు. గురువారం రేపల్లె పట్టణంలో డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాన్ని ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించే పంచాయతీరాజ్ వ్యవస్థలకు అవసరమైన అధికారాలతో పాటు బాధ్యతలను అప్పగించేలా కూటమి ప్రభుత్వం కీలకమైన చర్యలు తీసుకోవడం ప్రశంసనీయమన్నారు.



డిడిఓ నియంత్రణలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ విభాగాలు ఉంటాయని, డివిజన్ స్థాయిలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ సులభతరం కాగలదని అనగాని శివప్రసాద్ చెప్పారు. ఏక కాలంలో 77 డిడిఓ కార్యాలయాలు రాష్ట్రంలో ప్రారంభించటం నూతన సంస్కరణలలో సరికొత్తదనమని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో సంక్షేమ కార్యకలాపాలు వేగవంతమవడానికి డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు పనిచేస్తాయని ఆయన తెలిపారు. వర్చువల్ పద్ధతితో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ డిడిఓ కార్యాలయాలను ప్రారంభించటం అభినందనీయమన్నారు. తప్పనిసరిగా పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం కాగలదని అనగాని శివప్రసాద్ చెప్పారు. నూతన మార్పులతో 57,58 ఉత్తర్వులు జారీకావటం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి విధానాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని అన్ని విభాగాల డివిజన్ అధికారులు డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయం నుంచే సేవలు అందించే పరిస్థితి అందుబాటులోకి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు, అధికారులకు మధ్య సత్సంబంధాలు ఏర్పడి పాలనా పరంగా ఉత్తమ ఫలితాలను సాధించేందుకు వీలేర్పడుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీవో ఎన్.రామలక్ష్మి, డిడిఓ పద్మ, రేపల్లె డివిజన్‌లోని ఎంపిడిఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంచి పరిపాలన దక్షుడు రోశయ్య

వేమూరు డిసెంబర్ 4 (ప్రభాతవార్త) : దివంగత మాజీ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య నాలుగో వర్ధంతిని ఆయన స్వగ్రామమైన వేమూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ రోడ్‌లో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ డాక్టర్ కొణిజేటి రోశయ్య పరిపాలన దక్షుడుగా పేరు పొందటమే కాకుండా





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేశారన్నారు. అదే రీతిలో వేమూరు గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరన్నారు. కొందరు ఆయన కీర్తిని గుర్తించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు నంబూరు గాంధీ మాటాడుతూ డాక్టర్ కొణిజేటి రోశయ్య ఆర్థిక శాఖ మంత్రిగా మంచి పేరు ప్రఖ్యాతలు పొందారని కొనియాడారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు బాదం వెంకటసుబ్బయ్య, తాళ్ళూరు శ్రీనివాస్, కొమ్మూరి రమణ, నేరెళ్ళ వెంకట సుబ్బారావు, అత్తోట శ్రీనివాస్, నారాయణ, గోనుగుంట్ల మురళి, కొమ్మూరి గోపి, కొలిపాకుల శివశంకర్, నంబూరు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భట్టిప్రోలు బ్రాంచ్ -02697, భట్టిప్రోలు, బాపట్ల జిల్లా - 522256.
చరాస్తుల తొలగింపు కొరకు ప్రకటన (రిమైండర్-1)
గౌరవనీయమైన ఒంగోలులోని గౌరవనీయ చీఫ్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు యొక్క ఉత్తర్వు Crl. M.P. No:306/2025 ప్రకారం శ్రీమతి శొంఠి కళ్యాణి, భర్త : వెంకటేశ్వరరావు, డి.నెం.5-67, ...
తేది: 04-12-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: భట్టిప్రోలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

5-12P8exfHMNWJQE 8 VJA_5-12P8exfHMNWJQE.qxd 05/Dec/25 12:02 AM Page 1



# రెండేళ్ల 'గ్యారంటీ' ప్రజాపాలన

## ఉచిత బస్సు ప్రయాణం: రూ.8,402 కోట్లు, రూ.500కు గ్యాస్ సిలిండర్: రూ. 700 కోట్లు

## 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు: రూ.3,438 కోట్లు

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ స్కూళ్లు: రూ.15,600 కోట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 4:** మార్పు దిశగా ప్రజా ప్రభుత్వం అభివృద్ధితో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి గ్యారంటీ ఇచ్చింది. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్దిదారులకు ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించింది. ఈ మేరకు వివరాలను తెలియజేస్తూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కార్యాలయం గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. రెండేళ్లలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలన్నీ రాష్ట్రంలో కోటికిపైగా కుటుంబాలకు గ్యారంటీగా ఆర్థిక చేయూతను అందించాయి. ఫ్రీ బస్ పథకంతో మహిళల సాధికారతకు అడుగులు పడ్డాయి. గ్యాస్ సిలిండర్స్‌పై సబ్సిడీతో మహిళలకు బండ భారం తగ్గింది. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచడంతో పేదల ఆరోగ్యానికి మరింత భరోసా లభించింది. 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్ అందించటంతో పేద కుటుంబాలు కరెంటు బిల్లుల భారం నుంచి ఉపశమనం పొందారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పేదల సొంతింటి కల నెరవేరుతోంది. గడిచిన రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రజాపాలన కొనసాగుతుంది. ఆర్థికపరమైన కష్టనష్టాలున్నా ఇచ్చిన మాటను నిలుపుకునేందుకే ప్రాధాన్యతను ఇస్తోంది. ప్రభుత్వం కొలువుదీరిన 48 గంటల్లోనే ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోని మహిళలు, ఆడబిడ్డలు, ట్రాన్స్ జెండర్లు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తు న్నారు. సగటున రోజుకు ఏకంగా 34.32 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు పథకాన్ని వినియోగించు కుంటున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 1వ తేదీ నాటికి రూ.8,402 కోట్లు మహిళలు ఆదా చేసుకున్నారు. చదువు కోసం దూర ప్రాంతా లకు వెళ్లే బాలికలకు ఈ పథకం ఎంతో ఊరటనిచ్చింది. బాలికల స్కూల్, కాలేజీల్లో డ్రాప్ అవుట్ అయ్యే శాతాన్ని తగ్గించింది. ఉపాధి కోసం ఊర్లు దాటి వెళితే సగం జీతం బస్ ఛార్జీలకే పోతుందనుకునే సగటు మహిళకు ఫ్రీ బస్ పథకం వెన్నుదన్నుగా నిలిచింది. రోజువారీగా పనులకు వెళ్లి సంపాదించుకునే మహిళలకు డబ్బులు ఆదా చేసుకుంటున్నారు. పని చేసుకునే మహిళల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తో ంది. పేదింటి మహిళలకు గ్యాస్ ఖర్చులు తగ్గించేందుకు ప్రభుత్వం సబ్సీడీ గ్యాస్ పథకాన్ని ప్రారంభించింది. రూ.500లకే గ్యాస్ సిలిండర్ను అందిస్తుంది. మిగతా మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తోంది.

ఇప్పటివరకు రాష్ట్రంలో 42.90 లక్షల కుటుంబాలు గ్యాస్ సబ్సిడీతో లబ్ధి పొందుతున్నారు. వీరి పేరిట చెల్లించాల్సిన దాదాపు రూ.700 కోట్ల సబ్సిడీని ప్రభుత్వమే భరిస్తోంది. అంతమేరకు నెలనెలా భారం తగ్గి సదరు పోగు చేసుకున్న డబ్బులను కుటుంబ అవసరాలకు వినియోగిస్తున్నారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత గృహ విద్యుత్తును అందించే గృహ జ్యోతి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడే గృహ వినియోగదారులందరికీ జీరో బిల్లులు జారీ చేసింది. దీంతో దాదాపు 52.28 లక్షల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గింది. ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు రూ. 3438 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం విడుదల చేసింది. తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతికి భారీ పథకాలు అమలు చేసింది. ఎకరానికి రూ.12 వేల చొప్పున రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా నిధులు పంపిణీ పంపిణీ చేసింది. మొత్తం 1,57,51,000 ఎకరాలకు 69,86,548 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ నిధులు జమ చేసింది. ఈ ఏడాది వానాకాలం పంటలకు రికార్డు వేగంతో రైతు భరోసా నిధులు పంపిణీ చేసింది. గతంలో ఎన్నడూ లేనంత వేగంగా కేవలం 9 రోజుల్లోనే రూ.8,744 కోట్లు జమ చేసింది.

తెలంగాణ ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12వేలు ఆర్థిక సహాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద, లబ్ధిదారుల ఖాతాల్లో రెండు విడతల్లో రూ.6,000 చొప్పున డబ్బు జమ చేసింది. 2025 జనవరి 26 నుంచి ఈ పథకం అమల్లోకి వచ్చింది. సన్న ధాన్యం పండించే రైతులను ప్రోత్సహించేందుకు ప్రతి క్వింటాల్ కు రూ. 500 అదనంగా బోనస్ రూపంలో ప్రభుత్వం అందిస్తుంది. కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు అమ్మిన రైతులకు మద్దతు ధరకు అదనంగా బోనస్ చెల్లించింది. దీంతో రాష్ట్రంలో సన్నరకాల వరిసాగు విస్తీర్ణం పెరిగింది. ఈ సీజన్లో ఇప్పటికే సన్నాలు అమ్మిన రైతులకు రూ.314 కోట్ల బోనస్ చెల్లించింది. రైతులకు ఒకేసారి రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేసింది. ఏకంగా 25.35 లక్షల మంది రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేసింది. తొలి ఏడాదిలోనే రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసింది. ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమల్లోకి తెచ్చింది. లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపడుతుంది. ఇండ్లు మంజూరైన వారికి మహిళ సంఘాల ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తున్నారు. నిధులను నేరుగా దశలవారీగా లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తుండటంతో నిర్మాణాలు పుంజుకుంటు న్నాయి. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఏండ్ల నుంచి కలలగన్న తమ సొంత ఇండ్లలోకి గృహ ప్రవేశాలు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా ఈ ఏడాది ప్రతి శాసనసభా నియోజకవర్గానికి 3,500 చొప్పున రూ.22,500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే మూడు లక్షలకు పైగా ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయి. ఇప్పటివరకు నిర్మాణాలు పూర్తిచేసుకున్న ఇండ్లకు రూ.3,200 కోట్లకు పైగా నిధులు ప్రభుత్వం విడుదల చేసింది. ఏళ్ల తరబడి అడవుల్లో ఉంటూ గూడు సరిగాలేని ఐటీడీఏల్లోనూ ఇందిరమ్మ సొంతింటి కలలు నెరవేరాయి. చెంచులు నివసించే ఉట్నూరు, భద్రాచలం, మున్ననూర్, ఏటూరు నాగారంలోని నాలుగు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థల పరిధిలోని 10 వేల మంది చెంచులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయటం చారిత్రాత్మక నిర్ణయం. ఆరోగ్య శ్రీ పరిధిని రూ. 10 లక్షలకు పెంచింది. దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు ధైర్యంగా కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకుంటున్నాయి. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా గుర్తించిన 1835 రకాల జబ్బులకు వైద్యం చేయించుకునే వెసులబాటు ప్రభుత్వం కల్పించింది. గుండె, కాలేయం, కిడ్నీ జబ్బులు, అవయవ మార్పిడి లాంటి ఖరీదైన చికిత్సలు ఇప్పుడు పేదలకు అందుబాటులోకి వచ్చాయంటే ప్రజా పాలన వల్లనే సాధ్యమైంది. మునుపటిలా వైద్యం కోసం బాధితులు ఎక్కువ సమయం నిరీక్షి ంచ కుండానే దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోపే ఆరోగ్య శ్రీ ట్రస్టు ద్వారా ఆమోదం పొందే వ్యవస్థను తయారు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత విద్యను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తుంది. ప్రస్తుతం 78 పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్నాయి. వీటికి ప్రభుత్వం రూ.15,600 కోట్ల బడ్జెట్ కేటాయించింది.

# మేడిగడ్డ ఏడో బ్లాక్ పూర్తిగా తొలగించాల్సిందే

## మూడు బ్యారేజీల డిజైన్లు, టెస్టుల రిజల్ట్స్‌కు అనుగుణంగానే కాళేశ్వరం పునరుద్ధరణకు ప్రీబిడ్ సమావేశం

**హైదరాబాద్, డిసెంబరు4,ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారేజిలో కుంగిపోయిన ఏడవ బ్లాక్‌తోపాటు, భవిష్యత్‌లో కుంగిపోయేందుకు అవకాశం ఉన్న బ్లాక్‌లను తొలగించి పునర్నిర్మాణం చేయాలని గురువారం ఇఎన్‌సి జనరల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రిబిడ్ సమావేశంలో తెలంగాణ ఇరిగేషన్‌శాఖ, ఎన్‌డిఎస్‌ఏ నిపుణుల కమిటీ నిర్ణయానికి వచ్చారు. టెస్టుల రిజల్స్‌కు అనుగుణంగా డిజైన్లు కాళేశ్వరం బ్యారేజీల రిపేర్లపై సంస్థలతో ప్రీబిడ్ మీటింగ్ టెస్టులను సీడబ్ల్యూపీఆర్ఎస్ చేస్తుందని అధికారులలో స్పష్టత వచ్చింది. ఐఐటీతో కలిసి జాయింట్ వెంచర్‌గా ఏర్పడే సంస్థకు మరమ్మతు బాధ్యతలు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని అంటున్నారు. జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికారసంస్థ సూచనలకు సాంకేతిక ఫైనాన్సియల్ బిడ్స్ దాఖలుచేసిన ఆర్వీ అసోసియేట్స్ ఐఐటీ మద్రాస్ జెవికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కూడా చర్చజరుగుతోంది. మేడిగడ్డ ఏడో బ్లాక్‌పైనా చక్కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు సంబంధించి ప్రైస్‌బిడ్లను దాఖలు చేసిన సంస్థలతో ఇఎన్‌సి జనరల్ కీలక సమావేశం నిర్వహించారు. బ్యారేజీల రిపేర్లకు సంబంధించిన సాంకేతిక అంశాల చిక్కుముడులను సంస్థలు లేవనెత్తాయి. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి పునరుద్ధరణ డిజైన్లను ఇచ్చేందుకు నీటిపారుదలశాఖ 'ప్రయోజనవ్యక్తీకరణ' ఇవోఐ ద్వారా మరమ్మతులు చేయడానికి టెండర్లు పిలిచారు. ఐదు సంస్థలు తమ ప్రయోజన వ్యక్తీకరణ కోసం బిడ్స్ వేయగా అందులో నుంచి మూడు సంస్థలు ఆర్వీ అసోసి యేట్స్ ఐఐటీ మద్రాస్ స్పెయిన్‌కు చెందిన ఐప్రీసస్ జాయింట్ వెంచర్, పోలవరం డయాఫ్రమ్ వాల్ డిజైన్ చేసిన ఆఫ్రీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డీఎంఆర్ ఆర్టీఎం ఇంట్రాప్లాన్ సిగ్మా జేవీలకు ఇరిగేషన్ శాఖ ప్రైస్= బిడ్లను ఆహ్వానిస్తూ నిర్ణయం తీసుకుంది. డిజైన్లతో పాటు ఆయా బ్యారేజీలకు టెక్నికల్ ఇన్వెస్టిగేషన్స్ కూడా చేయాలా అని సంస్థలు ప్రశ్నించాయి. అయితే, టెస్టులు చేయాల్సిన అవసరం లేదని, సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ కావాల్సిన పరీక్షలను చేస్తుందని అధికారులు సంస్థలకు సూచించారు. ఆ ఇన్వెస్టిగేషన్స్ ఫలితాలకు అనుగుణంగా బ్యారేజీలకు పునరుద్ధరణ డిజైన్లు ఇవ్వాల్సి ఉంటుందని సంస్థలకు క్లారిటీ ఇచ్చారు. ఈవోఐ నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్టుగా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ డిజైన్లు ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. టెక్నికల్ క్వాలిఫికేషన్ ఉంటేనే, ప్రైస్‌బిడ్లతో రిక్వెస్ట్‌ఫర్‌ప్రపోజల్ బిడ్లను ఈ నెల 12న ఓపెన్ చేయనున్నారు. అయితే, ప్రైస్ బిడ్లు తక్కువ రేటుకు కోట్ చేసిన సంస్థలకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వకుండా.. అన్ని సాంకేతిక అర్హతలు ఉన్న సంస్థకే రీహాబిలిటేషన్ డిజైన్ల బాధ్యతలను అప్పగించాలని అధికారులు భావిస్తున్నారు.

# ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి చేయడం తగదు

## లోక్‌సభలో ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు 2010 ఆగస్టు 23కు ముందు నియమితులైనవారు టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలని ఆదేశించడం తగదని లోక్‌సభలో ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉపాధ్యాయుల సమస్యలను గురువారం పార్లమెంట్ లో కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు. 2010 ఆగస్టు 23కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు అకస్మాత్తుగా టెట్ పరీక్షను తప్పనిసరి చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. దీని వల్ల లక్షలాది ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు. టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి చేయడం పూర్తిగా అన్యాయం, వారి ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉందని అన్నారు. అలాగే వేలాది సీనియర్ ఉపాధ్యాయుల భవిష్యత్ సంక్షోభంలో పడుతుందని సభదృష్టికి తీసుకొచ్చారు. ఉపాధ్యాయుల హక్కులను రక్షి ంచడానికి కేంద్రం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైతే ఆర్‌టిఇ చట్టం- 2009, ఎన్‌సిటిఇ చట్టం -1993 లలో తగిన సవరణలు చేయాలని డిమాండ్ చేశారు.



సనత్‌నగర్ ఇండస్ట్రియల్ ఏరియాలో పర్యటించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు

# ప్రజావసరాలకే పరిశ్రమ భూములు

## సనత్‌నగర్ ఇండస్ట్రియల్ ప్రాంతంలో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పర్యటన

**సంజీవరెడ్డినగర్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** పరిశ్రమ భూములను ప్రజల అవస రాలకే ఉపయోగించాలని, మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీని వాస్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం సనత్‌నగర్‌లోని ఇండస్ట్రియల్ ప్రాంతంలో ఎమ్మెల్సీ నవీన్‌రావు, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వేంకటేష్ యాదవ్‌లో కలిసి పర్యటించారు. ఆయన మాట్లాడుతూ కాలక్రమేణా జనాభా పెరగడం, నగరం విస్తరిస్తున్న క్రమంలో పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించడం జరిగిందన్నారు. అయితే ఆయా పరిశ్రమల భూములను అతి తక్కువ ధరలకు బడా వ్యక్తులకు కట్టబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ధ్వజమెత్తారు.

ఒక్కో ఎకరం 6.31 కోట్ల రూపాయలకే దత్తం చేయాలని చూస్తుందని ఆరోపించారు. నగర పరిధిలో 21 ప్రాంతాల్లో ఉన్న 9,292 ఎకరాల ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్సఫ్మేషన్ పేరుతో తక్కువ ధరకు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తుందన్నారు.

ఈ పాలసీ వెనుక సుమారు 5 లక్షల కోట్ల రూపాయల కుంభ కోణం దాగుందని చెప్పారు. పరిశ్రమ లకు చెందిన భూములలో 50 శాతం ప్రజల అవసరాలకు ఉపయోగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు.

# తెలంగాణ గోశాల సంపర్క్ ప్రముఖ్‌గా ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి నియామకం

**హైదరాబాద్, డిసెంబరు4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంత గోశాల సంపర్క్ ప్రముఖ్‌గా ఊట్కూరి రాధాకృష్ణారెడ్డిని నియమించారు. ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి గత మూడు దశాబ్దాలకు పైగా గోమాత సేవలో పూర్తి సమయాన్ని తన జీవి తాన్ని కేటాయించారనీ ఆయనను తెలంగాణ ప్రాంత గోశాల సంపర్క్‌గా నియమిస్తే దేశీయ గోసంతతి కాపాడేందుకు మార్గం సుగమం అవుతోందని జాతీయ గోరక్ష సహప్రముఖ్ కేశవ్ ప్రతిపాదించారు. హైదరాబాదులో రాష్ట్ర స్థాయి సమావేశంలో క్షేత్ర సంఘటన మంత్రి యాదగిరి రావు, తెలంగాణ ప్రాంత విశ్వహిందూ పరిషత్ సహకార దర్శి రమేష్, తెలంగాణ ప్రాంత గోరక్ష ప్రముఖ ఈసంపల్లి వెంకన్న, ఇతర ముఖ్య గోరక్ష రాష్ట్ర కమిటీ సభ్యులు తెలంగాణ ప్రాంత టోలీ సభ్యులు రాధాకృష్ణారెడ్డిని గోశాల సంపర్క్‌గా బలపరిచారు. ఉత్తర తెలంగాణలోని దాదాపు ఆరు ఉమ్మడి జిల్లాలో పర్యవేక్షణ ఎన్నో వేల గోమాత లను కబేళాల నుంచి కాపాడి ఎంతోమంది ఆసక్తి కలిగిన రైతులకు ఇస్తూ గో సేవను ప్రోత్సహిస్తూ, దేశీయ గోమాత సంతతిని కాపాడాలని రాధకృష్ణారెడ్డి కంకణం కట్టుకున్నారని కేశవ్ పేర్కొన్నారు.

# సాఫీగా పంచాయతీ ఎన్నికల కోసం పటిష్ట భద్రత

## ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఎస్‌పిలతో డిజిపి శివధర్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మొదలైన పంచాయతీ ఎన్నికల నగారా నేపథ్యం లో డిజిపి శివధర్‌రెడ్డి క్షేత్రస్థాయిలో భద్రతను నేరుగా పర్య వేక్షించసాగారు. ఇందులో భాగంగా గురువారం ఉమ్మడి నిజామాబాద్, ఆదిలా బాద్ జిల్లాల ఎస్‌పిలతో పాటు ఇతర ఉన్నతాధికా రులతో ఆయన నేరుగా భేటీ అయ్యారు. మొదట గురువారం ఉదయం కామారెడ్డిలో కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు సంబంధించిన ఎన్నికలపై డిజిపి శివధర్‌రెడ్డి సమీక్షించారు. ఆ తరువాత సా యంత్రం ఆదిలాబాద్‌లో ఆదిలాబాద్, మంచి ర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల ఎస్‌పి లతో సమీక్షిం చారు. ఈ సమావేశాలకు ఆయా జిల్లాల ఎస్‌పిలు రాజేష్ చంద్ర, సాయి చైతన్యతోపాటు నిఖితాపంత్, సహా ఇతర అధికారులు పాల్గొ న్నారు. ఈ సందర్బంగా డిజిపి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నిలు సాఫీగా జరిగేందుకు పటిష్ట భద్రతను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలలో కట్టుదిట్టంగా బందోబస్తు వుండేలా చూడాలని ఆయన ఆదేశించారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా వుంచి వారి పట్ల కఠినంగా వుండాలని కోరారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని డిజిపి కోరారు. బందోబస్తు ఏ ర్పాటుపై డిజిపి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎన్నికల నేపథ్యంలో నేరగాళ్లను బైండోవర్ చేయాలని, సరిహద్దుల్లో చెక్ పోస్టు లను ఏర్పాటు చేయాలని, తనిఖీల సందర్భంగా స్వాధీనం చేసుకున్న వస్తువు లను కోర్టులకు అప్పగించాలని డిజిపి కోరారు. పోలింగ్ రోజున మొబైల్ బృందా లు, క్విక్ రెస్పాన్స్ బృందాలు ఎలా వ్యవహరించాలనే దానిపై డిజిపి జిల్లాల ఎస్‌పిలకు వివరించారు. పంచాయితీ ఎన్నికలను ఆయా గ్రామాల ప్రజలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటారని, ఈ సమయంలోనే ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసులు భద్రతను ఏర్పాటు చేయాలని డిజిపి కోరారు. పోలింగ్ రోజున సున్నితమైన కేంద్రాల వివరాలను డిజిపి అడిగి తెలుసుకుని అక్కడ ఎలా వ్యవహరించాలనే దానిపై కు లంకుశంగా వివరించారు. ఎన్నికలను ఎవరైనా ప్రభావితం చేయాలని చూస్తే కఠినంగా వ్యవహరించాలని డిజిపి ఆదేశించారు. ఎన్నికల తరువాత విజయోత్సవ ర్యాలీలు గొడవలకు దారితీసే అవకాశం వుండడంతో వీటిని అనుమతించరాదని ఆయన కోరారు. జిల్లాలలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో వున్నందున ముందస్తు అనుమతులు లేకుండా ఎవరూ ఎలాంటి కార్యక్రమాలను నిర్వహించకుండా చూడాలని ఆయన కోరారు. కాగా అంతకు ముందు నిర్మల్ జిల్లాలో ఎల్లంపల్లి వద్ద పోలీసు అధికారుల కోసం నిర్మించిన భవనాలను డిజిపి శివధర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జి ల్లా ఎస్‌పి జానకీ షర్మిల, కలెక్టర్ మహేశ్వర్ రెడ్డి, పి అండ్ ఎల్ ఐజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




గురువారం ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఎస్‌పిలతో పాటు ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న డిజిపి శివధర్‌రెడ్డి తదితరులు

# బిసి రిజర్వేషన్ల కోసం యువకుని ఆత్మహత్యయత్నం

## ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న యువకుడు

**హైదరాబాద్ (మేడిపల్లి), డిసెంబరు 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో అన్ని రాజకీయ పార్టీలు విఫల మయ్యాయని ఆవేదనతో ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ముద్దం నగర్ జగద్గిరిగుట్టకు చెందిన సాయి ఈశ్వర్ (30) అతనికి భార్య కవిత ముగ్గురు పిల్లలు ఉన్నారు. అతను డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయానికి వచ్చాడని, మల్లన్నను కలవాలని సిబ్బందికి తెలియజేశాడు. ప్రస్తుతం మల్లన్న అందుబాటులో లేడని, రేపు ఉదయం రావాలని చెప్పి పంపించారు. దీంతో కిందకు వచ్చిన యువకుడు క్యూ న్యూస్ కార్యా లయం ఎదుట పెట్రోల్ పోసుకుని నిప్పం టించుకున్నాడు.

వెంటనే స్థానికులు మంటలు ఆర్పేందుకు యత్నించడంతో పాటు ఫైర్ ఇంజన్, స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. తక్షణమే గాయ పడిన యువకుని గాంధీ ఆస్పత్రికి తరలిం చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మల్లన్న యువకుడిని పరామర్శించేందుకు గాంధీ ఆస్పత్రికి వెళ్ళి, ఆత్మహత్య యత్నానికి గల కార ణాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి వివరాలు తెలి యా ల్సి ఉందని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రూపాయి విలువ పతనం బిజెపి పాలన వైఫల్యానికి నిదర్శనం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు మహాధర్నా చేయడం విడ్డూరం: ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త:** రూపాయి విలువల పతనం చెందడం బిజెపి పాలన వైఫల్యా నికి నిదర్శనమని మూడుసార్లు దేశంలో పాలన చేపట్టిన మోడీ ఏదైనా ఒక్కటంటే ఒక్క మంచి అభివృద్ధి పథకం రూపొందించారా అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. రుపాయి విలువ డాలర్‌తో పోల్చితే 90 రూపా యలకు చేరిందనీ బిజెపి పాలన వల్ల అంతర్జా తీయగా దేశం పరువు పోతుందనీ ప్రభుత్వ విప్ ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి మహా ధర్నా చేస్తుందని రామచందర్ రావు చెపుతు న్నాడం విడ్డూరంగా ఉందని అభవర్ణించారు. మహా ధర్నా ఎందుకు చేస్తుంది? ఏ మొహం పెట్టు కొని బిజెపి నాయకులు ధర్నా చేస్తారు? తెలంగాణ కు కేంద్రం నుంచి ఏం తీసుకొచ్చారని ధర్నా చేస్తారు? మెట్రోకు అనుమతి ఇచ్చారా? రీజనల్ రింగ్ రోడ్డుకు నిధులు ఇచ్చారా? మూసీకి నిధులు ఇచ్చారా? తెలంగాణ కు అదనం గా మీరు చేసిన సాయం ఏమిటి? అని ఆయన బిజెపి రాష్ట్ర అధ్య క్షుడిని ప్రశ్నించారు. మా ముఖ్యమంత్రి ప్రధాని మోడీతో పాటు కేంద్ర ప్రభు త్వం పెద్దలను ఎన్నోసార్లు కలిశారు, కానీ ప్రయో జనం ఏమిటి? అని ఆవేదన చెందారు. బిజెపి కి తెలంగాణ పైన ప్రేమ ఉంటే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు మోడీని తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రాజెక్టులను బిజెపి పాలిత రాష్ట్రాలకు తరలించుకు పోతుంటే నోరెత్తని మీరు మా ముఖ్యమంత్రి పైన ధర్నాలు చేస్తారా? అని అడిగారు. తెలంగాణ కు నిధులు ఇవ్వని మోడీ ఇంటి ముందు ధర్నా చేయండని హితవు చెప్పారు. మూడోసారి కేంద్రం లో అధికారం లోకి వచ్చి ఇప్పటివరకు దేశానికి ఏం చేశారు? మీ చేత కాని తనం వల్లే తెలంగాణ కి నిధులు రావడం లేదు. బిసి బిల్‌ను ఢిల్లీలో అడ్డుకున్నది బిజెపినే అని నిందించారు. మీ చిల్లర ధర్నాలు ఆపి తెలం గాణకు నిధులు తీసుకువచ్చి మాట్లాడాలని కోరారు.

# కిరికిరిరెడ్డిగా మారిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## రాష్ట్రం అభివృద్ధి కాకుండా కాళ్లలో కట్టెలు పెడుతున్నారు

## పిసిసి మీడియా సామ రాంమోహన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కిరికిరి రెడ్డిగా మారారని టిపిసిసి మీడియా కమిటీ ఛైర్మన్ సామ రాంమోహన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. గురువారం గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కిషన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి కాకుండా కాళ్ళల్లో కట్టెలు పెడుతున్నారనీ నిందించారు.

కెటిఆర్ మాట్లాడే చిట్టీలను చూసి కిషన్ రెడ్డి మాట్లాడుతున్నారని అప హాస్యం చేశారు. కెటిఆర్ చెప్పిందే కాపీ పెస్ట్ చేసి మక్కికి మక్కీ కిషన్ రెడ్డి చెపుతు న్నాడని అన్నారు. ఒకటే స్క్రిప్ట్‌ను కెటిఆర్, కిషన్ రెడ్డి జిరాక్స్ చేసి చదువు తున్నారని దుయ్య బట్టారు. రాష్ట్రానికి కిషన్ రెడ్డి తెచ్చింది ఏమైనా ఉందా? ఢిల్లీలో గాలిని కొనుక్కొని బతికే పరిస్థితి వచ్చింది హైదరాబాద్‌ను కూడా ఢిల్లీగా మార్చాలని ప్రయత్నం చేస్తున్నారా? అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

కిషన్‌రెడ్డి గాలికి మాట్లాడతా అంటే ఒప్పుకునేది లేదు మహేశ్వర్ రెడ్డికి చిట్టీలు అందించేది ఎవరో తెలియదా? హిల్ట్ పాలసీ కింద ఉన్నవి ప్రయివేట్ భూములు ప్రయివేట్ ఓనర్ల నిరుపయోగమైన భూములపై వాలంటరీగా వెసులుబాటు ఇస్తే కెటిఆర్ కి నొప్పి ఏంటి? అని నిలదీశారు. హిల్ట్ పాలసీలో ప్రభుత్వ భూమి లేదు అని చెప్పారు.

దేవాలయాలపై జిఎస్‌టివేస్తే బిజెపి నాయకులు మౌనంగా ఎందుకున్నారు? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ దేవాయాలపై వేసిన జిఎస్‌టి తగ్గించే దాకా పోరాడడానికి కిషన్ రెడ్డి వస్తాడా? అని అడిగారు.

బిజెపి నాయకులకు నరేంద్ర మోడీ ఒక్కడే దేవుడు నిజమైన హిందువులకు ముక్కోటి దేవుళ్ల ఉన్నారని ఆయన అన్నారు.

# ముత్తంగి, ఇస్నాపూర్‌లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆకస్మిక తనిఖీలు

**హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం లోని ముత్తంగి, ఇస్నాపూర్ ప్రాంతాల్లో బుధవారం అర్ధరాత్రి నుంచి గురు వారం తెల్లవారుజాము వరకు, ఆర్.సి. పురం యూనిట్ విజిలెన్స్ అధికా రులు తనిఖీ చేపట్టి రూ. 6.40 లక్షల జరిమానా అక్రమార్కులపై విధించారు. విజిలెన్స్ అధికారులు, గనుల శాఖ, జిఎస్‌టి, రవాణా శాఖ అధికా రులతో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా ఇటుకలు, మట్టి, కంకర రాయల్టీ చెల్లించకుండా బిల్లులు లేకుండా రవాణా చేస్తున్న పది వాహనాలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసి, సీనరేజ్ రుసుము జరిమానాగా రూ. 1,80,000 విధించారు. మోటారు వాహనాల చట్టం నిబంధనలను ఉల్లంఘించి రోడ్డుపై సంచరిస్తున్న 23 వాహనాలపై కేసులు నమోదు చేసి, రూ. 2,30,000 జరిమానా విధించారు. జిఎస్టి చట్టం నిబంధనలను ఉల్లంఘించి సరుకులు రవాణా చేసే 9 వాహనాలపై కేసులు నమోదు చేశారు. రూ. 2,30,000 జరిమానా విధించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడటం, ప్రభుత్వ నిధులు మరియు సహజ వనరుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ కట్టుబడి ఉందని. ప్రభుత్వ నిధులు లేదా వనరుల దుర్వినియోగం లేదా అక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని టోల్‌ఫ్రీ నంబర్ 14432 ద్వారా విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖకు తెలియజేయ వలసిందిగా విజిలెన్స్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ శీకాగోయల్ తెలిపారు.

# ఎపిపి పోస్టుల భర్తీ

## రేపటి నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరిగే అసిస్టంట్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ (ఎపిపి) పోస్టులకు ఈ నెల 14వ తేదీన రాత పరీక్షలు జరగనున్నాయి. ఈ రాత పరీక్షలకు అర్హత సాధించిన అభ్య ర్థులు డిసెంబరు ఆరవ తేదీ నుంచి టిజిపిఆర్‌బి.ఇన్ వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు తెలంగాణ పోలీసు నియామక మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు గురువారం ఒక ప్ర కటనలో తెలిపారు. ఈ విషయంలో ఎవరికైనా సహాయం కావాలంటే 9391005006కు ఫోన్ చేయాలని, దీంతో పాటు సపోర్ట్ టిజిపిఆర్‌బి.ఇన్ కు మెయిల్ చేయాలని ఆయన కోరారు. రాత పరీక్షలకు అర్హత సాధించిన వారు పరీక్షా కేంద్రాలను ఒక రోజు ముందుగానే చూసుకోవాలని ఆయన కోరారు. పరీక్షలకు హాజరయ్యే వారు నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆయన కోరారు.

**పరీక్షలపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ**

ఇదిలా ఉండగా ఎపిపి పోస్టులకు సంబంధించి ఈ నెల 14వ తేదీన జరగనున్న పరీక్షలు సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేయాలని కొంద రు అభ్యర్థులు హైకోర్టును కోరారు. దీనిపై స్టే ఇవ్వాలని వారు కోరగా దీనిపై విచారించిన న్యాయస్థానం స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. దీనిపై అభ్యర్థులు పోలీసు నియామక మండలిని సంప్రదించాలని కోరింది.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

# రిజర్వేషన్‌ల సాధన కోసం 15న పార్లమెంట్ ముట్టడి

## బిసి జెఎసి ఛైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 4, ప్రభాతవార్త:** బిసిలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చలో ఢిల్లీ పేరిట ఈ నెల 15, 16 తేదీల్లో పార్లమెంట్ ముట్టడి, అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నా మని బిసి జాక్ ఛైర్మన్ జాజులు శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. పార్టీలకు అతీ తంగా వేలాది మంది బిసిలు ఢిల్లీకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన ఆయన 'చలో ఢిలీ' పార్లమెంట్ ముట్టడి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు బిసిల రిజర్వేషన్‌ల విష యంలో చీకటి ఒప్పందాలు చేసుకున్నాయని ధ్వజమెత్తారు. సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకివెళ్లి ప్రధానమంత్రి, ఎఐసిసి నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జునఖర్గేను కలిసి రిజర్వేషన్‌ల ప్రస్తావన ఎత్తకుండా మోసం చేశారని ఆరోపించారు. సమావేశంలో బిసి నేతలు గుజ్జ కృష్ణ, కుల్కచర్ల శ్రీనివాస్, కుందారం గణేషాచారి, నరసింహ, జగనా ్నథం, తారకేశ్వరి, సంధ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీలో పేరుకుపోయిన పొగమంచు మధ్య చిక్కుకున్న వాహనాలు

# వాయు కాలుష్యంతో పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు

## ఢిల్లీలో క్షీణిస్తున్న గాలి నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేసిన కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 4:** దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకి క్షీణిస్తుంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. వాయుకాలుష్యం అరికట్టేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలో వాయు కాలుష్యంపై గురువారం ప్రతిపక్షాలు పార్లమెంట్ ఆవరణలో నిరసనలు తెలిపాయి. మాస్కులు ధరించి ప్రధాని ప్రకటనలు చేయడం ఆపి, చర్యలు చేపట్టడంపై దృష్టి పెట్టాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సమస్యపై పార్లమెంటులో చర్చ జరగాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఇందులో సోనియాగాంధీతో పాటు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్నారు. అనంతరం సోనియా విలేకరులతో మాట్లాడుతూ వాయు కాలుష్యంతో పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు అవస్థలు పడుతున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ అంశంపై పార్లమెంటులో చర్చ జరగాలని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ డిమాండ్ చేశారు. ఎలాంటి వాతావరణాన్ని ఆస్వాదించాలి. బయట కాలుష్య పరిస్థితులు చూడండి. సోనియాగాంధీ చెప్పినట్లు పిల్లలు ఊపిరి పీల్చుకోలేకపోతున్నారు. అనేకమంది వృద్ధులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడుతున్నారు. ఏటా ఈ పరిస్థితి దారుణంగా ఉంటుంది. ఈ ప్రభుత్వం ప్రకటనలు చేయడం తప్ప, చర్యలు తీసుకోవడంలేదు. దీనిపై తక్షణం చర్యలు తీసుకోవాలి. ఇది రాజకీయ సమస్య కాదు. ప్రజలు ఇబ్బందిపడుతున్నారు అని అన్నారు. పార్లమెంట్‌లో శీతాకాల సమావేశాలు జరుగుతున్న తరుణంలో వాయుకాలుష్యంపై చర్చ జరపాలంటూ కాంగ్రెస్ ఎంపిలు కొందరు నోటీసులు జారీ చేశారు. ఇందులో పార్టీ ఎంపి మాణికం ఠాగూర్ మాట్లాడుతూ వాయు కాలుష్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా సలహాలు ఇస్తోందని మండిపడ్డారు. కాలుష్యం వల్ల ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై విమర్శలు గుప్పించారు.

# మోడీజీ! ఇదేం సంప్రదాయం

## - విదేశీ ప్రతినిధులను ప్రతిపక్ష నేతలు కలవకూడదా? : లోక్‌సభలో విపక్ష నేత రాహుల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** విదేశీ ప్రతినిధులు భారత పర్యటనకొచ్చినప్పుడు ఇక్కడి ప్రతిపక్ష నేతలతో సమావేశం కావడం సంప్రదాయంగా వస్తోంది. కానీ మోడీ ప్రధాని అయ్యాక సరికొత్త సంప్రదాయానికి తెరతీశారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. విదేశీ ప్రతినిధులు భారత్‌కు వచ్చినప్పుడు ప్రతిపక్ష నేతతో సమావేశం కాకుండా కేంద్రం అడ్డుకుంటోందని ఆయన విమర్శించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దేశ పర్యటనకు కొన్ని గంటల ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్లమెంట్ వెలుపల రాహుల్‌గాంధీ మీడియాతో... గతంలో విదేశీ ప్రతినిధులు దేశానికి వస్తే ప్రతిపక్ష నాయకుడితో సమావేశమవడం ఒక సంప్రదాయంగా ఉండేదని గుర్తుచేశారు. వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ ఈ పద్ధతి కొనసాగిందని తెలిపారు. అయితే, ప్రస్తుత మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఈ సంప్రదాయాన్ని పక్కనపెట్టిందని ఆరోపించారు. "విదేశీ ప్రతినిధు లతో మమ్మల్ని కలవకుండా ప్రభుత్వం అడ్డుకుంటోంది. ప్రతిపక్ష నేతతో మాట్లాడొద్దని వారికి సూచిస్తోంది. ప్రభుత్వం తన అభద్రతాభావం కారణంగానే ఇలా చేస్తోంది" అని రాహుల్ పేర్కొన్నారు. ఈ దేశానికి కేవలం ప్రభుత్వమే కాదని, ప్రతిపక్షం కూడా ప్రజల గొంతుక అని ఆయన అన్నారు. జాతీయ అంశాలపై ప్రతిపక్షాల అభిప్రాయాలకు కూడా విలువ ఇవ్వాలని సూచించారు. ప్రధాని మోడీ, విదేశాంగ శాఖ దీనికి అనుమతించడం లేదని ఆయన స్పష్టం చేశారు.

**మోడీ విధానాలతో రూపాయి పతనం : ఖర్గే**

**- మోడీ సమాధానమివ్వాలి: ప్రియాంకగాంధీ**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతోనే రూపాయి విలువ పతనమవుతోంది. ప్రపంచంలోనే మన కరెన్సీకి విలువ లేకుండా పోయిందని ఎఐసిసి అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తంచేశారు. ఇందుకు ప్రభుత్వ ఆర్థిక విధానాలే కారణమని ఆరోపించారు. గురువారం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ "మోడీ ప్రభుత్వ విధానాల వల్లే రూపాయి బలహీనమవుతోంది. ఆ విధానాలు సరైనవి అయితే, రూపాయి పడిపోయేది కాదు. ఇది మన ఆర్థిక పరిస్థితి బాగోలేదని చూపిస్తోంది. మనం ఏది కావాలంటే అది చెప్పుకోవచ్చు, ఎంతైనా పొగడవచ్చు. కానీ రూపాయి పతనం దేశ నిజమైన ఆర్థిక పరిస్థితిని వెల్లడిస్తుంది. ప్రపంచంలో మా కరెన్సీకి విలువ లేదని ఇది స్పష్టం చేస్తోంది. 2014కు ముందు రూపాయి విలువ ఎందుకు పడిపోయిందో సమాధానాలు చెప్పాలని మోడీ ప్రశ్నించారు. ఈ రోజు మేం కూడా ప్రధాని మోడీని అదే ప్రశ్నిస్తున్నాం. ఆయన దీనికి సమాధానం చెప్పాల్సి ఉంటుంది" అని ఖర్గే అన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో రూపాయి పడిపోయినప్పుడు బీజేపీ చేసిన విమర్శలను గుర్తుచేశారు. "అప్పుడు విమర్శించారు కదా ఇప్పుడు వారి సమాధానం ఏమిటి?" అని ప్రియాంక గట్టిగా ప్రశ్నించారు. దేశ ఆర్థిక పరిస్థితిపై కేంద్రం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఐఎంఎఫ్ ఒత్తిడితో అమ్మకానికి పాక్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్



**ఇస్లామాబాద్, డిసెంబరు 4:** తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఒత్తిడితో తమ జాతీయ విమానయాన సంస్థ పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ ప్రైవేటీకరించేందుకు సిద్ధమైంది. ఈ విమానయాన సంస్థలో 51 శాతం నుంచి 100 శాతం వాటాల అమ్మకానికి ఈ నెల 23న బిడ్డింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రక్రియను మీడియాలో ప్రత్యక్ష ప్రసారం చేస్తామని ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పష్టం చేశారు. ఐఎంఎఫ్ నుంచి 7 బిలియన్ డాలర్ల ఆర్థిక ప్యాకేజీ పొందేందుకు పీఐఏ ప్రైవేటీకరణ అనేది ఒక ప్రధాన షరతు. గత రెండు దశాబ్దాల్లో పాకిస్థాన్‌లో జరుగుతున్న అతిపెద్ద ప్రైవేటీకరణ ప్రక్రియ ఇదే కావడం గమనార్హం. ఈ బిడ్డింగ్ కోసం నాలుగు కంపెనీలు అర్హత సాధించాయి. వాటిలో లక్కీ సిమెంట్ కన్సార్షియం, ఆరిఫ్ హబీబ్ కార్పొరేషన్ కన్సార్షియం, ఎయిర్ బ్లూ లిమిటెడ్‌తో పాటు పాక్ సైన్యం నియంత్రణలో ఉండే ఫౌజీ ఫౌండేషన్‌కు చెందిన ఫౌజీ ఫెర్టిలైజర్ కంపెనీ లిమిటెడ్ కూడా ఉండటం చర్చనీయాంశమైంది. సంవత్సరాలుగా ఆర్థిక దుర్వినియోగం, అవినీతి, రాజకీయ నియామకాలతో పీఐఏ భారీ నష్టాల్లో మునిగిపోయింది. 2020లో 30 శాతం మంది పైలట్లు నకిలీ లైసెన్సులతో విమానాలు నడుపుతున్నారనే కుంభకోణం బయటపడటంతో సంస్థ ప్రతిష్ఠ పూర్తిగా దెబ్బతింది. ఈ కారణంగా యూరప్, అమెరికా, యూకే వంటి దేశాలు పీఐఏ విమానాలపై నిషేధం విధించాయి. దీంతో సంస్థ ఆర్థికంగా మరింత కుదేలైంది. తీసుకున్న అప్పులకు వడ్డీలు కట్టేందుకే మళ్లీ అప్పులు చేయాల్సిన దుస్థితిలో ఉన్న పాకిస్థాన్, ఐఎంఎఫ్ షరతులకు తలొగ్గి తన జాతీయ విమానయాన సంస్థను అమ్మకానికి పెట్టింది.

# హెచ్-1బి వీసాదారులకు 'వెట్టింగ్' కష్టాలు

## ఆ సెట్టింగ్‌ను 'పబ్లిక్'లో ఉంచాల్సిందే!




**వాషింగ్టన్, డిసెంబరు 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి హెచ్1-బి వీసా జారీపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని నెలల క్రితం హెచ్-1బి వీసా ఫీజు లక్ష డాలర్లకు పెంచిన ట్రంప్ యంత్రాంగం.. తాజాగా వెట్టింగ్ నిబంధనలు మరింత కఠినతరం చేసింది. ఆ వీసాలకు దరఖాస్తు చేసుకునే వారి లింక్డిన్ పేజీలు, రెజ్యూమోలను సమీక్షించాలని దౌత్యవేత్తలకు అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆదేశాలు ఇచ్చింది. వాక్ స్వాతంత్ర్యం అణచివేసేలా సెన్సార్‌షిప్‌ను అమలు చేసేందుకు గతంలో పనిచేసినట్లు తేలినా వారి వీసాలను తిరస్కరించవచ్చని స్టేట్ డిపార్ట్‌మెంట్ జారీ చేసిన మెమో వెల్లడి చేస్తోంది. ఈ నెల 2న అన్ని అమెరికా దౌత్య కార్యాలయాలకు వెట్టింగ్ ఆదేశాలు వెళ్లాయి. వాటి ప్రకారం.. హెచ్-1బితోపాటు హెచ్-4 వీసాదారులు రెజ్యూమో, లింక్డిన్ ప్రొఫైళ్లను సమీక్షించాలి. వారు అసత్య ప్రచారం, కంటెంట్ నియంత్రణ, ఫ్యాక్ట్ చెకింగ్,ఆన్‌లైన్ సేఫ్టీ వంటి విభాగాల్లో పనిచేశారు..? అని గమనిస్తారు. ఈ నెల 15 నుంచి ఈ సమీక్ష జరగనుంది. విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్ల పైగా ఈ పరిశీలన ఉండనుంది. ఈ వీసాలకు దరఖాస్తు చేసుకున్న వారు తమ సోషల్ మీడియా ఖాతాల ప్రైవసీ సెట్టింగ్‌లను పబ్లిక్ చేయాలని యుఎస్ యంత్రాంగం ఆదేశించింది. యుఎస్ వీసా అనేది ఒక ప్రత్యేక అర్హత అని, అదొక హక్కు కాదని.. దేశ భద్రతకు ముప్పు కలిగించే దరఖాస్తుదారుల్ని గుర్తించేందుకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని స్క్రీనింగ్ చేస్తామని వెల్లడించింది. ఇది జాతీయ భద్రతా నియమని పేర్కొంది. యుఎస్ కంపెనీలు నిపుణులైన కార్మికులను నియమించుకునేందుకు హెచ్-1బి ప్రోగ్రామ్ అనుమతిస్తుంది. ఈ వీసాల ద్వారా అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న వారిలో ఎక్కువ భారత్, చైనాకు చెందినవారే. సోషల్ మీడియా వెట్టింగ్.. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అనే దాన్ని అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని అధికారులు తనిఖీ చేస్తారు. దీన్నే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. సంబంధిత విద్యార్థుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను పరిశీలించిన తర్వాతే వీసా మంజూరు చేస్తారు. ఇదిలా ఉంటే.. హెచ్-1బి వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ చేసిన ప్రకటన ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే, హెచ్-1బి వీసాపై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు అని వైట్‌హౌస్ స్పష్టతనిచ్చింది. అలాగే అమెరికాలో చదువుకొని, ఉద్యోగాల కోసం హెచ్-1బి వీసాకు దరఖాస్తు చేసుకొనే విదేశీ విద్యార్థులు లక్ష డాలర్లు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపింది.

# యాసిడ్ దాడి కేసు విచారణ 16యేళ్లు!

## దేశానికే సిగ్గుచేటు.. పెండింగ్ కేసుల వివరాలివ్వండి హైకోర్టులకు సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** యాసిడ్ దాడి కేసు విచారణ 16ఏళ్లుగా కొనసాగుతుండటంపై సుప్రీంకోర్టు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఇది న్యాయ వ్యవస్థను అపహాస్యం చేయడమేనని పేర్కొంది. యాసిడ్ దాడి కేసులలో జాప్యం తగదు అని వ్యాఖ్యానించింది. దేశంలోని అన్ని హైకోర్టులలో పెండింగ్‌లో ఉన్న యాసిడ్ దాడి కేసుల విచారణలపై నాలుగు వారాల్లోగా సమాచారం అందించాలని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. ఢిల్లీలో రోహిణి కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఓ యాసిడ్ దాడి కేసును సుప్రీం విచారిస్తూ చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయమాలా బాగ్చితో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన పిటీషన్‌పై సుప్రీం ధర్మాసనం స్పందిస్తూ.. 2009 నుంచి ఆ కేసు రోహిణి కోర్టులో ఉందని, ఇది న్యాయ వ్యవస్థను పరిహాసం చేయడమే అవుతుందని ధర్మాసనం చెప్పింది. ఇది చాలా సిగ్గుచేటు అంశమని, దేశ రాజధానిలో ఓ కేసు ఇంత కాలం పెండింగ్‌లో ఉంటే, మరి ఎవరు దీన్ని పరిష్కరిస్తారని, దేశానికే సిగ్గుచేటు అని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రభుత్వ పథకాలను పొందేందుకు యాసిడ్ బాధితులను దివ్యాంగులుగా గుర్తించాలని మాలిక్ చేసిన అభ్యర్థనను కేంద్రం పరిశీలించాలన్నారు.

# బిఎల్‌ఓలపై ఒత్తిడి వద్దు

## అదనపు సిబ్బందిని నియమించండి: రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** "ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో బూత్ లెవల్ అధికారుల(బిఎల్ఓ)పై ఒత్తిడి సరికాదు. బిఎల్ఓల పనిగంటలను తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. తక్షణమే ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి" అని సుప్రీంకోర్టు ఆదేశించింది. బిఎల్ఓలపై పనిభారం తగ్గించేందుకు అదనంగా సిబ్బందిని నియమించాలని ఆదేశించింది. ఎన్నికల కమిషన్ జారీ చేసిన సర్ ప్రక్రియలో విధుల నుంచి మినహాయింపు కావాలంటూ స్పష్టమైన కారణాలు చెప్పిన బిఎల్ఓల అభ్యర్థనలను పరిగణలోకి తీసుకోవాలని చెప్పింది. వారి స్థానంలో సమర్థులైన అధికారులు, ఇతర సిబ్బందిని కేస్ టూ కేస్ ఆధారంగా నియమించాలని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంలో అవసరమైతే అదనపు సిబ్బందిని కేటాయించడం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొంది. తమిళ నటుడు, తమిళగ వెట్రి కజగం పార్టీ నేత విజయ్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారించింది. బిఎల్ఓలుగా తమ విధులను నిర్వర్తించడంలో విఫలమైన అధికారులపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవడంపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 32 ప్రకారం పని ఒత్తిడి కారణంగా విధులు నిర్వర్తించలేని బిఎల్ఓలపై ఎన్నికల కమిషన్ క్రిమినల్ చర్యలు తీసుకుంటుందని టివికె పార్టీ పిటిషన్‌లో ఆరోపించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది.

# ముందు ఇండియా రండి తర్వాత మీ కేసు వింటాం

## - మాల్యాకు బాంబే హైకోర్టు చురకలు
## - విజయ్ పిటిషన్ విచారణ 23కు వాయిదా

**ముంబై, డిసెంబరు 4:** "ఎక్కడో ఉండి పిటిషన్‌పై సత్వర విచారణ చేయాలనడం కాదు, ముందు మీరు భారత్‌దేశానికి రండి. ఆ తరువాత మీ కేసును వింటాము" అని విజయ్ మాల్యాకు బాంబే హైకోర్టు చురకలంటించింది. పారిపోయిన ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించడంపై సవాల్ చేస్తూ వ్యాపారవేత్త విజయ్ మల్యా దాఖలు చేసిన పిటిషన్ గురువారం చీఫ్ జస్టిస్ నేతృత్వంలో ధర్మాసనం విచారణ జరిగింది. ఈ సందర్భంగా మాల్యా తరఫు న్యాయవాది అమిత్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ, పిటిషనర్ విజయ్ మాల్యా ప్రస్తుతం లండన్‌లో ఉన్నారని పేర్కొనడంతో చీఫ్ జస్టిస్ స్పందించి... "మీరు ఇక్కడి రండి, అప్పుడు తాము మీ వాదన వింటాము. అతను ఎప్పుడు వస్తాడనే దానిపై సూచనలు తీసుకోండి. మీరు మమ్మల్ని సంతృప్తిపరిచే వరకు స్టే లేదు" అని అన్నారు. ఈ పిటిషన్ తాము విచారించగలమా లేదా అనే దానిపై తమకు సందేహాలున్నాయంటూ విచారణకు డిసెంబర్ 23కు వాయిదా వేసింది.

# ఉక్రెయిన్‌లోని రష్యా ధాన్యాగారంపై బాంబుదాడి

**క్యీవ్, డిసెంబరు 4:** రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం తీవ్రస్థాయిలో కొనసాగుతోంది. తాజాగా ఉక్రెయిన్‌లోని వోవ్‌చాన్స్క్‌లో రష్యాకు చెందిన కీలకమైన డ్రోన్ కంట్రోల్ మరియు కమ్యూనికేషన్ కేంద్రాన్ని ఉక్రెయిన్ వైమానిక దళం విజయవంతంగా ధ్వంసం చేసింది. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఒక ధాన్యాగారం పై అంతస్తులలో మాటువేసిన రష్యన్ డ్రోన్ బృందాన్ని లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్‌కు చెందిన సుఖోయ్27 ఫైటర్ జెట్ ఆకాశం నుంచి బాంబును జారవిడిచింది. అది నేరుగా లక్ష్యాన్ని ఛేదించడంతో భారీ పేలుడు సంభవించి, దట్టమైన పొగ, శిథిలాలు గాల్లోకి ఎగిరిపడ్డాయి. ఈ దాడిలో సుమారు 226 కిలోల (500 పౌండ్లు) బరువున్న జీబీయూ62 జేడీఏఎంఈఆర్ ప్రెసిషన్ గ్లైడ్ బాంబును ఉపయోగించినట్లు నిపుణులు గుర్తించారు. ఈ బాంబు జీపీఎస్ సాయంతో తనంతట తానే లక్ష్యాన్ని గుర్తించి ఛేదించగలదు. గ్లైడ్ కిట్ ఉండటం వల్ల, ఫైటర్ జెట్ లక్ష్యానికి చాలా దూరం నుంచే దీనిని ప్రయోగించే వీలుంటుంది. ఉక్రెయిన్ వద్ద ఉన్న పాత సోవియట్ కాలం నాటి మిగ్29 జెట్‌లలో కూడా పనిచేసేలా ఈ బాంబులను మార్పులు చేసినట్లు స్థానిక మీడియా పేర్కొంది.

ఇదిలా ఉండగా, రష్యా దళాలు చుట్టుముట్టిన మిర్నోగ్రాడ్ పట్టణం తీవ్రంగా ధ్వంసమైనట్లు అసోసియేటెడ్ ప్రెస్ విడుదల చేసిన డ్రోన్ ఫుటేజీలో స్పష్టంగా కనిపించింది. ఆ పట్టణాన్ని భూమిపై నుంచి పూర్తిగా తుడిచిపెట్టేందుకు రష్యా ప్రయత్నిస్తోందని ఉక్రెయిన్ సైనికాధికారి ఒలెక్సీ హోడ్జెంకో ఆరోపించారు. అక్కడి సైనికులకు ఆహారం, నీరు అందించేందుకు ఉక్రెయిన్ గ్రౌండ్‌రోబోట్ డ్రోన్‌లను ఉపయోగిస్తోంది.

# గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికే టాటాల అత్యధిక విరాళాలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** సార్వత్రిక ఎన్నికల సంవత్సరంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి విరాళాలు వెల్లువెత్తాయి. ప్రముఖ టాటా గ్రూప్ ఆధ్వర్యంలోని ప్రోగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్ట్ (పీఈటీ) నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరంలో బిజెపికి ఏకంగా రూ.757 కోట్లు అందాయి ఈ ట్రస్ట్ మొత్తం 10 రాజకీయ పార్టీలకు రూ.914 కోట్లు పంచగా, అందులో దాదాపు 83 శాతం నిధులు ఒక్క బిజెపి ఖాతాలోకే వెళ్లడం గమనార్హం. ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదికల ప్రకారం ఇదే ట్రస్ట్ నుంచి కాంగ్రెస్ పార్టీకి రూ.77.3 కోట్లు (8.4 శాతం) మాత్రమే అందాయి. బిజెపి, కాంగ్రెస్‌తో పాటు తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ), శివసేన, బీఆర్ఎస్, బీజేడీ, జేడీయూ, ఎల్జేపీ, డీఎంకే పార్టీలకు పీఈటీ తలా రూ.10 కోట్ల చొప్పున విరాళాలు అందించింది. ఈ నిధులన్నీ 15 టాటా గ్రూప్ కంపెనీల నుంచే వచ్చినట్లు ట్రస్ట్ వెల్లడించింది. టాటా సన్స్ (రూ.308 కోట్లు), టీసీఎస్ (రూ.217 కోట్లు), టాటా స్టీల్ (రూ.173 కోట్లు) ప్రధాన దాతలుగా ఉన్నాయి. మరోవైపు, కాంగ్రెస్ పార్టీకి 2024-25లో వివిధ ట్రస్టులు, సంస్థల ద్వారా మొత్తం రూ.517.37 కోట్లు విరాళాలుగా అందాయి.ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ నుంచి అత్యధికంగా రూ.216. 33 కోట్లు అందాయి. సుప్రీంకోర్టు ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎలక్టోరల్ బాండ్లను రద్దు చేసిన నేపథ్యంలో రాజకీయ పార్టీలకు నిధులు సమ కూర్చడంలో ఎలక్టోరల్ ట్రస్టులు కీలక పాత్ర పోషిస్తున్నాయి.


## సంక్షిప్తంగా..

### సౌదీ లాటరీలో కేరళ వ్యక్తికి రూ.61.37 కోట్లు



**దుబాయి, డిసెంబరు 4:** సౌదీ అరేబియాలో నివసిస్తున్న భారతీయుడిని అదృష్టం వరించింది. కేరళకు చెందిన పీవీ రాజన్, అబుదాబిలో నిర్వహించిన బిగ్ టికెట్ లక్కీ డ్రాలో 25 మిలియన్ దిర్హామ్‌లు (భారత కరెన్సీలో సుమారు రూ.61.37 కోట్లు) గెలుచుకున్నారు. 15 సంవత్సరాలుగా లాటరీ టికెట్లు కొనుగోలు చేస్తున్న ఆయనకు ఎట్టకేలకు ఈ భారీ జాక్‌పాట్ తగిలింది. వివరాల్లోకి వెళ్తే, పీవీ రాజన్ 282824 నంబర్‌తో లాటరీ టికెట్‌ను కొనుగోలు చేశారు. తాజాగా నిర్వహించిన సిరీస్ 281 డ్రాలో ఆయన టికెట్‌కే మొదటి బహుమతి లభించింది. లాటరీ నిర్వాహకులు ఫోన్ చేసి ఈ శుభవార్తను అందించగా రాజన్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తనకు చాలా సంతోషంగా ఉందని, ఈ ప్రైజ్ మనీని తాను ఒక్కడినే వుంచుకోనని, తన 15 మంది సహోద్యోగులతో సమానంగా పంచుకుంటానని ఆయన ఉదారంగా ప్రకటించారు.

### ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు





**అహ్మదాబాద్, డిసెంబరు 4:** సౌదీ అరేబియా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో, దానిని అహ్మదాబాద్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. 180 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో కూడిన 6ఈ58 విమానం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. విమానం గాల్లో ఉండగానే ఇండిగోకు ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చింది. అహ్మదాబాద్ సమీప విమానాశ్రయం కావడంతో, ముందు జాగ్రత్త చర్యగా అధికారులు విమానాన్ని అక్కడికి మళ్లించారు. ల్యాండింగ్ అనంతరం సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) సిబ్బంది, స్థానిక పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌తో కలిసి విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే, ఎటువంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు.

### సుష్మాస్వరాజ్ భర్త కన్నుమూత!



**న్యూఢిల్లీ, డిసెంబర్ 4:** మిజోరం మాజీ గవర్నర్, బిజెపి దివంగత నేత సుష్మా స్వరాజ్ భర్త స్వరాజ్ కౌశల్ (73) కన్నుమూశారు. అనారోగ్య కారణాలతో ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమార్తె బన్సూరీ స్వరాజ్ వెల్లడించారు. 1952 జులై 12న హిమాచల్‌ప్రదేశ్‌లోని సోలన్‌లో జన్మించిన స్వరాజ్ కౌశల్ 37 ఏళ్ల వయసులోనే మిజోరం గవర్నర్‌గా నియమితులయ్యారు. ఆయన భార్య సుష్మాస్వరాజ్ ఢిల్లీ ముఖ్య మంత్రిగా, విదేశాంగమంత్రిగా సేవ లందించారు. 2019 ఆగస్టు 6న ఆమె మరణించారు.

### అమెరికాలో పాక్ ఉగ్రసానుభూతిపరుడి అరెస్ట్



**డెలావేర్:(యుఎస్),డిసెంబరు 4:** యూనివర్సిటీ ఆఫ్ డెలావేర్‌లో చదువుతున్న లుఖ్‌మాన్ ఖాన్‌ను గతనెల 24న అమెరికా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక పార్కులో పికప్ ట్రక్కులో అనుమానాస్పదంగా కనిపించడంతో అధికారులు వాహనాన్ని తనిఖీ చేశారు. ఆ సమయంలో వాహనంలో ఒక గ్లాక్ హ్యాండ్‌గన్, దానికి అమర్చిన 27 రౌండ్ల మ్యాగజైన్, సెమీ ఆటోమేటిక్ రైఫిల్‌గా మార్చే కన్వర్షన్ కిట్, అదనంగా మరో మూడు లోడెడ్ మ్యాగజైన్లు, బుల్లెట్ ప్రూఫ్ ప్లేట్, చేతిరాతతో ఉన్న ఒక నోట్‌బుక్‌ను గుర్తించారు. అందులో ఆయుధాల వివరాలు, ఎలా ఉపయోగించాలి, ఎలా తప్పించుకోవాలి రాసి ఉన్నాయి.

### మళ్లీ విజృంభిస్తున్న మలేరియా

**జెనీవా, డిసెంబరు 4:** ప్రపంచదేశాల్లో మలేరియా మహమ్మారి మళ్లీ విజృంభిస్తోంది. 2024లో దాదాపు 28.2 కోట్ల మంది మలేరియా బారిన పడగా, 6.10 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తన వార్షిక నివేదికలో వెల్లడించింది. గురువారం విడుదల చేసిన ఈ నివేదిక, మలేరియా నిర్మూలన ప్రయత్నాలకు డ్రగ్ రెసిస్టెన్స్ (మందులకు లొంగని తత్వం) పెద్ద ముప్పుగా పరిణమించిందని హెచ్చరించింది. గతేడాదితో పోలిస్తే కేసుల సంఖ్య 90 లక్షలు పెరిగింది.

# ఐదు వేల మంది.. 40 నిమిషాల 'ఆత్మాహుతి' శిక్షణ!

## విస్తరిస్తున్న జైషే మహిళా బ్రిగేడ్



ఈ మహిళా విభాగానికి మసూద్ సోదరి సాదియా అజార్ నాయకురాలు. ఇక, ఆన్‌లైన్ క్లాసులకు అఫీరా బిబి నేతృత్వం వహిస్తున్నట్లు సమాచారం.

**ఇస్లామాబాద్, డిసెంబరు 4:** ఎర్రకోట పేలుడు ఘటనలో జైషే మహిళా విభాగం కుట్రలు తెరపైకి వచ్చాయి. ఈ పేలుడు కుట్రలో కీలక భాగస్వామి అయిన డా. షాహీన్ షాహిద్ జైషే మహమ్మద్ మహిళా విభాగం 'జమాత్ ఉల్ మొమినాత్' సభ్యురాలని దర్యాప్తు వర్గాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ బ్రిగేడ్‌కు సంబంధించి మరిన్ని కీలక విషయాలు బయటికొచ్చాయి. ఇప్పటివరకు ఈ విభాగంలో 5000 మందికిపైగా చేరినట్లు తెలిసింది. దీనిపై జైషే చీఫ్ మసూద్ అజార్ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అక్టోబరు 8 నుంచి జైషే ప్రధాన కార్యాలయంలో ఈ బ్రిగేడ్ కోసం నియామకాలు ప్రారంభించినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగా పాకిస్థాన్‌లోని బహవల్‌పూర్, ముల్తాన్, సియాల్‌కోట్, కరాచీ, కొట్లీ, ముజఫరాబాద్ ప్రాంతాల నుంచి మహిళలను నియమించుకున్నట్లు తెలిపాయి. వీరికి ప్రతిరోజూ 40 నిమిషాల పాటు ఆన్‌లైన్ శిక్షణ ఇస్తున్నారట. ఐసిస్, హమాస్, ఎల్‌టిటిఇ తరహాలో మహిళలతో ఆత్మాహుతి దాడులకు సిద్ధమయ్యేలే వీరిని ప్రేరేపిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకోసం ఒక్కో మహిళ నుంచి రూ. 500 చొప్పున విరాళాల కింద సేకరిస్తున్నట్లు సేకరిస్తున్నట్లు సమాచారం జైషేలో పురుష ఉగ్రవాదుల తరహాలోనే వీరికి కూడా కఠిన శిక్షణ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇక, ఈ బ్రిగేడ్‌లో చేరే వారికి రూల్స్ కూడా కఠినంగా ఉన్నాయట. భర్త లేదా కుటుంబసభ్యుడు మినహా తెలియని ఏ పురుషుడితోనూ మాట్లాడొద్దని వీరికి ఆంక్షలు పెట్టినట్లు సమాచారం.

5-12Pg6exHMNWJQE 10_5-12Pg6exHMNWJQE.qxd 04/Dec/25 10:06 PM Page 1







# ఉద్భవ్‌లో మెరిసిన గిరిజన చిన్నారులు

● క్విజ్, మిమిక్రీ, శ్లోకాలు, నృత్య, సంగీత పోటీలలో విద్యార్థుల ప్రతిభ ● శాస్త్రీయ సంగీతం, ఆశుకవిత్వం విభాగాలలో ఎపికి పసిడి ● దేశభక్తి గ్రూప్ సాంగ్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు రెండో స్థానం ● 22 పతకాలతో ఒడిశాకు తొలి స్థానం, 20 పతకాలతో తెలంగాణ రెండో స్థానం ● మొత్తం 11 పతకాలు సాధించి ఐదో స్థానంలో ఉన్న ఆతిథ్య ఆంధ్రప్రదేశ్

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి; గిరిజన విద్యార్థుల నైపుణ్యాల్ని వెలికితీయడమే ఉద్దేశంగా నిర్వహిస్తోన్న ఉద్భవ్2025 సాంస్కృతిక ఉత్సవాలలో విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారు. కేఎల్ యూనివర్సిటీ వద్ద చిన్నారులు ప్రదర్శించే కళలతో సందడి వాతావరణం నెలకొంది. తొలి రోజు నిర్వహించిన పోటీల ఫలితాలలో త్రిపుర, సిక్కిం, ఏపీ, ఒడిశా రాష్ట్రాల హవా సాగింది. రెండో రోజు నిర్వహించిన క్విజ్, మిమిక్రీ, శ్లోకాలు, నృత్య, సంగీత పోటీలలో విద్యార్థులు మెరిశారు. రెండో రోజు మొత్తం 22 విభాగాలలో ఈఎంఆర్ఎస్ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉదయం 10 గం.ల నుంచి సాయంత్రం 4.30 గం.ల వరకు పోటీలు నిర్వహించారు. ఇప్పటికే పలు విభాగాలకు సంబంధించి పోటీల ఫలితాలు వెల్లడించారు. ప్రధాన వేదిక కృష్ణ జింక వద్ద జరుగుతున్న డ్రామా పోటీలను వీక్షకులు ఆసక్తిగా తిలకించారు. జాస్మిన్ హాల్ వద్ద జరుగుతున్న శాస్త్రీయ సంగీత, నృత్య పోటీల వద్ద పండగ వాతావరణం నెలకొంది. ప్రాంతీయ జానపద బృంద నృత్యం, దేశభక్తి బృందగానం, గిరిజన సంప్రదాయ నృత్యం, కథ చెప్పడం, సృజన రచన, చిత్రలేఖనం వంటి పోటీలలో చిన్నారులు ఆసక్తిగా పాల్గొన్నారు.

11 పతకాలతో ఐదవస్థానంలో ఆంధ్రప్రదేశ్

ఉద్భవ్2025 ఉత్సవాలలో తొలి రెండు రోజులు కలిపి మొత్తం 46 ఈవెంట్లలో ఇప్పటివరకు 29 ఈవెంట్లు పూర్తయ్యాయి. అత్యధికంగా 22 పతకాలు సాధించి ఒడిషా రాష్ట్రం తొలి స్థానంలో సాధించింది. తెలంగాణ రాష్ట్రం 20 పతకాలు సాధించి రెండో స్థానంలో నిలిచింది. 16 పతకాలతో సిక్కిం 16, 13 పతకాలతో ఉత్తరాఖండ్ రాష్ట్రాలు మూడు, నాలుగు స్థానాలు దక్కించుకున్నాయి. 11 పతకాలతో ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్ తర్వాతి స్థానాలలో నిలిచాయి. అయితే, శాస్త్రీయ సంగీతం, ఆశుకవిత్వం విభాగాలలో ఆతిథ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పసిడి పతకం దక్కింది. దేశభక్తి గ్రూప్ సాంగ్ విభాగంలో రెండో స్థానంలో నిలిచింది. ఆశుకవిత్వం ఇంగ్లీష్ సీనియర్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు మూడో స్థానం దక్కింది.

# 18 నుంచి రాష్ట్ర యువజనోత్సవాలు

## యువజన సేవల శాఖ కమిషనర్ ఎస్.భరణి



విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: యువతలో నిక్షిప్తమైన నైపుణ్యాలను వెలికితీయడమే యువజన మహోత్సవం "యువ -2025" లక్ష్యమని యువజన సేవల శాఖ కమిషనర్ ఎస్.భరణి తెలిపారు. రాష్ట్ర యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర యువజన మహోత్సవం యువ 2025 నిర్వహణపై గురువారం స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలోని శాప్ ప్రధాన కార్యాలయంలో యువజన సేవల శాఖ కమిషనర్ ఎస్.భరణి పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఈ నెల 18, 19, 20 తేదీలలో వడ్డేశ్వరం కేఎల్ యూనివర్శిటీలో రాష్ట్ర స్థాయి యువజన మహోత్సవాలను "యూత్ ఫర్ స్వర్ణాంధ్ర" థీమ్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. అన్ని జిల్లాల నుండి దాదాపు 700 మంది యువత పోటీల్లో పాల్గొంటారని భావిస్తున్నామన్నారు. భారత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జానపద నృత్య బృందం, జానపద పాటల బృందం, పెయింటింగ్, ప్రకటన, కవితా రచన, కథా రచన, ఆవిష్కరణ (సైన్స్ మేళా ప్రదర్శన) ఏడు ఈవెంట్లలో పోటీలు నిర్వహించబడతాయన్నారు. అనంతరం యువజన మహోత్సవం యువ 2025 ఈవెంట్ కర్టెన్ రైజర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో ఏపీ యూత్ సర్వీసెస్ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల సీఈవో యూ. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నేటినుండి హస్తకళల ఉత్పత్తులు, అమ్మకాలు

## - దేశవ్యాప్తంగా తయారైన హస్తకళా ఉత్పత్తులు ఒకే వేదికపై ప్రదర్శన

సచివాలయం, డిసెంబరు 4 ప్రభాతవార్త: హస్తకళలను ప్రోత్సహించి కళాకారులను ఆదరించి వారికి ఆర్థిక తోడ్పాటును అందించాలని అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ట్రైనింగ్స్) మోకా సత్తిబాబు తెలిపారు. విజయవాడ ఆటోనగర్ బస్టాండ్ ఎదురుగా గల శ్రీసాయి బాబా కళ్యాణ మండపంలో ఎపిటోకో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హస్తకళా ఉత్పత్తుల థీమాటిక్ ఎగ్జిబిషన్‌ను గురువారం అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (ట్రైనింగ్స్) మోకా సత్తిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మోకా సత్తిబాబు మాట్లాడుతూ హస్తకళా ఉత్పత్తులను ఆదరించి ఆ కళాకారులకు ఆర్థిక చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా హస్తకళాకారులచే తయారైన ఉత్పత్తులను ఒకే వేదికపై తీసుకొచ్చి అమ్మకాలు నిర్వహించేలా నేటి నుండి 12వ తేది వరకు 10రోజుల పాటు ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తకళాకారులు వారి కళా నైపుణ్యంతో రూపొందించిన హస ్తకళా ఉత్పత్తులను ఒకే వేదికపై తీసుకొచ్చి సుమారు 50స్టాల్స్ ద్వారా ప్రదర్శన అమ్మకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

డెవలప్‌మెంట్ కమిషనర్ హ్యాండీ క్రాఫ్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.అపర్ణ లక్ష్మీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ హ్యాండి క్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కమీషన్ సహకారంతో నిర్వహించే థీమాటిక్ ఎగ్జిబిషన్‌లో కర్నాటక, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి, రాజస్థాన్, మహారాష్ట్ర, బిహార్, ఒరిసా ్ర, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, గుజరాత్, పంజాబ్ తదితర రాష్ట్రాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో పేరుగాంచిన కొండపల్లి, ఏటికొప్పాక, హస్తకళా ఉత్పత్తులను ప్రదర ్శనలో ఏర్పాటు చేసి అమ్మకాలు నిర్వహిస్తున్నామన్నారు.

కార్యక్రమంలో డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎకౌంట్స్ ఎన్.ప్రియాంక, ఏపి స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ.శేఖర్, ఏపిటోకో సంస్థ ప్రతినిధులు డి.సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.



# మోపిదేవి శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామికి వెండి మండపం బహూకరణ

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణా జిల్లా మోపిదేవిలోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆరీ ఆర్ గ్రూపు చైర్మన్ రావి వీరరాఘవ చౌదరి, సౌభాగ్యలక్ష్మి దంపతులు రూ.కోటికి పైగా విలువైన వెండి మండపాన్ని బహూకరించారు. రూ.1,01,53,742 విలువైన ఈ వెండి మండపానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణ, ఎమ్మెల్యే మండలి బుద్దప్రసాద్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి సమక్షంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్ దాసరి శ్రీరామవర ప్రసాదరావుకు అందచేశారు. ఈ వెండి మండపాన్ని స్వామివారి గర్భాలయంలో ఉంచారు. దేవస్థానానికి రూ.కోటికి పైగా విలువ చేసే బహుకరణ రావడం ఇదే మొదటిసారి అని డిప్యూటీ కమీషనర్ చెప్పారు. రావి వీరరాఘవ చౌదరి దంపతులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్ హయాంలో మైనార్టీలకు ద్రోహం నేడు న్యాయం: సయ్యద్ రఫీ

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: జగన్ హయాంలో మైనార్టీలకు ద్రోహం... నేడు చంద్రబాబు హయంలో న్యాయం జరుగుతున్నదని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ వ్యాఖ్యానించారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లా దుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల పాలనలో మైనార్టీలకు గతంలో ఎన్నడు లేని విధంగా సంక్షేమం అమలవుతుంది. 2025-26 ఆర్థిక బడ్జెట్‌లో కేవలం మైనార్టీల సంక్షేమం కోసమే ప్రభుత్వం రూ.5,434 కోట్లు కేటాయించి మైనార్టీల పక్షపాతి అని రుజువు చేసుకుంద న్నారు. జగన్ హయాంలో మైనార్టీ కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బటన్ నొక్కడంలో ఇది కూడా ఒక పార్ట్ అన్నాడు. కానీ అమలు చేయలేదని విమర్శలు గుప్పించారు. మైనార్టీలకు సంక్షేమం అభివృద్ధి కేవలం చంద్రబాబు వల్లే సాధ్యమని పేర్కొన్నారు.



అయితవరంలో డీడీవో కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య,ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

# పటిష్ట వ్యవస్థలతోనే అభివృద్ధి పరుగులు

## ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: వ్యవస్థలు ఎంత బలంగా ఉంటే అభివృద్ధి అంత బాగా పరుగులు తీస్తుందని.. డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి (డీడీవో) కార్యాలయాల ద్వారా మరింత ప్రగతికి వీలుంటుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ప్రభుత్వవిప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 77 డీడీవో కార్యాలయాలను వర్చువల్ పద్ధతిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్తూరు నుంచి గురువారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా నందిగామ మండలం, ఐతవరంలో గురువారం జరిగిన డీడీవో కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావుతో పాటు కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నందిగామ డివిజన్ డీడీవో జి.జ్యోతికి శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి కార్యాలయాల ప్రారంభంతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని.. ఈ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి క్షేమం, సంక్షేమానికి కృషిచేయాలని ఆకాంక్షిస్తున్నట్లు శాసనసభ్యులు తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, డీపీవో పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డ్వామా పీడీ ఎ.రాము, పంచాయతీరాజ్ ఎస్ఈ బాపిరెడ్డి, డీఈ రమేష్, డ్వామా ఏపీడీ లక్ష్మీకుమారి, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నియంత్రణలో ఎపి టాప్

● న్యాకో నివేదికలో వెల్లడి ● 33కు 25ఇండికేటర్లలో ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ప్రతిభ ● అధికారులు, ఉద్యోగులకు మంత్రి సత్యకుమార్ అభినందనలు



సచివాలయం, డిసెంబరు 4 ప్రభాతవార్త: హెచ్ఐవి నియంత్రణ, బాధితులకు వైద్యసేవలు అందించడంలో ఏపి ప్రభుత్వం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, దేశంలోనే తొలిసారి ప్రథమ ర్యాంకు సాధించిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు మిగిలిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరుతో పోలిస్తే రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ న్యాకో నిర్ధేశించిన ఇండికేటర్లలో అద్భుతమైన పనితీరు కనబరిచి, మొదటి స్థానాన్ని కైవసం చేసుకుందని ప్రకటించారు. ఇండికేటర్లకు కేటాయించిన 138కి 105మార్కులను ఏపి సాధించిందని చెప్పారు. న్యాకో విడుదల చేసిన అర్ధ సంవత్సర వార్షిక నివేదికలో పేర్కొన్న ర్యాంకింగ్ జాబితాలో ఆంధ్రప్రదేశ్ పేరు ముందుందని వెల్లడించారు. ఇదే ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు పనితీరు ప్రాతిపదికన న్యాకో విడుదల చేసిన త్రైమాసిక నివేదికలో ఏపి రెండోస్థానంలో ఉందని పేర్కొన్నారు. దీన్ని అదిగమిస్తూ తొలి స్థానంలో నిలిచేలా పనితీరు కనబరిచిన ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అధికారులు, ఉద్యోగులను మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో అభినందించారు. ఇదేవిధంగా భవిష్యత్తులోనూ వ్యవహరించాలని కోరారు.

### ర్యాంకుల్లో దూకుడు

హెచ్ఐవి కేసుల నియంత్రణ,బాధితులకు వైద్యసేవలు అందించేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తీసుకుంటున్న చర్యలు అనుసరించి న్యాకో ర్యాంకింగ్‌లను ప్రకటించింది. ఏప్రిల్ 2024 నుంచి సెప్టెంబర్ 2024 మధ్య కనబరిచిన పనితీరు ప్రాతిపదికన ఏపికి 17వ స్థానం లభించింది. ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు వార్షిక నివేదిక అనుసరించి ఏపికి 12వ ర్యాంకు లభించింది. ఈ ఏడాదిలో ఏప్రిల్ నుంచి జూన్ మధ్య తీసుకున్న చర్యలను గుర్తించి న్యాకో రెండో ర్యాంకు నిచ్చింది. అర్ధ వార్షిక నివేదిక ప్రకారం ఏపి తొలి స్థానాన్ని దక్కించుకుందని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజక్టు డైరెక్టర్ నీలకంఠరెడ్డి వెల్లడించారు.

### హైరిస్క్‌లో ఉన్నవారిని గుర్తించడం, అవగాహన కల్పించడంలో ...

న్యాకో మొత్తం 33ఇండికేటర్ల ద్వారా ఎయిడ్స్ నియంత్రణ సంస్థల పనితీరును న్యాకో గుర్తిస్తుంది. ఈ క్రమంలో ముఖ్యంగా 25ఇండికేటర్లలో ఏపి శాక్స్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. హైరిస్క్ (ట్రక్కు డ్రైవర్లు, సెక్స్ వర్కర్లు,) గ్రూపులో ఉన్న వారిని గుర్తించి, నమోదు చేయించడం సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కేసుల నమోదు గర్భిణీలకు హెచ్ఐవి, సిఫిలిస్ నిర్ధారణ పరీక్షలు, చికిత్స తల్లి నుండి బిడ్డకు హెచ్ఐవి నియంత్రణలో ప్రగతిని సాధించింది.

### పాజిటివిటి, మరణాల నియంత్రణలోనూ..

హెచ్ఐవి పాజిటివిటి కేసులు 2015లో ఉన్న 2.34శాతం ఉండగా 2025 అక్టోబర్ నాటికి 0.58శాతంకు తగ్గాయి. 2010తో పోల్చితే మరణాలు (88.72శాతం) తగ్గించడంలో గర్భిణీనుల నుంచి శిశువులకు హెచ్ఐవి సోకకుండా చేయడంలోనూ ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది.



# అరటి రైతులను ఆదుకోండి

## - పార్లమెంట్‌లో అనంత ఎంపి అంబిక లక్ష్మీనారాయణ

అనంతపురం, డిసెంబరు 4, ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం జిల్లాలో అరటి రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సంక్షోభాన్ని లోక్‌సభలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ప్రస్తావించారు. రాయలసీమలో 40 వేల హెక్టార్లకు పైగా సాగు చేస్తున్న అరటికి ఈ సీజన్‌లో ధరలు భారీగా పడిపోవడంతో, కోత ఖర్చులకూ డబ్బు రాక రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రవాణా సాయం ప్రకటించడం ద్వారా రైతులకు కొంత ఉపశమనం లభించినప్పటికీ, రీఫర్ కంటైనర్లపై రైల్వే విధిస్తున్న అధిక ఛార్జీలు, ఖాళీ కంటైనర్ల ఎంపి హాలేజి రుసుములు రైతుల లాభాలను పూర్తిగా దెబ్బతీస్తున్నాయని ఎంపీ తెలిపారు. అనంతపురంలో ఉత్పత్తి అయ్యే నాణ్యమైన అరటి జాతీయ మార్కెట్లకు చేరే మార్గంలో ఇదే ప్రధాన అడ్డంకిగా మారిందని, ఢిల్లీ, ముంబై వంటి నగరాలకు ప్రత్యేక కార్గో రైళ్లు నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సీజన్‌లో రైతులు పొందిన నష్టాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించడంతోపాటు, రీఫర్ రవాణా రుసుములను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు.



# నాన్ స్టాప్ 200 కిలోమీటర్ల బ్లైండ్ మల్టీ టాస్క్ రోడ్డు స్కేటింగ్ మారథాన్

తిరుపతి క్రీడ, డిసెంబరు 4 ప్రభాతవార్త: ప్రపంచ రికార్డు కొరకు అంధుడైన 11ఏళ్ల మురారీ హర్షవర్ధన్ నాన్ స్టాప్ 200 కిలోమీటర్ల బ్లైండ్ మల్టీ టాస్క్ రోడ్డు స్కేటింగ్ మార్తాన్ చేయనున్నాడు. హర్షవర్ధన్‌కు చిత్తూరు, తిరుపతి జిల్లాల క్రీడా ప్రాధికార సంస్థలు సహాయ సహకారాలు అందించాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆదేశించారు. అలాగే హర్షవర్ధన్ ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమం కర్ణాటక- ఆంధ్ర సరిహద్దుల వద్ద నంగిలి చెక్‌పోస్ట్ నుండి పలమనేరు, చిత్తూరు, తిరుపతి, శ్రీకాళహస్తి మీదుగా పుత్తూరుకు చేరుకోనున్నారు. ఈ కార్యక్రమం ముగింపు కార్యక్రమం తిరుపతిలో శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో డిసెంబర్ 9 మంగళవారం రికార్డ్ పత్రాన్ని బహుకరిస్తారు. ఈ కార్యక్రమం ఆసాంతం రికార్డ్ చేసేందుకు వజ్ర వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్‌ల ప్రతినిధులు సంయుక్తంగా పాల్గొననున్నారు. ముఖ్య కోచ్ జి. ప్రతాప్, శాప్ కోచ్ వి.జి. ప్రేమ్‌నాథ్, టాలెంట్ స్కేటింగ్ అకాడమీ ప్రతినిధులు పర్యవేక్షించనున్నారు.



డివిజినల్ అధికారి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

# పంచాయతీరాజ్‌లో విప్లవాత్మక అభివృద్ధి

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, డిసెంబరు 4 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్‌శాఖలో ఎన్నో విప్లవాత్మక అభివృద్ధిని ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ సారధ్యంలో సాగుతుందని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం శ్రీకాళహస్తి పంచాయతీరాజ్ డివిజినలనఅధికారి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థలో ఇది ఒక గేమ్ చేంజర్ అని పేర్కొన్నారు. పరిపాలనలో గ్రామీణ పాలన ఎంతో కీలమైనదన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఈ ఏడాది భారీ వర్షాలతో గ్రామాల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందన్నారు. దిత్వా తుపానుతో గతంలో ఎన్నడూ లేని విధంగా వర్షాలతో గ్రామీణ రోడ్లు పూర్తిగా ఛిద్రమయ్యాయని ప్రత్యేక నిధులు కేటాయించాలని పంచాయతీరాజ్‌శాఖ మంత్రిని టెలికాన్ఫరెన్సులో కోరారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అధికారి సుమిత్ర, వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్యక్షుడు రంగినేని చెంచయ్యనాయుడు, జడ్‌పిటిసి వెంకటసుబ్బారెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్ అలెక్స్ అరెస్టు

## మహిళపై పలుమార్లు నిందితుడు అత్యాచారం



చిత్తూరు(గుడిపాల), డిసెంబరు 4 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా గుడి పాల మండల పోలీసులు తమిళ నాడులో పేరు మోసిన రౌడీషీటర్ అలెక్స్(30)ను గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తమిళనాడులో అలెక్స్ రౌడీ షీటర్‌గా పేరుగాంచాడు. ఇతనిపై తమిళనాడు పోలీసులు 50కి పైగా కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో గుడిపాల మండలంలో ఓ యువతిని పలుమార్లు అత్యాచా రం చేయడంతో ఆమె ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు అలెక్స్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ రామ్మోహన్ వెల్లడించిన వివరాల మేరకు గుడిపాల మండలం అనుపు ఎస్టీ కాలనీలో నివాసం వుంటున్న ఓ వ్యక్తికి తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లాకు చెందిన అలెక్స్ ఏడాది క్రితం మద్యం షాపు వద్ద పరిచయం అయ్యాడు. అలెక్స్‌ను ఆ వ్యక్తి తనతో పాటు అనుపు ఎస్టీ కాలనీలో వున్న తమ ఇంటికి తీసుకెళ్ళి కుటుంబ సభ్యులను పరిచయం చేశాడు. అప్పటి నుండి అలెక్స్ ఆ వ్యక్తి కుటుంబసభ్యులతో పరిచయం పెంచుకుని కుటుంబంలోని ఓ యువతిని భయపెట్టి లొంగదీసుకు న్నాడు. ఆ యువతిపై అలెక్స్ పలుమార్లు అత్యా చారం చేస్తున్నప్పటికీ ఆమెను, ఆమె కుటుంబ సభ్యులను సైతం బెదిరించడంతో వారు నోరు తెరిచేవారు కాదు. పలుమార్లు ఇంట్లోని వ్యక్తులను అలెక్స్ బెదిరించి కొట్టడంతో ఒక్కో సారి అలెక్స్ ఇంటికి వచ్చాడంటే ఇంట్లో ఆ యువతిని మాత్రం వదలి కుటుంబసభ్యులు సమీపం లో వున్న అడవికి వెళ్ళిపోయే వారు. ఈ క్రమంలో పలుమార్లు అలెక్స్ చేతిలో అత్యాచారంకు గురైన యువతి తెగించి గుడిపాల పోలీసు స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు గుడిపాల ఎస్ఐ రామ్మోహన్ అలెక్స్‌ను అదుపులోకి తీసుకుని అతనిపై అత్యాచారయత్నం కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అలెక్స్ పై తమిళనాడు, కర్నాటక రాష్ట్రల్లో 50కి పైగా కేసులు వున్నట్లు సమాచారం. ఇతని ఆర్థిక లావాదేవిలు నెలకు కోట్ల రూపాయలకు పైబడి వుండటంతో ఇతనిని బెయిలుపై విడిపించడానికి పెద్ద సంఖ్యలో లాయర్లు సిద్ధమైనట్లు సమాచారం. ఈ క్రమంలో గుడిపాల పోలీసులు అలెక్స్‌ను అరెస్టు చేశారని సమాచారం తెలియడంతో తమిళనాడు రాష్ట్రానికి చెందిన సిఐడి పోలీసులు, ఇంటెలిజెన్స్ పోలీసులు గుడిపాల వచ్చి అతనిని తమకు అప్పటించాలని ట్రాన్సిట్ వారెంట్ ఇచ్చినట్లు సమాచారం.



# కలికిరి రైల్వేస్టేషన్‌లో రైలు ఢీకొని ఇద్దరు మృతి

కలికిరి, డిసెంబరు 4 ప్రభాతవార్త: కలికిరి మండల కేంద్రంలో ఉన్న రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రైలు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందిన సంఘటన కలికిరిలో కలవరం లేపింది. కలికిరి పీఎస్ సమీపంలో ఉన్న లింగయ్య కుమారుడు వీరభద్రయ్య గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మతిస్తిమితం లేకుండా తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నాడు. ఈ క్రమంలో తన కుటుంబ సభ్యులకు భారం కాకూడదని ఆలోచించడం దాంతో పాటు మద్యానికి బానిసయ్యాడు. అదేవిధంగా పుంగనూరు నియోజకవర్గం సోమల మండలం ఇరికిపెంటకు చెందిన మునికుమార్ కలికిరి అమర్‌నాథ్‌రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్నాడు. మునికుమార్ మద్యానికి బానసై కుటుంబంలో తన భార్య శ్రీదేవితో తరచూ ఘర్షణ పడేవాడు. వీరభద్రయ్య, మునికుమార్‌లు ఇద్దరూ మద్యం సేవించడంతో పాటు స్నేహంగా ఉంటూ బుధవారం రాత్రి రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ మద్యం సేవించడంతో రైల్వే స్టేషన్ అధికారులు మందలించడంతో అక్కడి నుంచి కొంత దూరం వచ్చి రైల్వే ట్రాక్‌పై కూర్చొని మద్యం సేవిస్తున్నారు. అదే సమయంలో నాగర్‌కోయల్ నుంచి ముంబై వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు వారిని రైలు ఢీకొంది. దీంతో ఇద్దరు దుర్మరణం చెందారు. ఈ సమాచారం పైలెట్ రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడు వీరభద్రయ్యకు భార్య భాగ్యలక్ష్మి, ఇంజినీరింగ్ చదివే కుమాడు, కుమార్తె ఉన్నారు. మృతుడు మునికుమార్‌కు ఏడాది బాబు ఉన్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు రైల్వే జీఆర్‌పీ ఎస్సై బాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబాన్ని పోషించే భర్తలు చనిపోవడంతో వీరభద్రయ్య, మునికుమార్‌ల కుటుంబాలు శోకసంద్రంలో మునిగాయి. తమను ఆదుకునే దిక్కెవరని మునికుమార్ భార్య శ్రీదేవి కన్నీరుమున్నీరయ్యారు. అది చూసిన పలువురు కంటతడి పెట్టారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చలేకపోయారు.

5-12P g7exHMNWJQE 11_5-12P g7exHMNWJQE.qxd 04/Dec/25 11:57 PM Page 1



## జగన్‌దంతా అబద్ధాల ప్రచారం

**- వ్యవసాయ మంత్రి అచ్చెన్ననాయుడు**

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: రైతులను, ప్రజలను ఎప్పటికప్పుడు తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్యే వైఎస్ జగన్ మరోసారి అబద్ధాలతో ప్రచారం చేయడం దారుణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు. గత ఐదేళ్ల పాటు జగన్ నడిపిన తుగ్లక్ పరిపాలనే వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయడానికి ప్రధాన కారణమని, ఇప్పుడు ఆ వైఫల్యాలను దాచిపెట్టేందుకు అబద్ధాల అంబాసిడర్ లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు, పంట కొనుగోళ్ల వేగం, తక్షణ సహాయ చర్యలపై స్పష్టమైన సమాచారాన్ని ఉన్నట్టుండి వక్రీకరించి ప్రజలో గందర గోళం సృష్టించడం జగన్‌కు అలవాటైపోయిందని మంత్రి పేర్కొన్నారు. రైతుల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం పారదర్శకంగా, శాస్త్రీయంగా ఉంటుందని, గత ప్రభుత్వం మాదిరిగా రాతపూర్వక హామీలను కూడా నిలబెట్టుకోకుండా మోసం చేయడం ఈ ప్రభుత్వ లక్ష్యం కాదని స్పష్టం చేశారు. జగన్ చేస్తున్న ఈ బాధ్యతారహిత ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. వైసీపీ హయాంలో రైతు, ప్రజల బ్రతుకులు నాశనం చెయ్యబట్టే కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.




### ఎస్సీ, ఎస్టీలపై వేధింపులకు పాల్పడితే
## కఠిన చర్యలు తీసుకుంటాం

**- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవారనప్రతినిధి: ఎస్సీ, ఎస్టీలపై వేధింపులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం జరిగిన జిల్లాస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ (డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ) సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ... వేధింపుల కేసుల విచారణను త్వరితగతిన పూర్తిచేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ చట్టం అమలుకు జిల్లా యంత్రాంగంతో కలసి సమన్వయంతో పనిచేయాలని అనధికార సభ్యులకు సూచించారు. ఏమైనా లోపాలు గుర్తిస్తే వెంటనే తెలియజేయాలన్నారు. బాధితులకు భరోసా అందించడంతోపాటు ఎఫ్ఐఆర్ నమోదయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో 32 కేసులలో బాధితులకు ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. డిసిపి సరిత, డిఆర్‌ఓ ఎం.లక్ష్మీ నరసింహం, ఆర్డీఓ కె. చైతన్య, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రమాదేవి, ఏసీపీలు పావన్ కుమార్, దుర్గారావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీపీవో డీఎంఎఫ్ విజయ కుమారి, ఎంపీడీవోలు, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బి. కీర్తి, డివిఎంసి అనధికార సభ్యులు బి.రాజు, పి.ఆనంద కీర్తి, డాక్టర్ కె.ముత్యాలరాణి, వై.వినయ్ కుమార్ పాల్గొన్నారు.




## రాపూరులో కుండపోత

**- పొంగి ప్రవహిస్తున్న చెరువులు - దెబ్బతిన్న నారుమళ్ళు, పంటలు**

రాపూరు, (నెల్లూరు), డిసెంబరు 4 ప్రభాతవార్త: దిత్వా తుపాన్ ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వార్షలతో రాపూరు మండలంలోని పలు గ్రామాలలో వాగులు పోంగి ప్రవహిస్తున్నాయి. రాపూరులోని చెరువులన్ని పూర్తిగా నిండిపోయాయి. ఈదల చెరువు చెరువు కలుజు పెద్ద ఎత్తున వస్తుండటంతో రాపూరు. పెంచలకోన పాత రోడ్డుపై నీరు పోంగి ప్రవహిస్తుంది. వర్షం ప్రభావంతో గోనుపల్లిలో రోడ్డు కోట్టుకుపోయింది. పంగిలి గ్రామా రహదారి సైతం వర్షానికి కోట్టుకోని పోయింది. దీంతో పాటు పలు గ్రామాలలో వర్షపు నీరు ప్రమదకర స్థాయిలో వాగులు ప్రవహిస్తున్నాయి. రాపూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు చెన్ను అశోక్‌రెడ్డి గ్రామాలలో వర్షపు పరిస్థితి తెలుసుకుంటూ ఎక్కడికక్కడ అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. తహసీల్దార్ లక్ష్మీనరసింహం, ఎస్ఐ యం. వెంకట రాజేష్‌లు వరద ప్రవాహం ఎక్కువగా వున్న ప్రదేశాలను సందర్శిస్తూ వర్షపు నీటిలోకి ఎవ్వరూ ప్రవేశించకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.



### కొత్త మెడికల్ కాలేజీల్లో
## పిజి సీట్ల వార్షిక ఫీజులు నిర్ధారణ

విజయవాడ (గన్నవరం), డిసెంబరు 4 ప్రభాతవార్త: రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించిన ప్రభుత్వ వైద్యకళాశాలల్లో పిజి సీట్లకు వార్షిక ఫీజులు నిర్ధారించారు. అధికారులతో చర్చించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రతిపాదనల మేరకు వార్షిక ఫీజులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయిన 5 ప్రభుత్వ వైద్యకళాశాలల్లో 50 పీజీసీట్లను కేటాయిస్తూ ఎన్‌యంసి నిర్ణయం తీసుకుంది. మొత్తం సీట్లలో 50శాతం ఆలిండియా కోటాలో సీట్లు భర్తీచేయనుండగా, 50శాతం సీట్లు రాష్ట్రకోటాకు దక్కుతాయి. గత ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం వీటిలో 50శాతం కన్వీనర్ కోటాలోనూ, 35శాతం మేనేజ్‌మెంట్ కోటాలోనూ, 15శాతం ఎన్‌ఆర్ఐ కోటాలోనూ భర్తీ చేయనున్నారు. పోస్టుగ్రాడ్యుయేషన్ వార్షికఫీజు ప్రభుత్వ కోటా సీట్లకు రూ.30 వేలు, సెల్ఫ్‌ఫైనాన్సింగ్ సీట్లకు రూ.9లక్షలు, ఎన్‌ఆర్ఐ కోటా సీట్లకు రూ.29 లక్షలుగా నిర్ణయించారు. అదే ప్రయివేటు కళాశాలల్లో కన్వినర్ కోటా రూ.4,96,800లు, మేనేజ్‌మెంట్ కోటా రూ.9,93,600లు, ఎన్‌ఆర్ఐ కోటా రూ.57.50 లక్షలుగా నిర్ణయించారు.

### ధాన్యం కొనుగోలులో
## రైతులకు ఇబ్బందులు రానివ్వద్దు

- ఫిర్యాదులందితే తక్షణమే స్పందించి పరిష్కరించండి
- జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్‌లో సిఎస్

విజయవాడ(గన్నవరం), డిసెంబరు 4 ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ముమ్మరంగా సాగుతుందని ధాన్యం కొనుగోలులో రైతులకు ఏవిధమైన ఇబ్బందులు తలెతకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. అమరావతిలోని సచివాలయం నుండి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ధాన్యం కొనుగోలు గణాంకాలను జిల్లాల వారీగా అడిగి తెలుసుకుని పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతులకు సరిపడినన్ని గోనెసంచులు అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రవ్యాప ంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో రైతుల నుండి ఫిర్యాదులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే అధికారులు స్పందించి వెంటనే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. రబీ సీజన్ ప్రారంభం కానున్నందున అన్ని రకాల



రసాయనిక ఎరువుల కొరత రాకుండా ముందుస్తుగానే ఎరువులు నిల్వ చేసుకుని రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఎరువుల డిమాండ్ ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఎరువుల లభ్యతపై జిల్లాల వారీగా సమీక్షించారు. దిత్వా తుఫాన్ వల్ల కలిగిన నష్టాలను నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ వల్ల దెబ్బతిన్న రహదారులకు మరమత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

సీజనల్ వ్యాధులు నియంత్రణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టిసారించాలని వైద్యఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరవ్‌గౌర్ కలెక్టర్లకు సూచించారు. స్క్రబ్‌టైఫస్ వ్యాధిపై స్టాండర్డ్ గైడ్‌లైన్స్ జారీ చేసినట్లు చెప్పారు. టెస్టింగ్‌కిట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సిఐఐ సమ్మిట్‌లో ఎంఒయులు కుదుర్చుకున్న కంపెనీల ఏర్పాటుపై కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పరిశ్రమలశాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్ సమావేశంలో వర్చువల్‌గా పాల్గొని కలెక్టర్లకు సూచించారు. వైద్యఆరోగ్యశాఖ కార్యదర్శి వీర పాండ్యన్ మాట్లాడుతూ అల్లూరి మన్యం జిల్లాలో మలేరియా వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్క్రబ్‌టైఫస్ వ్యాధి నియంత్రణకు వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి పరిక్షలు చేయాలని, ప్రతి శనివారం డ్రైడే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఅండ్‌పిఆర్ సంచాలకులు కెఎస్.విశ్వనాధన్, ఆర్టీజిఎస్ సిఈఓ ప్రఖర్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతులతో శ్రీ గంగా భవానీ సమేత దుర్గామల్లేశ్వరస్వామి అలంకరణ



శ్రీశివరామకృష్ణ క్షేత్రంలో పూజాదికాలు జరుపుతున్న దృశ్యం

## కనులపండువగా కలశజ్యోతి ఉత్సవం

- అరుణవర్ణ కాంతులతో శోభిల్లిన బెజవాడ
- నగరవీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించిన శ్రీ గంగా భవానీ సమేత దుర్గామల్లేశ్వర స్వామి

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 4 ప్రభాతవార్త: శ్రీ గంగా భవానీ సమేత దుర్గామల్లేశ్వరస్వామి వార్లు నగర వీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. గురువారం సాయంత్రం బెజవాడ నగరం అరుణవర్ణ కాంతితో శోభిల్లింది. గత 44 వసంతాలుగా నిర్వహిస్తున్న కలశజ్యోతి ఉత్సవం ముందుగా శ్రీ శృంగేరీ పీఠ పరిపాలి శివరామకృష్ణ క్షేత్రంలో శ్రీ స్వామి అమ్మవార్లను ప్రత్యేక ఆసనంపై వేంచేపు చేసి పూజాదికాలు నిర్వహించారు. ఇఓ వికె శీనానాయక్, చైర్మన్ రాధాకృష్ణ, పాలకమండలి సభ్యులు, వైదిక కమిటీ, ఆలయాధికారులు పాల్గొన్నారు. అనంతరం ప్రారంభమైన కలశజ్యోతి ఉత్సవంలో ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు. శివరామకృష్ణ క్షేత్రం నుండి ప్రారంభమైన ఈ ఉత్సవంలో పెద్ద ఎత్తున భక్తజనాలు పాల్గొని కలశ జ్యోతులను తలపై పెట్టుకుని శ్రీ స్వామి అమ్మవార్లతో పాటు నగర వీధుల గుండా ప్రదర్శనగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంకు చేరుకున్నారు. నగరవీధులు అపర కైలాసాన్ని తలపిస్తూ శ్రీస్వామి అమ్మవార్లకు జేజేలు కొడూతూ పలు భక్తిరస ప్రదర్శనలు సాగించారు. డప్పు, ఢమరుక, ఢక్క, డోలు, సన్నాయి తదితర వేదవిహిత నాదాలతో పాటు పలు దేవతా మూర్తుల అవతారాలు, మరియు భూత, ప్రేత, పిశాచ, టక్కు, టమార, గోకర్ణ, గజకర్ణ తదితర విశిష్ట వేషధారణలతో అలరిస్తూ దుర్గమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు.

### వేడుకగా గిరి ప్రదక్షణ

గురువారం పౌర్ణమి పర్వదినాన ఉదయం 5.55లకు ఘాట్‌రోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత ఆలయం వద్ద నుండి బయల్దేరి శ్రీ స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షణ జరిగింది. భక్తులు పలు విచిత్ర వేషధారణలు, నృత్యాలు, గీతాలు, భజనలతో శ్రీ స్వామి అమ్మవార్లను అనుసరిస్తూ గిరి ప్రదక్షణలో పాల్గొని కుమ్మరి పాలెం, విద్యాధరపురం, నాలుగు స్థంబాల సెంటర్, సితార, పాలఫ్యాక్టరి, కెబిఎన్ కాలేజ్, బ్రాహ్మణ వీధి, కనకదుర్గానగర్ మీదుగా శ్రీ దుర్గమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఓ శీనా నాయక్, పాలక మండలి, వేదపండితులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల వెల్లువ

- రీ సర్వేలో భూమి తగ్గింపు... సర్వేయర్ నిరక్ష్యంపై ఫిర్యాదు
- డి పట్టా భూమి ఆక్రమణ.. న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి
- ట్రేడింగ్ పేరుతో ఏలూరు యువకుడికి భారీ మోసం
- అర్జీలు స్వీకరించిన మంత్రి కొల్లు రవీంద్ర, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామానికి చెందిన రంగమ్మ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.210లో య.0.85 సెంట్ల భూమి కలదు. దీనికి 2001 లో పట్టాదారు పుస్తకాలు మంజూరు చేశారు. అయితే తమ గ్రామంలో రీసర్వే జరిగిన తర్వాత య.0.85 సెంట్లకు బదులు య.0.55 సెంట్లు మాత్రమే చూపిస్తుంది. రీ సర్వేలో జరిగిన పోరపాటు సరిచేయమని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేస్తే సర్వేయర్ వచ్చి భూమి కొలకుండనే కొలచినట్లు లెటరు ఇచ్చారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని నేతలు ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజులకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు. ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నెం.1159లో సుమారు య.9.00 ప్రభుత్వ బంజరు భూమిని తుప్పలుకొట్టి సాగులోకి తీసుకువచ్చి, అందులో జీడిమొక్కలు పెంచి వాటి ఫలసాయమును అనుభవిస్తున్నాం. అప్పటి తడికలపూడి విఆర్‌వో జి.గంగాధరరావు (లేట్) తమ సాగులో వున్న సర్వే నెం.1159, య.9.00 భూమిలో తూర్పువైపున ఒక మాజీ సైనికోద్యోగికి సర్వే నెం.11596తో య.3.02ట్లు పట్టా మంజూరు చేశారు. తమ తండ్రి అది తెలుసుకుని విఆర్‌వోని అడుగగా ఆయన నా ఇష్టం అంటూ చాలా దురుసుగా మాట్లాడినాడు. ఆ విధంగా ఆయనను తమ తండ్రి అడిగినారనే కక్షతో సైనికోద్యోగికి ఇవ్వగా మిగిలిన య.6.00 లలో పడమర వైపు తమ తండ్రి పేరున కేవలం య.2.20 సెంట్లకు పట్టా ఇచ్చారు. మధ్యన మిగిలివున్న భూమికి తమకు డిపట్టా ఇవ్వకుండా తమ పట్ల కక్షపూరితంగా వ్యవహరించాడు. అయినప్పటికీ సదరు య.6.00 భూమి తమ కుటుంబ స్వాధీనానుభవములోనే వుండెడిది. సదరు విఆర్‌వో. ప్రవర్తన కారణంగా తమ తండ్రి మానసిక ఒత్తిడి లోనయి పక్షవాతంతో మూడు సంవత్సరాలు బాధపడి మరణించారు. సదరు సైనికొద్యోగి తనకు ఇచ్చిన యల్.డి.పట్టా భూమిని బోట్ల గంగాధరరావు అనే వ్యక్తికి విక్రయించాడు. ఈ గంగధరరావు తమ సాగులోని మరికొంత భూమిని ఆక్రమించి దౌర్జన్యం చేస్తున్నాడు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

ఏలూరుకు చెందిన సజ్జా సురేష్ బాబు తనకు అక్టోబర్ 6న అఫెక్స్ ట్రేడింగ్ సెంటర్ అనే సంస్థ నుండి ట్రేడింగ్ ఆఫర్ రావడంతో అకౌంట్ ఓపెన్ చేసి ట్రేడింగ్ ప్రారంభించాను. అక్టోబర్ 10 వరకు రోజూ 10 శాతం లాభం వచ్చింది. దీంతో నమ్మకం పెంచుకున్న సంస్థ ప్రతినిధులు ఐపీవోలో షేర్లు ఇచ్చినట్లు చెప్పి రూబికాన్ షేర్ల పేరుతో రూ. 26 లక్షలు, ఆపై మిడ్వెస్ట్ షేర్ల పేరుతో రూ. 18 లక్షలు వసూలు చేశారు. మొత్తం డబ్బును బ్యాంకు ద్వారా చెల్లించాను. అక్టోబర్ 26న షేర్లు అమ్మి డబ్బు ట్రాన్స్‌ఫర్ కోరగా రూ.5 లక్షలు సర్వీస్ ఛార్జ్ పేరుతో మళ్లీ డబ్బు అడిగారు. ఈ డిమాండ్‌ను తిరస్కరించిన తరుణంలో సంస్థ నిరాకరించడంతో ఇది మోసపూరిత కంపెనీ అని గ్రహించిన అక్టోబర్ 31న 1930 నేషనల్ సైబర్ సెక్యూరిటీకి ఫిర్యాదు చేశాను. తమ దగ్గర ఆధారాలు తీసుకోని కేసు నమోదు చేశారు. నెల రోజుల దాటిన ఎలాంటి న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం భీమవరం గ్రామానికి చెందిన త్రీవేణి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ తల్లిదండ్రులు సర్వే నెం. 799/1) 20 సెంట్ల భూమి వ్రాసి ఇచ్చారు. దానిలో 10 సెంట్లు మాత్రమే ఆన్ లైన్ చేశారు. మిగతా 10 సెంట్లు ఆన్ లైన్ చేయాలని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. కావునా తమయందు దయవుంచి తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

చిత్తూరు జిల్లా నగరి మండలం కాకివేడుకి చెందిన దావీదు రాజా తమ గ్రామంలో సర్వే నెం.120/1లో య. 0.28 సెంట్ల స్థలం ఉంది. ఈ భూభాగంలో 2 సెంట్లు చర్చి నిర్మాణానికి కేటాయించగా మిగిలిన 0.26 సెంట్లు ఖాళీగా ఉంది. అయితే తహసీల్దార్ 0.21 సెంట్లకు మాత్రమే పట్టా ఇస్తున్నారు. మిగతా 0.5 సెంట్లకు పట్టా ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారు. కావునా తమయందు దయవుంచి తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

## 2026లో అధికారిక సెలవులు ఇవే!

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో కొత్త ఏడాది 2026లో అధికారిక సెలవుల జాబితాను ప్రభుత్వం గురువారం విడుదల చేసింది. నెగోషియబుల్ ఇన్ స్ట్రుమెంట్స్ చట్టం ప్రకారం మొత్తం ఏడాదిలో 21 సెలవుల్ని ఖరారు చేసింది. ఇవి కాక రెండు సెలవులు శని, ఆదివారాల్లో వచ్చాయి. వీటిని కూడా జాబితాలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ లిస్ట్ విడుదల చేసింది. కొత్త ఏడాదిలో జనవరి 15న మకర సంక్రాంతితో సెలవులు మొదలుకాబోతున్నాయి. జనవరి 26 రిపబ్లిక్ డే, ఫిబ్రవరి 15న మహాశివరాత్రి, మార్చి 3న హోలీ, మార్చి 19న ఉగాది, మార్చి 20న రంజాన్, మార్చి 27న శ్రీరామనవమి, ఏప్రిల్ 1న వార్షిక క్లోజింగ్ డే సెలవులు ఇచ్చారు. ఏప్రిల్ 3న గుడ్ ఫ్రైడే, 14న అంబేద్కర్ పుట్టినరోజు, మే 1న మేడే, మే 27న బక్రీద్, జూన్ 25న మొహర్రం సెలవులు ఇచ్చారు. ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం, ఆగస్టు 25న మిలాద్ ఉన్ నబీ, సెప్టెంబర్ 4న కృష్ణాష్టమి, 14న వినాయక చవితి, అక్టోబర్ 2న గాంధీ జయంతి, అక్టోబర్ 20న విజయ దశమి (దసరా), నవంబర్ 8న దీపావళి, డిసెంబర్ 25న క్రిస్మస్ సెలవులు ఇచ్చారు. దీంతో సాధారణ సెలవులు ముగుస్తాయి. వీటిలో ఫిబ్రవరి 15న మహాశివరాత్రి, నవంబర్ 8న దీపావళి ఆదివారాలు రావడంతో ప్రత్యేక సెలవులేమీ ఉండవు. వీటితో పాటు ఆప్షనల్ హాలిడేస్ అదనంగా ఉంటాయి.



### గ్రామపంచాయతీలకు రావలసిన రిజిస్ట్రేషన్
## స్టాంప్ డ్యూటీ విడుదల చేయండి

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: గ్రామపంచాయతీలకు రావలసిన రు.1000 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ తక్షణమే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం కమీషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో కమిషనర్ అంబేద్కర్‌ను కలిసి ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, కడప జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామపంచాయతీలలో నిధులు లేక గ్రామపంచాయతీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని కమిషనర్ అంబేద్కర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రభుత్వానికి రిలీజ్ చేయాలని లేఖ పంపామని త్వరలో నిధులు రిలీజ్ అవుతాయని పంచాయతీరాజ్ శాఖ ప్రతినిధులకు తెలిపారు.

### విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై
## నివేదికివ్వండి: రాయపాటి శైలజ

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీ సత్యసాయి జిల్లాలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ స్పందించారు. బాలిక ఆత్మహత్యకు ప్రేరేపిత అంశాలపై సత్యసాయి జిల్లా ఎస్పీకి ఫోన్‌చేసి వివరాలు ఆరా తీశారు. పోలీసులు కేసు నమోదు చేయడంలో అలసత్వం లేదని ఎస్పీ వివరణ ఇవ్వగా, బాధిత మైనర్ విద్యార్థిని ఫిర్యాదిచ్చిన రోజు నుంచి ఇప్పటి వరకు పోలీసు సమగ్ర దర్యాప్తు నివేదికను అందజేయాలని రాయపాటి శైలజ కోరారు. అలాగే బాలిక మృతిపై తల్లిదండ్రుల అనుమానాల్ని నివృత్తి చేయాలని ఎస్పీని ఆదేశించారు. మైనర్లను వేధించే కీచకుల భరతం పట్టడానికి వెనుకాడబోమని రాయపాటి శైలజ హెచ్చరించారు.



### ఆర్టీసి బస్సులో బంగారపు వస్తువులు చోరీ
## నిందితురాలు అరెస్ట్

జగ్గయ్యపేట, డిసెంబరు 4, ప్రభాతవార్త: ఏపిఎస్ ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తూ దాదాపు రూ.7 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, వెండి పట్టీలు చోరీచేసిన మహిళను ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట సర్కిల్ పోలీసు సిబ్బంది అరెస్ట్‌చేశారు. చోరీ సంఘటన వివరాలను సిఐ వెంకటేశ్వర్లు, చిల్లకల్లు ఎస్ఐ సూర్యశ్రీనివాస్ వెల్లడించారు. ఈనెల 2వ తేదీన విజయవాడ నుండి కంచికచర్ల వైపు ప్రయాణిస్తున్న ఆర్టీసి బస్సులో శొంఠి అమలేశ్వరి అనే ఫిర్యాదికి చెందిన బంగారు ఆభరణాలు, వెండి పట్టీలు గల హ్యాండ్ బ్యాగ్‌ను కంచికచర్ల మండలం ఎస్ అమరవరం గ్రామానికి చెందిన పాలపర్తి విశాలాక్షి (22) చాకచక్యంగా చోరీచేసి కంచికచర్లలో బస్సు దిగినట్లు సిసి కెమేరాల్లో రికార్డు చేసిన దృశ్యాల ఆధారంగా నేరపరిశోధన చేశారు. రెండు రోజల వ్యవధిలోనే నేరాన్ని ఛేదించారు. జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వర్లు, చిల్లకల్లు ఎస్ఐ టి సూర్యశ్రీనివాస్, ఎస్ఎస్ఎస్ మణికంఠ, సిబ్బంది చేసిన పరిశోధనపట్ల నగర పోలీస్ కమిషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు, రూరల్ డిసిపి బి లక్ష్మీనారాయణల పర్యవేక్షణలో నందిగామ డివిజన్ ఏసిపి తిలక్ ఆధ్వర్యంలో దర్యాప్తు నిర్వహించినట్లు సిఐ వెంకటేశ్వర్లు వివరించారు. కాగా తక్కువ సమయంలో కేసు గుట్టును కనిపెట్టి బంగారం, వెండిని స్వాధీనపర్చుకున్న సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్

**దండకారణ్య స్పెషల్ జోన్‌కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో లేఖ**



విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి :హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్ అని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. ఈ మేరకు దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో ఓ లేఖను విడుదల చేసింది. ఈ లేఖ సామాజిక మాధ్యమాల్లో విస్తృతం ట్రెండ్ అవుతుంది. “హిడ్మాది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్. అనారోగ్యంతో ఉన్న హిడ్మా, శంకర్ చికిత్స కోసం విజయవాడకు వెళ్లారు. ఏపీకి చెందిన కలప వ్యాపారులతో కలిసి వెళితే పట్టుకున్నారు. కొందరు కలప వ్యాపారుల ద్రోహం వల్లే వాళ్లు దొరికిపోయారు. వారం రోజులపాటు చిత్రహింసలకు గురిచేసి పోలీసులు చంపేశారు. ఈ ఎన్‌కౌంటర్‌పై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి“ అని ఆ లేఖలో మావోయిస్టు పార్టీ పేర్కొంది.



# పట్టుబిగించిన న్యూజిలాండ్

## వెస్టిండిస్‌పై 481 రన్స్ ఆధిక్యం

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్ 3వ రోజు 481 పరుగుల ఆధిక్యాన్ని పెంచుకుంది. క్రైస్ట్‌చర్చ్ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్ పట్టుబిగించింది. టామ్ లాథమ్ (145), రచిన్ రవీంద్ర (176) భారీ శతకాలతో కదంతొక్కడంతో మూడో రోజు గురువారం ఆట ముగిసే సమయానికి 481 పరుగుల ఆధిక్యంలో ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టు స్కోర్ 4 వికెట్లు కోల్పోయి 417గా ఉంది. విల్ యంగ్ (21), బ్రేస్‌వెల్ (6) క్రీజులో ఉన్నారు. విండీస్ బౌలర్లలో రోచ్, షీల్డ్స్‌కు తలో 2 వికెట్లు దక్కాయి. అంతకు ముందు వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 167 పరుగులకే ఆలౌట్ అయింది. చంద్రపాల్ (52), హోప్ (56) మాత్రమే అర్ధ సెంచరీలతో రాణించారు. జేకబ్ డఫీ 5 వికెట్లు తీసి వెస్టిండీస్‌ను కుప్పకూల్చాడు. హెన్రీ 3, ఫౌల్క్స్ 2 వికెట్లు తీశారు. దీనికి ముందు న్యూజిలాండ్ కూడా తొలి ఇన్నింగ్స్‌లో తక్కువ స్కోర్‌కే (231) ఆలౌట్ అయింది. కేన్ విలియమ్సన్ (52), బ్రేస్‌వెల్ (47) ఓ మోస్తరు స్కోర్లు చేయడంతో న్యూజిలాండ్ ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది. విండీస్ బౌలర్లు తలా చెయి వేసి న్యూజిలాండ్‌ను తక్కువ స్కోరుకు పరిమితం చేశారు.



# రూట్ వీరోచిత సెంచరీ

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ ఆస్ట్రేలియా గడ్డపై తన టెస్టు సెంచరీ నిరీక్షణకు తెరదించాడు. గత 12 ఏళ్ల ప్రయత్నాన్ని ఎట్టకేలకు నెరవేర్చుకున్నాడు. యాషెస్ సిరీస్ 2025-26లో భాగంగా బ్రిస్బేన్ వేదికగా గురువారం ఆసిస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో రూట్ సెంచరీతో చెలరేగాడు. కీలక సమయంలో క్రీజులోకి వచ్చిన రూట్ జట్టు బాధ్యతను తన భుజాలపై వేసుకున్నాడు. ఓపెనర్ జాక్ క్రాలీతో కలిసి స్కోర్ బోర్డును పరుగులెట్టించాడు. ఈ క్రమంలో రూట్ 181 బంతుల్లో తన 40వ టెస్టు సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఓవరాల్‌గా ఇది అతడికి 59వ అంతర్జాతీయ సెంచరీ. యాషెస్ రెండో టెస్టు తొలి రోజు ఆటలో కంగారుల జట్టుపై ఇంగ్లండ్ పై చేయి సాధించింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు నష్టానికి 329 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో రూట్‌తో పాటు, ఆర్చర్ (32 నాటౌట్) ఉన్నాడు. వీరిద్దరూ పదో వికెట్‌కు 61 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పారు. మిచెల్ స్టార్క్ నిప్పులు చెలరేగడంతో ఇంగ్లండ్ తొలి రోజే ఆలౌట్ అయినట్లు కన్పించింది. కానీ రూట్, ఆర్చర్ ఆఖరి వికెట్ కోల్పోకుండా పోరాడారు. ఆసిస్ బౌలర్లలో స్టార్క్ మరోసారి 6 వికెట్లు పడగొట్టగా, నసీర్, బోలాండ్ తలా ఒక వికెట్ సాధించారు.

### మహిళల వరల్డ్ కప్‌లో..

# భారత్ ఓటమి

## 1-3 తేడాతో జర్మనీ విజయం

**న్యూఢిల్లీ:** జూనియర్ మహిళల ప్రపంచ కప్ 2025 లో భారత్‌కు ఎదురుదెబ్బ తగిలింది. శాంటియాగోలో మహిళల ప్రపంచ కప్ క్యాంపెయిన్‌లో భారత హాకీ జట్టు తమ రెండో మ్యాచ్‌లో జర్మనీతో 1-3 తేడాతో ఓటమి పాలైంది. భారత్ తరఫున హీనా బానో (58వ నిముషం) ఏకైక గోల్ చేసింది. జర్మనీ తరఫున లీనా ఫ్రెరిచ్స్ (5), అన్నికా స్కోన్‌హాఫ్ (52), మార్టినా రీసెనెగర్ (59) స్కోర్‌షీట్‌లో నిలిచారు. ఈ పోటీలో జర్మనీ తొలి గోల్స్‌లో భారత్‌ను వెనుకకు నెట్టి 5 వ నిమిషంలోనే పెనాల్టీ స్ట్రోక్‌ను అందుకుంది. లీనా ఫ్రెరిచ్స్ (5) జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించింది. ప్రారంభంలో ఎదురుదెబ్బ తగిలినప్పటికీ రెండవ క్వార్టర్‌లో సమం చేసే దిశగా భారత్ యత్నించింది. మరో పెనాల్టీ స్ట్రోక్‌తో, రెండవ అర్ధభాగం ముగిసే సమయానికి జర్మనీ తమ ఆధిక్యాన్ని రెట్టింపు చేసుకుంది. తీవ్రమైన మూడు క్వార్టర్ల తర్వాత, ఆట వేగం కొద్దిగా తగ్గింది, చివరి క్వార్టర్‌లోకి అడుగుపెట్టే సమయానికి భారత్ 1 గోల్ చేసినా వెనుకబడి ఉంది. స్కోర్‌లను సమం చేసే గోల్ కోసం భారత ఆటగాళ్లు ప్రయత్నించి మరో పెనాల్టీ కార్నర్ నుండి దగ్గరగా వచ్చారు. కానీ గోల్ చేయలేకపోయారు. చివరికి అన్నికా స్కోన్‌హాఫ్ (52) ట్యాప్‌ఇన్ చేయడంతో జర్మనీ తమ ఆధిక్యాన్ని రెట్టింపు చేసుకుంది. సమయం ముగియడంతో, పెనాల్టీ కార్నర్ నుండి సకాలంలో గోల్‌ను గోల్‌గా మార్చిన హినా బానో (58) సహాయంతో భారత్ స్పందించింది. అయితే, మార్టినా రీసెనెగర్ (59) జర్మనీ తరపున మూడో గోల్ చేయడంతో, ఈ పోటీలో జర్మనీకి మూడు పాయింట్లు లభించి విజయం సాధించింది.





### ఇండియన్ టూర్ స్క్వాష్‌లో..

# సెమీస్‌కు భారత్

**న్యూఢిల్లీ:** ఇండియన్ టూర్ 4 స్క్వాష్‌లో నలుగురు భారతీయులు సెమీస్ చేరుకున్నారు. హెచ్‌సిఎల్ స్క్వాష్ ఇండియన్ టూర్ క్వార్టర్ ఫైనల్స్‌లో ఐదు గేమ్‌ల థ్రిల్లర్‌లో మాజీ ప్రపంచ 10వ ర్యాంకర్ జోష్నా చిన్నప్ప ఈజిప్టు రెండవ సీడ్ నార్డిన్ గరాస్‌ను ఓడించింది. దీంతో నలుగురు భారతీయులు చివరి నాలుగు దశకు చేరుకున్నారు. ప్రస్తుత పురుషుల, మహిళల ఛాంపియన్లు వేలవన్ సెంథిల్‌కుమార్, అగ్రశ్రేణి అనాహత్ సింగ్ వరుస గేమ్‌ల విజయాలు నమోదు చేసి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. పురుషుల రెండవ సీడ్ వీర్ చోత్రాని నిష్క్రమించాడు. ప్రపంచ 46వ ర్యాంకర్ సెంథిల్‌కుమార్ శ్రీలంకకు చెందిన రవిందు లక్షి ని 11-7, 11-8, 11-7 తేడాతో ఓడించగా, ప్రపంచ 29వ ర్యాంక్‌లో ఉన్న ఢిల్లీ టీనేజర్ అనహత్, భారత టాప్ సీడ్ జట్టుకు మొదటి రౌండ్ బైలు లభించడంతో ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో తమరా హోల్జ్‌బౌరోవా (చెక్ రిపబ్లిక్)ను 11-7, 11-7, 11-7 తేడాతో ఓడించింది. మహిళల మాజీ ప్రపంచ 10వ ర్యాంక్ క్రీడాకారిణి జోష్నా చిన్నప్ప, మహిళల ఆరో సీడ్ తన్వి ఖన్నా, పురుషుల రెండో సీడ్ వీర్ చోత్రాని కూడా చివరిఎనిమిది స్థానాల్లోకి ప్రవేశించిన ఇతర భారతీయులుగా ఉన్నారు.

# ఇద్దరి వల్లే భారత్‌కు ఓటమి

## చెత్త ఫీల్డింగ్.. లోయరార్డర్ బ్యాటింగ్ విఫలం

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికాతో రెండో వన్డేలో టీమిండియా ఓటమిని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. 358 పరుగుల భారీ స్కోర్ చేసిన తర్వాత కూడా ఓడిపోవడం ఏంటని మండిపడుతున్నారు. విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమై శతకాలతో చెలరేగినా, తొలి వన్డే కంటే 9 పరుగులు అదనంగా చేసినా విజయం దక్కకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. డ్యూ ఫ్యాక్టర్‌తో పాటు లోయరార్డర్ బ్యాటింగ్ వైఫల్యం, చెత్త ఫీల్డింగ్, టాస్ ఓడిపోవడం టీమిండియా ఓటమికి ప్రధాన కారణాలని బిసిసిఐ విశ్లేషించింది. ఇందుకు స్పిన్ ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లపై విమర్శలు కురుస్తున్నాయి. చివర్లో ఈ ఇద్దరూ దూకుడుగా ఆడి పరుగులు చేయకపోవడం వల్లే టీమిండియా ఓడిపోయింది. జడేజా, సుందర్ దూకుడుగా ఆడి ఉంటే భారత్ 380, 400 పరుగుల లక్ష్యం నమోదు చేసేదని అప్పుడు భారత విజయవకాశాలు మెరుగయ్యేవి.. అలాగే పేస్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా లేకపోవడం టీమిండియాకు నష్టం చేసింది. 39 ఓవర్లు పూర్తయ్యేసరికి భారత్ 3 వికెట్లకు 284 పరుగులతో బలమైన స్థితిలో నిలిచింది. భారత బ్యాటింగ్ జోరును చూసి ఈజీగా 400 పరుగులు చేస్తుందని అంతా అనుకున్నారు. అయితే చివరి 11 ఓవర్లలో భారత్ కేవలం 74 పరుగులు మాత్రమే చేసింది. ఫినిషర్ పాత్ర పోషించాల్సిన జడేజా 27 బంతుల్లో 24 పరుగులే చేశాడు. వాషింగ్టన్ సుందర్ 8 బంతుల్లో 1 పరుగే చేసి వెనుదిరిగాడు. రాహుల్ ఒక్కడే 43 బంతుల్లో 66 పరుగులు చేశాడు. జడేజా కూడా అతనికి సహకారం అందించి ఉంటే భారత్ 20, 30 పరుగులు అదనంగా చేసి ఉండేది. లోయార్డర్ వైఫల్యం ఓటమికి కారణమైంది. లోయరార్డర్‌లో ఆడింది జడేజా, సుందర్‌లు మాత్రమే. ఈ మ్యాచ్‌లో విపరీతమైన మంచు ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయడం చాలా కష్టంగా మారింది. దీంతో అంపైర్లు బంతిని మార్చారు. ఇక టాస్ కీలక పాత్ర పోషించింది. కోహ్లీ, రుతురాజ్ అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. మంచి టెంపో అందించారు. అయినా టాస్ ఓడటం, ఫీల్డింగ్‌లో కూడా తప్పిదాలు చేయడం, కొన్ని పరుగులును ఆపలేకపోవడం కూడా మరికొన్ని కారణాలుగా ఉన్నాయి.



# యుఎఇ నుంచి భారత్‌కు భారీ జమలు!

**అబూదాబి, డిసెంబరు 4:** డాలరుతో రూపాయి చెలామణి గణనీయంగా పతనం కావడంతో గల్ఫ్‌దేశాల్లోని భారతీయులు స్వస్థలాలకు నగదు జమలు ఒక్కసారిగా పెంచేసారు. మారకంలో రూపాయిలు ఎక్కువ స్తుండటంతో ప్రముఖ గల్ఫ్ దేశం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచే ఎక్కువ జమలు అందుతున్నాయి. భారత రూపాయి విలువలు భారీగా పతనం కావడంతో, అక్కడ నివసిస్తున్న ప్రవాస భారతీయులు స్వదేశానికి పంపే డబ్బు (రెమిటెన్స్‌లు) ఏకంగా మూడింతలు పెరిగినట్లు గల్ఫ్‌పత్రిక ఒకటి వెల్లడించింది. ప్రస్తుతం ఒక యుఎఇ దిర్హమ్‌కు 24.5 భారత రూపాయల మారకం విలువ లభిస్తుండటంతో, ఇదే సరైన సమయమని భావించి ఎన్నారైలు పెద్ద మొత్తంలో డబ్బు పంపుతున్నారు. యుఎఇ కరెన్సీ అయిన దిర్హమ్‌ను రూపాయితో మార్చుకున్నప్పుడు గతంలో కంటే ఎక్కువ మొత్తం చేతికి వస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నామని అక్కడి భారతీయులు చెబుతున్నారు. షార్జాలో నివసించే ఆరిఫ్ ఖాన్ అనే వ్యక్తి మాట్లాడుతూ, ప్రతినెలా 1,200 నుంచి 1,500 దిర్హమ్‌లు పంపేవాడినని, కానీ రూపాయి పతనం కారణంగా ఈసారి 4,500 దిర్హమ్‌లు పంపినట్లు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయివిలువ రికార్డు కనిష్ఠ నికి పడిపోయింది. విదేశీ పెట్టుబడులు వెనక్కివెళ్లడం, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితివంటి కారణాలతో రూపాయి బలహీనపడుతోంది. గురువారం నాటి ట్రేడింగ్‌లో ఒక దశలో రూపాయి విలువ 28 పైసలు క్షీణించి 90.43 వద్ద సరికొత్త జీవనకాల కనిష్ఠానికి చేరింది. ఈ పతనం మరికొంత కాలం కొనసాగవచ్చని, రూపాయి విలువ 91 మార్కునుకూడా తాకే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.




# కొనసాగుతూనే ఉన్న రూపాయి పతనం!

**ముంబయి, డిసెంబరు 4:** అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల నేపథ్యంలో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ పతనం కొనసాగుతూనేఉంది. ముందురోజు చరిత్రలో తొలిసారిగా 90 మార్కును దాటిన రూపాయి, ఇవాళ్టి ట్రేడింగ్‌లో మరో 22 పైసలు నష్టపోయి మరింత బలహీనపడింది. గత ముగింపు 90.19తో పోలిస్తే, గురువారం ఉదయం 90.41 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. విదేశీ సంస్థాగత పెట్టుబడి దారులు (ఎఫ్ఐఐలు) భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి వరుసగా పెట్టుబడులను ఉపసంహరించుకోవడం, భారత్అమె రికా వాణిజ్య ఒప్పందంపై స్పష్టత లేకపోవడం వంటి కారణాలు రూపాయిపై తీవ్ర ఒత్తిడికి కారణమవుతున్నాయని మార్కెట్ నిపుణులు అంచనావేసారు. బుధవారం ఒక్కరోజే ఎఫ్ఐఐలు రూ. 3,692 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఇదే సమయంలో దేశీయ సంస్థాగత పెట్టుబడి దారులు (డీఐఐలు) రూ. 4,730 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. రూపాయి విలువ ఇంతలా పడిపోతున్నప్పటికీ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఇప్పటివరకు పెద్దగా జోక్యం చేసుకోకపోవడం కూడా పతనానికి ఒక కారణంగా కనిపిస్తోంది. రాబోయే ద్రవ్యపరపతి విధాన సమీక్షలో ఆర్‌బీఐ ఈ విషయంపై దృష్టి సారించే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. స్వల్ప కాలంలో ప్రతికూలతలు ఉన్నప్పటికీ, దేశంలో బలమైన ఆర్థిక వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం, కంపెనీల ఆదాయాలు మెరుగుపడటం వంటి సానుకూల అంశాలు మధ్యకాలంలో మార్కెట్‌కు మద్దతుగా నిలుస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# నష్టాలనుంచి లాభాల్లోకి సెన్సెక్స్, నిఫ్టీ

## ఐటిషేర్ల కొనుగోళ్ల మద్దతు..



**ముంబయి, డిసెంబరు 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు నాలుగు రోజుల వరుస నష్టాలనుంచి రికవరీ అయ్యాయి. గురువారం జరిగిన ట్రేడింగ్‌లో సూచీలు స్వల్ప లాభాలతో ముగిశాయి. ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు, అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి బలపడటం మార్కెట్లకు కలిసొచ్చింది. శుక్రవారం వెలువడనున్న ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీ నిర్ణయం నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో లాభాలు పరిమితంగానే ఉన్నాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 158.5 పాయింట్లు లాభపడి 85,265.32 వద్ద స్థిరపడింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 47.75 పాయింట్లు పెరిగి 26,033 వద్ద ముగిసింది. సెక్టార్ల వారీగా చూస్తే నిఫ్టీ ఐటీ సూచీ అత్యధికంగా 1.4 శాతం లాభపడింది. రియల్టీ, ఎఫ్ఎంసీజీ, ఆటో, ఫార్మా రంగాలు కూడా రాణించాయి. మరోవైపు, నిఫ్టీ మీడియా సూచీ 1.45శాతం నష్టపోయింది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. బ్రాడర్ మార్కెట్లలో మాత్రం బలహీనత కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 స్వల్పంగా నష్టపోగా, స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.24 శాతం క్షీణించింది. సెన్సెక్స్ షేర్లలో టిసిఎస్, భారత్ ఎలక్ట్రానిక్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్ ప్రధానంగా లాభపడగా రిలయన్స్ ఇండస్ట్రీస్, మారుతీ సుజుకీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, టైటాన్ నష్టపోయాయి. ఇక ఫారెక్స్ మార్కెట్లో రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 28 పైసలు బలపడి 89.91 వద్ద ట్రేడ్ అయింది. ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై కొత్త ఆశలతో ఐటీ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించిందని విశ్లేషకులు తెలిపారు.



# సిబ్బంది కొరతతో 170కిపైగా ఇండిగో సర్వీసులు రద్దు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** దేశంలోని అతిపెద్ద బడ్జెట్ విమానయాన సంస్థ ఇండిగోకు సిబ్బందికొరత కారణంగా సర్వీసులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. గురువారం కూడా దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో పెద్ద సంఖ్యలో విమానాలను రద్దు చేయడంతో వేలాది మంది ప్రయాణికులు గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో ఇండిగో కార్యకలాపాలు స్తంభించాయి. గురువారం ఉదయం ఢిల్లీ నుంచి బయలుదేరాల్సిన 30కి పైగా విమానాలు, హైదరాబాద్‌లో సుమారు 33 విమానాలు రద్దయ్యాయి. నేడు దేశవ్యాప్తంగా 170కిపైగా ఇండిగో విమానాలు రద్దయినట్లు తెలుస్తోంది. అవకాశం ఉంది. ముందురోజు కూడా నాలుగు ప్రధాన నగరాల్లో కలిపి దాదాపు 200 సర్వీసులను నిలిపివేశారు. విమానాల రద్దుపై స్పందించిన ఇండిగో సర్వీసులకు తీవ్ర అంతరాయం కలిగిందని అంగీకరిస్తూ, ప్రయాణికులకు క్షమాపణలు చెప్పింది. ఊహించని కార్యాచరణసవాళ్లు, సాంకేతికలోపాలు, శీతాకాలం షెడ్యూల్ మార్పులు, సిబ్బంది రోస్టరింగ్‌కు సంబంధించిన కొత్త నిబంధనలు కారణాలు తమ కార్యకలాపాలపై ప్రభావం చూపాయని తెలిపింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు రాబోయే 48 గంటల పాటు షెడ్యూళ్లలో సర్దుబాట్లు చేస్తున్నామని, త్వరలోనే సేవలను సాధారణ స్థితికి తీసుకొస్తామని పేర్కొంది. విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) రంగంలోకి దిగింది. విమానాల రద్దుకు గల కారణాలపై పూర్తి నివేదిక సమర్పించాలని, ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించాలని ఇండిగోను ఆదేశించింది. నవంబర్ నెలలో ఏకంగా 1,232 విమానాలను ఇండిగో రద్దు చేసినట్లు డీజీసీఏ తెలిపింది. వీటిలో 755 విమానాలు సిబ్బంది కొరత, ఎఫ్‌డిటిఎల్ నిబంధనల వల్లే రద్దయ్యాయని పేర్కొంది. 84.1 శాతంగా ఉన్న ఇండిగో ఆన్ టైమ్ పనితీరు నవంబరుకు 67.7 శాతానికి పడిపోయింది.



# 341% రిటర్న్‌లు తెచ్చిన గోల్డ్‌బాండ్స్!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** పసిడిబాండ్లలో పెట్టుబడులు పెట్టినవారికి ఇటీవలి కాలంలో పెరుగుతున్న పసిడిధరలు కనకవర్షం కురిపిస్తోంది. 8 ఏళ్లక్రితం పసిడిబాండ్లు కొన్నవారికి రికార్డుస్థాయి లాభాలు అందించాయి. రిడింప్షన్‌కు వచ్చిన అన్నిబాండ్లదీ అదే తీరులోఉంది. 2017 డిసెంబరు 4న జారీచేసిన 2017-18 సిరీస్-10కు సంబంధించిన తుది రిడింప్షన్ ధరను ఆర్బీఐ ప్రకటించింది. అప్పట్లో పెట్టుబడి పెట్టినవారికి 341శాతం రిటర్న్‌లు వచ్చాయి. ఈ సిరీస్ బాండ్లు 2017 నవంబరు 27,28 తేదీల్లో కొనుగోలుకుతెచ్చారు. డిసెంబరు 4తేదీని సెటిల్‌మెంట్‌తేదీగావెల్లడించారు అప్పట్లో గ్రాము బంగారంధర రూ.2961గా నిర్ణయించారు. ఎనిమిదేళ్ల కాలపరిమితి పూర్తికావడంతో తాజాగా మెచూరిటీకి వచ్చిన ఈ బాండ్లు భారీ రిటర్న్‌లు తెచ్చాయి. 999స్వచ్ఛత కలిగిన గ్రాము బంగారం రూ.12,820గా నిర్ణయించింది. కొనుగోలు ధరను మినహాయిస్తే ఒక్కో గ్రాముపై రూ.9901 రిటర్న్‌లువచ్చాయి. అప్పట్లో రూ.1లక్ష పెట్టుబడిపెడితే వారికి ఇపుడు రూ.4.41 లక్షలు అవుతున్నది. భౌతికంగా బంగారం కొనుగోళ్లను తగ్గించే లక్ష్యంతో 2015 నవంబరులో కేంద్రం ఈ గోల్డ్‌బాండ్‌స్కీం తెచ్చింది. కాలపరిమితి 8 ఏళ్లు.గ్రాముధర నిర్ణయించేందుకు రిడెంప్షన్ ముందు వారం చివరిమూడు రోజులు ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోసియేషన్ సగటుధరను పరిగణనలోనికి తీసుకుంటారు.

# అత్యంత సురక్షిత బ్యాంకుల్లో ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ!

## జాబితాను ప్రకటించిన రిజర్వుబ్యాంకు




**ముంబయి, డిసెంబరు 4:** ప్రస్తుతం ఆర్థికసంవత్సరంలో అత్యంత సురక్షితంగా పనితీరుకనబరిచిన బ్యాంకుల జాబితాను ప్రకటించింది. మరోసారి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్ ఈ జాబితాలో చోటుసాధించాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన బ్యాంకులుగా దీనిని ఆర్బీఐ ధ్రువీకరించింది. అంటే వీటినే అత్యంత సురక్షితమైన బ్యాంకులుగా గుర్తించింది. దేశ ఆర్థిక వ్యవస్థకు చాలా ముఖ్యమైనవని ఎలాంటి వైఫల్యాలు సంభవించినా,సమస్య తలెత్తినా అప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థపైనా తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపించగలదు. ఈ బ్యాంకుల స్థిరత్వం నిర్ధరించేందుకు, ఆర్థిక పరంగా అన్ని ఆటంకాల్ని తట్టుకునేందుకు రెగ్యులేటరీ నిబంధనలు కూడా వీటిల్లో కాస్త కఠినంగానే ఉంటాయి. 2014లో తొలిసారిగా ఆర్బీఐ ఈ డీ సిబ్ ఫ్రేమ్‌వర్క్ ప్రవేశపెట్టింది. 2015 నుంచి దేశంలోని కీలక సంస్థల్ని గుర్తిస్తూ వస్తోంది. బ్యాంకుల నుంచి సేకరించిన డేటా ఆధారంగా దీనిని ఆర్బీఐ రూపొందిస్తుంటుంది. మొదటిసారిగా ఇందులో ఎస్బీఐనే అదే సంవత్సరం చేరింది. తర్వాత 2016లో ఐసిఐసిఐ బ్యాంక్ చేరింది. 2017లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఈ లిస్టులో చేరింది.

ఇవి అధిక స్థాయి మూలధనాన్ని కలిగి ఉండాలి. ఇంకా ప్రత్యేకంగా అదనపు కామన్ ఈక్విటీ టైర్ 1 (సిఇటి1) మూలధనం నష్టాల్ని సమర్థంగా నిర్వహించేందుకు, రిస్క్‌ను తట్టుకునేందుకు ఉండాలి. అంటే సురక్షిత బ్యాంకులుగా ఉండాలంటే ఎలాంటి ఆర్థిక పర ఇబ్బందులు లేకుండా తగినంత మూలధనం కలిగి ఉండాలి. ఈ సిఇటి 1 ను బట్టే ఆర్థిక ఒత్తిళ్లను తటుకోగలిగి సురక్షితమైనవా కావా అనేది తెలుస్తుంది. ఆర్బీఐ డేటా ప్రకారం ఎస్బీఐ 0.80 శాతంతో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 0.40 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 0.20 శాతంతో ఉంది. ఇక ఈ బ్యాంకులే అత్యంత సురక్షితమైనవిగా నమ్మొచ్చు. దాని ప్రకారమే ఆ బ్యాంకుల్లో డబ్బు దాచొచ్చా వద్దా అనేది నిర్ణయించుకోవాలి. ఈ బ్యాంకులకే దేశవ్యాప్తంగా ఎక్కువగా కస్టమర్లు ఉంటారని చెప్పొచ్చు. కొన్ని బ్యాంకులు దివాలా తీస్తుంటాయి. అప్పుడు డబ్బు కోల్పోయే ప్రమాదం ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14